# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 02 జనవరి 2025 | సంపుటి: 17 | సంచిక: 245 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:40 AM , సూర్యాస్తమయం : 06:05 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## ఆదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

### తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం

చెన్నై,జనవరి1(ప్రజాజ్యోతి): అదానీ కంపెనీతో విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం బుధవారం వెల్లడించింది. సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకునేందుకు అదానీ భారీ కుంభకోణానికి

మిగతా1 2లో..

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

### కంప్యూటర్ బేస్డ్ విధానంలో పరీక్ష

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు

మిగతా 2లో..

# ఎరువుపై మరింత సబ్సిడీ

## రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త




- ఫసల్ భీమా యోజన పథకం పొడిగింపు
- కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంపు
- డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350లకే అందచేత
- రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగింపు
- కేంద్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం

### కేబినేట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ,జనవరి1(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా రైతుల కోసం చేపట్టిన.. ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని పొడిగించాలని కేంద్ర కేబినెట్ తీర్మానం చేసింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ బుధవారం న్యూఢిల్లీలో సమావేశమైంది. ఈ భేటీలో కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆవన్నీ రైతుల సంక్షేమం కోసమే కేంద్ర కేబినెట్ ఈ నిర్ణయాలు తీసుకుంది. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పంటల బీమా పథకమైన ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగుపరచాలని నిర్ణయించారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపింది.

మిగతా 12లో..



## నగర వాసులకు రేవంత్ తీపి కబురు

### మేడ్చల్, శామీర్‌పేటకు మెట్రో పొడిగింపు

### డీపీఆర్‌లను సిద్ధం చేయాలని ఎన్వీరెడ్డికి ఆదేశం

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నగర వాసులకు తీపి కబురు చెప్పింది. మెట్రో రైలు పొడిగింపులో కీలక అడుగు వేసింది. హైదరాబాద్ ఉత్తర భాగం నగరవాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. హైదరాబాద్ నార్త్ సిటీ వాసులకు నూతన సంవత్సర కానుకగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్యారడైజ్- మేడ్చల్ (23 కిలోమీటర్లు), జేబీఎస్-శామీర్‌పేట్ (22 కిలోమీటర్లు) మెట్రో కారిడార్ల డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వెంటనే డీపీఆర్‌లను సిద్ధం చేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి'లో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాలని హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని ఆదేశించారు. పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డితో ఈ రెండు కారిడార్ల డీపీఆర్ తయారీ విషయంపై చర్చించి ఈ మేరకు సీఎం కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి

మిగతా 12లో..

# ఆస్ట్రేలియా పర్యటనకు సిఎం రేవంత్

### 13న ఉన్నతస్థాయి బృందంతో వెళ్లనున్న సిఎం

### క్రీడా విశ్వవిద్యాలయ ఏర్పాటుపై పరిశీలన

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 13వ తేదీన ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్నారు. రాష్ట్రంలో క్రీడావిశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే ఆస్ట్రేలియాలోని క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఆయన పరిశీలించనున్నారు. సిఎంతో పాటు ప్రభుత్వ సలహాదారుడు జితేందర్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, ప్రభుత్వ ప్రిన్సిపాల్ సెక్రటరీ జయేశ్ రంజన్, స్పోర్ట్ ఎండి సోనీ బాల, స్పోర్ట్ చైర్మన్ శివసేనా రెడ్డి వెళ్లనున్నారు. సిఎం రేవంత్ రెడ్డి ఈనెల 13వ తేదీ రాత్రి ఆస్ట్రేలియా బయలుదేరి వెళతారు. 14, 15, 16, 17 నాలుగు రోజుల పాటు సిఎం బృందం పర్యటించనుంది. అక్కడ క్వీన్‌ల్యాండ్ విశ్వవిద్యాలయాన్ని ఈ బృందం పరిశీలించనుంది. తిరిగి ఈనెల 18వ తేదీన సింగపూర్‌కు ముఖ్యమంత్రి బృందం అక్కడ షాపింగ్ మాల్‌ను, క్రీడా ప్రాంగణాల నిర్మాణాలను పరిశీలించనుంది.**



హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): సింగపూర్‌లో జరుగనున్న పారిశ్రామికవేత్తల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొంటారు. అనంతరం 19వ తేదీన సింగపూర్ నుంచి స్విట్జర్లాండ్‌లోని దావోస్ వెళ్లి అక్కడ 21వ తేదీ నుంచి 23వ తేదీ వరకు పర్యటించనుంది. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు 5 రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' 55వ వార్షిక సదస్సు జరగుతుంది. సిఎంతో పాటు ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ఇతర ఉన్నతాధికారులు మూడు రోజులు ఈ సదస్సులో పాల్గొననున్నారు. 2024లో దావోస్ పర్యటన సందర్భంగా సుమారు రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను రాష్ట్ర ప్రభుత్వం వేర్వేరు కంపెనీలతో ఒప్పందం చేసుకుంది. ప్రస్తుత పర్యటనలోనూ మరిన్ని పెట్టుబడుల ను ఆకర్షించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసింది. ఈ సదస్సులో 50కి పైగా దేశాల నుంచి ప్రభుత్వ, పారిశ్రామిక ప్రతినిధులు పాల్గొంటారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలున్న రంగాలను చాటిచెప్పడం ద్వారా విదేశీ పెట్టుబడులు ఆకర్షించేందుకు దావోస్ సమావేశాల్లో 'తెలంగాణ పెవిలియన్' పేరుతో ప్రత్యేక పెట్టుబడుల సమాచార కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు.

## అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం

### జనంపైకి దూసుకొచ్చిన ట్రక్.. పదిమంది మృతి

వాషింగ్టన్,జనవరి1(ప్రజాజ్యోతి): అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం చోటు చేసుకుంది. అమెరికాలోని న్యూ ఓర్లియన్స్‌లో సెలబ్రేషన్స్ చేసుకుంటున్న జనంపైకి వేగంగా వచ్చిన ఓ మినీ ట్రక్ దూసుకెళ్లింది. ఈ ఘటనలో

మిగతా 12లో..



## సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వండి

### జాతీయ మానవ హక్కుల కమిషన్ నోటీసులు

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): సంధ్య థియేటర్ ఘటనలో వివరణ ఇవ్వాలని తెలంగాణ డీజీపీ, హైదరాబాద్ సీపీకి జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ) నోటీసులు జారీ చేసింది. డిసెంబరు 4న పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయవాది రామారావు.. ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు చేశారు. ప్రీమియర్ షోకి అల్లు అర్జున్ రావడం, పోలీసులు లాఠీఛార్జ్ చేయడం వల్లే తొక్కిసలాట జరిగి రేవతి మృతి చెందిందని, బాలుడికి తీవ్ర గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కమిషన్ సంధ్య థియేటర్ ఘటనపై సీనియర్ ర్యాంక్ పోలీసు అధికారితో విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొంది.

## రాచకొండ పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు

### దాదాపు 619 కేసులు నమోదు

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): దేశ వ్యాప్తంగా న్యూఇయర్ సంబరాలు అంబరాన్ని అంటాయి. న్యూఇయర్ సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా సెలబ్రేట్ చేసుకున్నారు. కొత్త సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. న్యూఇయర్ వేడుకల్లో నో ఆల్కహాల్ అంటూ పోలీసులు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తాగి వాహనాలు నడిపిన వారి పనిపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి మందు సేవించిన వారిని పట్టుకున్నారు. వారిపై కేసులు కూడా నమోదు చేశారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో భారీగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. పెద్ద సంఖ్యలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు పోలీసులు. బుదవారం ఉదయం వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించారు. మందు సేవించి వాహనం నడిపిన అనేక మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సేవించిన అనేక మంది పోలీసులకు చిక్కారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 619 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు అయ్యాయి. మల్కాజ్‌గిరి డివిజన్‌లో 230 కేసులు నమోదు కాగా భువనగిరి డివిజన్లో 84 కేసులు నమోదయ్యాయి. అలాగే ఎల్బీనగర్లో 232 కేసులు నమోదు అవగా.. మహేశ్వరంలో 47 కేసులు నమోదయ్యాయి. మరోవైపు పంజాగుట్టలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన పోలీసులు పెద్ద షాకే తగిలింది. వెంగల్‌రావు పార్క్ వద్ద మద్యం సేవించి వెళుతుండగా ఓ వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. సదరు వ్యక్తికి బ్రీత్ ఎన్‌లైజర్ టెస్ట్ నిర్వహించగా.. అందులో వచ్చిన సంఖ్య చూసి పోలీసులు అవాక్కయ్యారు. బ్రీత్ ఎనలైజర్ టెస్ట్‌లో 550 రీడింగ్ నమోదు అయ్యింది. 550 ఆల్కహాల్ రీడింగ్ రావడంతో ఆశ్చపోవడం పోలీసుల వంతైంది. వెంటనే ఆ వ్యక్తిపై కాప్స్ కేసు నమోదు చేశారు. అయితే డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికి 550 పాయింట్స్ వచ్చిన ఆ వ్యక్తి మాత్రం.. తాను రేవంత్ అన్న తాలూకా అంటూ పోలీసుల ఎదుట బుకాయింపుకు దిగాడు.



# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు



- ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది
- మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్
- పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్
- ఫార్ములా ఈ-కేసు లొట్టపీసు కేసు
- ఏదో రకంగా జైలుకు పంపాలని చూస్తున్నారు
- మీడియా సమావేశంలో కేటీఆర్ వ్యాఖ్యలు
- పార్టీ నేతలు, అభిమానుల న్యూ ఇయర్ శుభాకాంక్షలు

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున

మిగతా 2లో..

## మన్మోహన్ స్మారక స్థలం ఎంపికపై కసరత్తు

### ప్రక్రియను ప్రారంభించిన కేంద్రం

న్యూఢిల్లీ,జనవరి1(ప్రజాజ్యోతి): మాజీ ప్రధాని దివంగత మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం నిర్మించే పక్రియను కేంద్రం ప్రారంభించింది. రాజ్‌ఘాట్, రాష్ట్రీయ స్మృతి స్థల్‌తో పాటు కిసాన్ ఘాట్ సమీపంలో 1 నుంచి 1.5 ఎకరాల స్థలంలో స్మారక చిహ్నం కోసం ప్రతిపాదించినట్టు సమాచారం. పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు ఈ ప్రాంతాలను

మిగతా 12లో..

## అణుస్థావరాల జాబితా పరస్పర మార్పు

### ఒప్పందాన్ని మరో ఏడాది పొడించిన భారత్, పాక్

న్యూఢిల్లీ,జనవరి1(ప్రజాజ్యోతి): భారత్, పాకిస్థాన్ తమ దేశాల్లోని అణు స్థావరాల జాబితాను పరస్పరం మార్పిడి చేసుకున్నాయి. మూడు దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా పాటించాయి. ఈ విషయాన్ని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఒకరి దేశంలోని అణు కేంద్రాలపై మరో దేశం దాడి చేయకూడదనే ద్వైపాక్షిక ఒప్పందంలో

మిగతా 12లో..

## దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న టీచర్లు

### 16 మంది టీచర్లపై వేటు

హైదరాబాద్, జనవరి1(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



# సంపాదకీయం

## పాలకులు ఆత్మవిమర్శ చేసుకోవాలి !

దేశంతో పాటు ప్రపంచమంతా కొత్త సంవత్సరంలోకి అడుగిడిన వేళ..ప్రజలంతా కొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు సాగాలని కోరుకుంటున్న వేళ..రాజకీయ నాయకులు, పాలకులు కూడా అదే ఆశయాలతో ముందుకు సాగితే దేశం పురోగమిస్తుంది. కానీ రాజకీయ నాయకులు ఎల్లవేళలా ఓటుబ్యాంకు దృష్టిలోనే ఆలోచనలు చేస్తున్నారు. అదే కోణంలో పథకాలు గానీ, పనులుగానీ చేస్తున్నారు. దీంతో దేశం ముందుకు సాగడం లేదు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం,రూపాయి పతనం వంటి సమస్యలన్నీ మనం సృష్టించుకున్నవే. వాటిని పరిష్కరించుకునే ప్రయత్నం చేయడం లేదు. ధరల అదుపునకు చర్యలు లేవు. ఆహారధాన్యాలు ఉత్పత్తి అవుతున్నా..రైతులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. కొనుగోలుదారులు మాత్రం అధికధరలతో అవస్థలు పడుతున్నారు. ఇకపోతే 140కోట్ల మంది భారతీయులు ఉన్న మన దేశంలో కూలీల కొరతను ఎదుర్కొంటున్నాం. వ్యవసాయ కూలీలు దొరకడం లేదు. దీనికతంటికి పాలకుల విధానాలే కారణం. ఉచిత పథకాలతో ప్రజలను సోమరులను చేసి, పనులకు దూరం చేస్తున్నారు. ఈ సమస్యలపై చర్చించి ముందుకు సాగాలన్న బలమైన సంకల్పం పాలకుల్లో కొరవడింది. ఐదేళ్లు గడిచేలోగా..మరో ఐదేళ్లకు వేసుకునే ప్రణాళికలతో పాలకులు సాగుతున్నారు. సమిష్టి కృషితో దేశాన్ని ముందుకు నడిపిస్తు న్నామని ప్రధాని మోడీ నూతన సంవత్సరానికి ముందు ప్రకటించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అలా అయితే భారతదేశం పురోగమించదని, ప్రజలు సమస్యలు, అప్పులు, పన్నుల భారం నుంచి బయటపడరని ప్రధాని మోడీ గుర్తించడం లేదు. ఇకపోతే భాగస్వామ్య పక్షాలుగా ఉ న్నా టిడిపి,జనసేన తదితర పార్టీలు కూడా చొరవ తీసుకుని మంచి సలహాలు కూడా ఇవ్వలేక పోతున్నాయి. పెన్షన్లు 4వేలకు పెంచి పంచడమే గొప్ప ఘన కార్యాంగా ఏపి సిఎం చంద్రబాబు భావిస్తున్నారు. మంత్రులు, పార్టీ పెద్దల సలహాలు తీసుకుని పాటించే ఆనవాయితీ మోడీకి ఎలాగూ లేదు. కనీసం భాగస్వామ్య పక్షాలతో అయినా చర్చించే పరిస్థితి లేదు. ఇకపోతే గతేడాది అనేక ముఖ్య ఘట్టాలను మనం పరిశీలించవచ్చు. దేశ రాజకీయాలకు సంబంధించినంత వరకు 2024 ఒక చారిత్రక ఘట్టంగా భావించాలి. కొడిగట్టి పోతున్న కాంగ్రెస్‌కు నూనె పోసి దీపం వెలిగించిన ఘనత మోడీదే. మోడీ నిరంకుశ విధానాలతో కాంగ్రెస్ మళ్లీ బతికి బట్టకట్టింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం జరిగి శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ఠ జరగడం ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నాం. కానీ అయోధ్యలోనే బిజెపి పతనం చెందింది. కారణమేమంటే అక్కడి స్థానికులకు లబ్ది కలిగేలా, వారికి దారి చూపేలా పథకాలు అమలు కాలేదు. అయితే గత సంవత్సరం భారతీయ జనతా పార్టీకి సంబంధించి అత్యంత కీలకమైనదిగానే చెప్పుకోవాలి. రామమందిర నిర్మాణం జరిగిన వెంటనే మోదీ ఎన్నికలకు వెళ్లి ఉంటే ఏమి జరిగేదో కాని, ఆయన ఉన్నట్లుండి వ్యూహం మార్చి పూర్తిగా మోదీ పేరుతోనే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. దేశమంతటా మోదీ అనే వ్యక్తి ఆధారంగానే బీజేపీ ఎన్నికల బరిలోకి దిగింది. తన పేరు చెబితే దేశం దేశం ఏకమై ఉవ్వెత్తున జనం ముందుకు వచ్చి ఓటు వేస్తారని ఊహించుకున్న మోదీ 400 సీట్లు సాధిస్తామని చెప్పుకున్నారు. కాని ఈ ప్రయోగం అంతగా సఫలీకృతం కాకపోవడంతో బీజేపీ కేవలం 240 సీట్లకే పరిమితమయింది. ఇదో రకంగా మోడీకి శరాఘాతంగా భావించాలి. ఈ విఘాతాన్ని అధిగమించాలంటే హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించడం తప్పదని మోదీ గ్రహించారు. అందుకే అన్నిశక్తులూ ఒడ్డి, అన్ని రకాల వ్యూహాలు పన్ని ఈ రెండు రాష్టాల్లో బీజేపీ గెలుపొందేలా చేయడంతో దేశ రాజకీయ చిత్రపటంపై తనకు తిరుగులేదని అనిపించుకున్నారు. ఎన్నికల్లో గెలవడం తెలుసుకున్న మోడీ ప్రజల మనసులను మాత్రం గెలవలేకపోతున్నారు. ఆయన అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ప్రజలను నరకయాతన పెడుతున్నా సమీక్షించుకోవడం లేదు. ఈ క్రమంలో 2025 ప్రధానమంత్రి నరేంద్రమోదీ, బీజేపీకి సంబంధించి కీలక సంవత్సరంగా భావించాలి. మారుతున్న ప్రపంచ రాజకీయాల నేపథ్యంలో భారత్‌లో కూడా మార్పులు రావాల్సి ఉంది. రాజ్యాంగం, కులగణన, అదానీ కుంభకోణం వంటి అంశాలను లేవనెత్తుతున్న కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం కూడా అంత సులభం కాదు. పార్లమెంట్ చర్చలకు వేదిక కాకుండా కుమ్ములాటలకు రంగస్థలం కావడంపై ప్రతిపక్షాల కంటే మోదీయే జవాబుదారీ కావల్సి ఉంటుంది. మోడీ ఇంతవరకు గట్టిగా నిలబడి ఏదేని సమస్యపై చర్చించిన దాఖలాలు లేవు. పార్లమెంట్‌లో చర్చలకు అవకాశం లేకుండా పోతున్నది. 2024లో దేశంలో దాదాపు పది సంవత్సరాల తర్వాత జాతీయ స్థాయిలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడడం, ఈ ప్రభుత్వంలో తెలుగుదేశం వంటి దక్షిణాది పార్టీ ప్రధాన భాగస్వామి కావడం, ప్రధాన రాజకీయ పార్టీలు రెండు ప్రధాన కూటములుగా ఏర్పడడం మరో ముఖ్యమైన పరిణామం అని చెప్పక తప్పదు. బీజేపీ, కాంగ్రెస్ కూటములకు చెందని ప్రాంతీయ పార్టీలు అస్తిత్వ పరీక్షను ఎదుర్కొంటున్నాయి. బీఆర్ఎస్, బీజేడి, వైసీపీ, ఆమ్ఆద్మీ పార్టీలు మనుగడకోసం కష్టపడు తున్నాయి. 2025 ఈ విషయంలో మరింత స్పష్టత నిస్తుందనడంలో సందేహం లేదు. అయితే మోడీ తన ఆర్థిక విధానాలను, పాలనా తీరును సమీక్షించుకోక తప్పదు. లేకుంటే మోడీ అస్తిత్వం కూడా ప్రశ్నార్థకం కాగలదు. దేశానికి దిశదశ చూపేలా రాజకీయాలు చేయాలి. ప్రజల బాటలో నడవాలి. అప్పుడే మోడీ నిలుస్తారు.

## మహారాష్ట్రలో మావోలకు ఎదురుదెబ్బ

### సిఎం ఫడ్నవీస్ ఎదుట 11మంది మావోల లొంగుబాటు

ముంబయి,జనవరి1(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట 11 మంది మావోయిస్టులు లొంగిపోయారు. బుధవారం గడ్చిరోలి జిల్లాలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ సమక్షంలో ఈ మావోయిస్టులు లొంగిపోయారు. అయితే లొంగిపోయిన వారిలో.. తార్కా సిడం సైతం ఉన్నారు. గడ్చిరోలిలో గతంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉండేదని.. అలాంటి ప్రాంతంలో పోలీసులు అవుట్ పోస్ట్ ఏర్పాటు చేశారన్నారు. అలాగే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గడ్చిరోలి



ప్రాంతాన్ని చత్తీస్‌గఢ్‌తో అనుసంధానం చేస్తూ.. రహదారిని అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ టవర్లు సైతం నిర్మిస్తున్నారని గుర్తు చేశారు. ఇక మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు.. ఇటీవల నాగపూర్‌లో ముగిశాయి. ఈ సమావేశాల్లో సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఏడాది 33 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మరణించారని చెప్పారు. ఇక గడ్చిరోలి జిల్లా ఉత్తర భాగం పూర్తిగా మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వివరించారు. అలాగే 55 మంది మావోయిస్టులను అరెస్ట్ చేయగా.. 33 మంది లొంగిపోయారని తెలిపారు. మావోయిస్టులపై తమ ప్రభుత్వం పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఇక వామపక్ష తీవ్రవాదాన్ని అణిచివేసేందుకు మూడేళ్ల కాలపరిమి విధించుకున్నామని ఈ సందర్భంగా సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ గుర్తు చేశారు. మరోవైపు గడ్చిరోలి ప్రాంతానికి చెందిన వందలాది యువత పోలీస్ శాఖలో చేరారన్నారు. వారిలో 33 మంది యువకులు మావోయిస్టులు బాధితులు ఉన్నారని వివరించారు. ఇక మావోయిస్టుల అగ్రనేతలు సైతం లొంగి పోయి జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. 2026, మార్చి మాసాంతం నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకొంది. అందుకోసం తనదైన శైలిలో ముందుకు వెళ్తుంది. ఇప్పటికే దేశంలోని చాలా రాష్టాల్లో్ర మావోయిస్టుల ప్రభావం భాగా తగ్గిపోయింది. ఇంకా సోదాహరణగా చెప్పాలంటే.. తెలుగు రాష్ట్రాలు, జార్ఖండ్, బిహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్టాల్లో్ర వారి ప్రాబల్యం దాదాపుగా తుడిచి పెట్టుకుపోయింది. ఇక ఛత్తీస్‌గఢ్‌లో మాత్రం వారి ప్రాబల్యం కొంత స్పష్టంగా కనిపిస్తోంది. దీంతో ఆ రాష్ట్రంలో సైతం భద్రత దళాలు, స్థానిక పోలీసుల సహాయంలో కూబింగ్ తీవ్రతరం చేసింది.అందులోభాగంగా పలు ఎన్‌కౌంటర్లు సైతం చోటు చేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో దాదాపు 27 మంది అగ్రనేతలు మరణించిన విషయం విధితమే. ఇక దేశంలో మావోయిస్టుల నిర్మూలన కోసం .. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ.. కీలక సూచనలు చేస్తున్నారు.



# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు



మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించుకోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయకత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందాలని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగవంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయటానికి బీఆర్ఎస్ కార్యకర్తలు పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో బీఆర్ఎస్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యాలయంలో పార్టీ అభిమానులు కెటిఆర్‌ను కలిసి అభినందనలు తెలిపారు.

ఫార్ములా ఈ రేసు కేసుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈరేస్ కేసులో తెలంగాణ హైకోర్టులో ఏ తీర్పు వస్తుందో చూద్దామన్నారు. ఇందులో అవినీతే లేనప్పుడు.. కేసు ఎక్కడది అని ప్రశ్నించారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ తప్పు అని వ్యాఖ్యలు చేశారు. ఈకేసులో ఈడీ ఎదుట ఈనెల 7న హాజరుపై తన లాయర్లు నిర్ణయిస్తారని తెలిపారు. ఏసీబీ కేసులో అస్సలు పస లేదని..తనకు న్యాయస్థానాల పై నమ్మకం ఉందన్నారు. ఫార్ములా ఈ కేసు లొట్టపీసు కేసు అంటూ వ్యాఖ్యలు చేశారు. 'పాపం.. నన్ను ఏదో రకంగా జైలుకు పంపాలని ప్రభుత్వం చూస్తోంది. నాపై ఇది ఆరో ప్రయత్నం.. రేవంత్‌కు ఏమీ దొరకటం లేదు' అంటూ సెటైర్ విసిరారు. రూ. 600 కోట్ల సంగతి అటుంచితే.. ఒక్క పైసా కూడా అవినీతి లేదన్నారు.జడ్జి అడిగే ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానం లేదన్నారు. రేసు కావాలని తాను నిర్ణయం తీసుకున్నాని.. వద్దనేది రేవంత్ నిర్ణయమన్నారు. ఇద్దరి నిర్ణయాలపై క్యాబినెట్‌లో చర్చ జరగలేదన్నారు. ' నాపై కేసు పెడితే.. రేవంత్‌పై కూడా కేసు పెట్టాలి. రేవంత్ రెడ్డి.. ఒక ముఖ్యమంత్రినా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు ఎదురయ్యే చిన్న, చిన్న అడ్డంకులను అధిగమించి లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం, దేశ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం ఏప్రిల్ 27న భారీ బహిరంగ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏడాది మెదటి హాఫ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. తర్వాత గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు పూర్తి చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికకు.. వచ్చే అక్టోబర్ వరకు సమయముందని తెలిపారు. పార్టీ నేతలకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చూపిస్తామని స్పష్టం చేశారు. రైతుబరోసాతో రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తిరుగుబాటు రాబోతోందన్నారు. రైతుభరోసా కొందరకికే ఇచ్చే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రైతులకు సెల్ఫ్ డిక్లరేషన్ ఎందుకు అని ప్రశ్నించారు. బ్యాంకులను ముంచేటోళ్ళకే సెల్ఫ్ డిక్లరేషన్ లేదన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజిస్ట్రేషన్లు ఇవ్వాలని రేవంత్‌కు లేదని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లపై ప్రభుత్వమే కోర్టులో కేసులు వేయిస్తోందన్నారు. ఉద్యోగస్తులు, పాన్ కార్డ్ ఉన్నవాళ్ళకు రైతుభరోసా ఎగ్గొట్టే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. ఆ తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయవద్దని హైకోర్టు స్పష్టం చేసింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ మాజీ మంత్రి కేటీఆర్.. హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నిన్న (డిసెంబర్ 31) విచారణ జరిపిన హైకోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది. మరోవైపు ఈకేసు సంబంధించి హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి రేపు (జనవరి 2) ఈడీ ముందుకు విచారణకు హాజరుకానున్నారు. అలాగే జనవరి 3 ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ హాజరవుతారు. వీరిద్దరి విచారణ మీద ఈనెల 7 కేటీఆర్ ఈడీ విచారణకు హాజరుకావాలా వద్దే అనేదానిపై నిర్ణయానికి వచ్చే అవకాశం ఉ న్నట్లు సమాచారం.

# కూటమి ప్రభుత్వంతో భవిష్యత్‌పై భరోసా

### తప్పుచేసిన ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
### 2024 చరిత్ర తిరగరాసిన సంవత్సరం
### అమరావతితో సినిమా రంగానికి మంచిరోజులు
### మీడియా ఇష్టాగోష్టిలో సిఎం చంద్రబాబు

అమరావతి,జనవరి1( ): ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై మంచి అభిప్రాయం ఉంది. ప్రజల ఆలోచనలు, అవసరాల మేరకు పాలనా విధానాలను మార్చుకుంటున్నాం. అధికారులు కూడా ప్రజల ఆకాంక్షల మేరకు పనితీరు మార్చుకోవాలని సిఎం చంద్రబాబు అన్నారు. 2024.. చరిత్ర తిరగరాసిన సంవత్సరమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లు ప్రజలు పడిన ఇబ్బందులకు విముక్తి కలిగిందని, ఇదే సమయంలో మీడియా కూడా ఇబ్బంది పడిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అందరికీ భవిష్యత్తుపై భరోసా వచ్చిందని పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో చంద్రబాబు ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కొందరు అధికారులు జగన్ మాటలు విని పనిచేశారని పేర్కొన్నారు. జగన్.. చివరకు అధికారులను కూడా గత ఐదేళ్లు బురద గుంతలో తోసేశారని విమర్శించారు.' ఎమ్మెల్యేలకు దశలవారీగా కౌన్సిలింగ్ ఇస్తున్నా. తప్పుడు పనులు చేయొద్దని వారిని పదేపదే హెచ్చరిస్తున్నా. సమాజానికి హానికరమైన వారిని మాత్రం వదిలేది లేదు. గతంలో రౌడీయిజం, మతకలహాలను అణచివేసినట్లే ఇప్పుడూ చేస్తాను. కొన్ని అంశాల్లో పార్టీ శ్రేణులు, నా అభిప్రాయాల్లో తేడా ఉంటోంది. కొందరు కార్యకర్తలు తమ అజెండాను నేను అమలు చేయాలని అనుకుంటున్నారు. జగన్ మాదిరిగా మేమూ తప్పులు చేస్తే ఎలా.. ప్రజలన్నీ గమనిస్తూనే ఉంటారు. నాకు నా ప్రజలే హైకమాండ్. తప్పు చేసిన ఏ ఒక్కరినీ వదిలి పెట్టేది లేదు. గత విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు శ్రమిస్తున్నాం అన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభంతోనే.. ప్రత్యర్థులకు సరికొత్త వార్నింగ్ ఇచ్చారు. ఇక ఆట మొదలైందని.. ఎవరినీ వదిలిపెట్టబోనని స్పష్టమైన ప్రకటన చేశారు. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన సీఎం చంద్రబాబు.. తాను జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే కొంతమందికి మిసరబుల్ ట్రీట్‌మెంట్ ఉ ంటుందని అన్నానని గుర్తు చేశారు. ఆ మాటకు కట్టుబడి ఉన్నానన్నారు. అయితే, తాను రాజకీయ కక్ష తీర్చుకోబోనని.. తప్పు చేసిన వారిని మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.1995 సీఎంను త్వరలో మీరే చూస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. 'ఇక గేమ్ స్టార్ట్ అయ్యింది. సోషల్ మీడియా వ్యవహారంలో మీరు చూశారు కదా. మిగతా కేసులు కూడా అలానే డీల్ చేస్తాను. కేడర్ ఉద్దేశ్యం ఒకలాగా ఉంది. నా లక్ష్యం వేరుగా ఉంది. ఎందుకంటే.. నేను అందరి అభిప్రాయాలు తీసుకోవలి. అవతలి వాళ్లు చేసినట్లు నేను చేయను. చట్టం, న్యాయం ప్రకారం చేస్తాను. నేను ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదు.' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'మా కేడర్, నాయకులు లేదా అధికారులు ఎవరు తప్పు చేసినా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. ఇప్పటికే ఎమ్మెల్యేలను పిలిచి అందరితో మాట్లాడుతున్నాను. అందరినీ కరెక్ట్ చేస్తాను. అలాగే కలిసి ముందుకు వెళ్తాను. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా టీడీపీ గెలిచేలా ఉండాలి. 2004 లో నన్ను ఎవరూ ఓడించలేరు. హైదరాబాద్‌ను ఎన్నడూ లేని విధంగా డెవలప్ చేశాను. కానీ, ప్రజలకు ఈ విషయాన్ని కమ్యూనికేట్ చేయలేకపోయాను. ఇప్పుడు ప్రజలకు చెప్పి మనం ముందుకు తీసుకెళ్లాలి.' సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. గతంలో మా పార్టీ నేతలను హతమార్చారు. జగన్ హయాంలో మా పార్టీ వాళ్ళు బాగా ఇబ్బంది పడ్డారు. అందరినీ మేము చాలావరకు సర్దుబాటు చేస్తున్నాము. అందరికీ పదవులు ఇవ్వలేం కదా. ఈ సారి జాగ్రత్తగా ఉన్నాము. అందరు అభిప్రాయాలు తీసుకుంటాను. నేను సభ్యత్వం, పదవులు పంపిణీ మీద అన్ని క్రాస్ చెక్ చేసుకుంటున్నాను. నా ఓన్ మెకానిజమ్ నాకు ఉంది. అందుకే ప్రతి విషయం క్రాస్ చేసుకుంటున్నాను. గంతలోలా నేను లేను. అన్ని విషయాలు నేను చూసుకుంటున్నాను.' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

దీపం, నాలుగు వేలు పెన్షన్ పథకాలను అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. 'కేంద్ర ప్రభుత్వానికి కూడా లిమిటేషన్స్ ఉంటాయి కదా. నేను ప్రజలను అభినందిస్తున్నాను. వాళ్లు ఇచ్చే సహకారం నేను మరువను. వాళ్లకు జరిగే దానిపై సంతృప్తి ఉంది. భవిష్యత్‌పై ఆశ ఉంది. వాళ్ల హోప్స్‌కి మేము రీచ్ కావాలి.' అని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రస్తుతం సినిమాలకు హైదరాబాద్ హబ్‌గా మారింది. తెదేపా ప్రభుత్వం కల్పించిన అవకాశాల కారణంగానే ఇదంతా సాధ్యమైంది. సినిమాలకు ఓవర్సీస్ మార్కెట్ బాగా పెరిగింది. అమరావతి నిర్మాణం పూర్తయితే.. సినిమాలన్నీ ఇక ఏపీలోనే నిర్మించేందుకు అవకాశం ఉంటుంది. అమరావతిలో సినిమాలకు మంచి మార్కెట్ ఉంటుంది' అని చంద్రబాబు తెలిపారు.



## ఆదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు

మొదటిపేజీ తరువాయి..

పాల్పడ్డారని ఇటీవల అమెరికా పత్రిక్గ ÷నాన్షియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ (ఎఇఎస్ఎల్)తో స్మార్ట్ మీటర్ల సేకరణ కోసం తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పోరేషన్ ( టిఎఎన్‌జిఇడిసిఐ) చేసుకున్న ఒప్పందాన్ని స్టాలిన్ ప్రభుత్వం రద్దు చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. అధిక ధరలను కోట్ చేశారని, అందుకే ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి.కేంద్ర ప్రభుత్వ పథకం కింద 2023 ఆగస్టులో నాలుగు ప్యాకేజీలుగా టెండర్లు జరిగాయి. చెన్నై సహా ఎనిమిది జిల్లాలను కవర్ చేసే టెండర్‌లో ప్యాకేజీ 1కి కి అదానీ సంస్థ 82 లక్షలకు పైగా స్మార్ట్ మీటర్లను పంపిణీ చేసేందుకు ఒప్పందం కుదిరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. అదానీ సంస్థ కోట్ చేసిన ధర అధికంగా ఉన్నందున డిసెంబర్ 27, 2024న టెండర్‌ను రద్దు చేసినట్లు వెల్లడించాయి. మరో మూడు ప్యాకేజీల టెండర్లను కూడా రద్దు చేశామని తెలిపింది. మరోసారి టెండర్లను ఆహ్వానించే అవకాశం ఉందని పేర్కొన్నాయి.2020-2024 మధ్య లాభదాయకమైన సౌర విద్యుత్ కాంట్రాక్టులను దక్కించుకోవడం కోసం అదానీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తులకు రూ.2029 కోట్ల ముడుపులు ముట్టజెప్పడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం వంటి చేశారని అమెరికా న్యాయశాఖ అక్కడి కోర్టుకు తెలియజేసింది. సెకీతో విద్యుత్ సరఫరా ఒప్పందాలు కుదుర్చుకునేలా ఆ వ్యక్తులు పలు రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలను ఒప్పించారు. ఆ విధంగా కొన్ని రాష్ట్ర విద్యుత్ కంపెనీలు సెకీతో ఒప్పందం కుదుర్చుకున్నాయి. 2021 జులై, 2022 ఫిబ్రవరి మధ్య కాలంలో ఒరిస్సా, జమ్ము కాశ్మీర్, తమిళనాడు, చత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల విద్యుత్ పంపిణీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. ఇందుకు సంబంధించి 54 పేజీల నేరాభియోగ పత్రాన్ని న్యాయవాదులు కోర్టులో దాఖలు చేసినట్లు అమెరికా పత్రిక ÷నాన్సియల్ టైమ్స్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ అభియోగ పత్రంలోని వివరాలను ప్రముఖ అమెరికన్ పత్రిక్గ ÷నాన్షియల్ టైమ్స్ వెల్లడించడంతో ఈ భాగోతం బయటపడింది. నేరాభియోగ పత్రంలో కేటగిరీల వారీగా, వ్యక్తుల వారీగా ఎవరికి ఎంతెంత ముడుపులు ముట్టజెప్పడం లేదా హామీ ఇవ్వడమో చేశారని స్పష్టంగా పేర్కొనడం జరిగింది. గౌతమ్ అదానీ మేనల్లుడు సాగర్ అదానీని కూడా ఫెడరల్ ప్రాసిక్యూటర్లు ప్రతివాదుల జాబితాలో చేర్చారు.

## నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

## నగర వాసులకు రేవంత్ తీపి కబురు

మొదటిపేజీ తరువాయి..

నిర్ణయం తీసుకున్నారు. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయిన్‌పల్లి, సుచిత్ర సర్కిల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఆర్ఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్ వరకు దాదాపు 23 కిలోమీటర్ల కారిడార్ ఉంటుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రమ్‌పురి, కార్ఖానా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకీంపేట్, తూముకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల మేర ఈ



కారిడార్ విస్తరించి ఉ ంటుందని మెట్రో ఎండీ.. సీఎంకు వివరించారు. మల్కాజిగిరి ఎంపీగా ఉ న్నప్పుడు ఈ ప్రాంతం ట్రాఫిక్ సమస్యలపై, ఈ కారిడార్ల రూట్ మ్యాప్‌లపై తనకు మంచి అవగాహన ఉందని సీఎం ప్రస్తావించారు. రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు కూడా వివరించి ఆయన సూచనలు, సలహాలు తీసుకోవాలని మెట్రో ఎండీని సీఎం ఆదేశించారు. డీపీఆర్ తయారీని 3 నెలల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాలని సీఎం సూచించినట్టు మెట్రో ఎండీ తెలిపారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం మాదిరిగానే 'బి' భాగాన్ని కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించినట్టు చెప్పారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అనుమతి కోసం పంపించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని.. ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్ల తయారీ చేపడుతున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి వివరించారు.

## శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు

**నస్పూర్, జనవరి 1 (ప్రజాజ్యోతి):**
నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం సింగపూర్, ఆర్ అండ్ ఆర్ కాలనీ లోని హనుమాన్ టెంపుల్ వద్ద దర్శనం చేసుకొని ప్రజలందరూ సుఖ సంతోషలతో జీవించాలని కోరుకుంటూ.. తరువాత సింగపూర్, ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గడపగడపకు వెళ్లి వార్డు ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నస్పూర్ పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్, పట్టణ ప్రధానకార్యదర్శి కుర్రె చక్రవర్తి, ఈ కార్యక్రమంలో శక్తి కేంద్ర ఇన్చార్జ్ సుజిత్, పులి క్రాంతి, గోదావరి వంశీ, బొల్లం రంజిత్, దూట కిరణ్, అజయ్, చెన్నం నితిన్, పరమేష్, నివాస్, అఖిల్, సందీప్ వర్మ, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## పూల మొక్కతో జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు

**బెల్లంపల్లి, జనవరి 01(ప్రజాజ్యోతి):**
నూతన సంవత్సరం సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు బిజెపి రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి, బిజెపి నాయకులు తుల మధుసూదన రావు, లింగంపల్లి విజయ్ కుమార్ పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో జిల్లాను ప్రగతిపథంలో నడిపించాలని, పేద ప్రజల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలనీ అభిలషించారు.

## జిల్లా కలెక్టర్ గారికి ప్రజా సంఘాల నాయకుల నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కొమురం భీం ఆస్పబాద్ జిల్లా వాంకిడి, జనవరి 01( ప్రజా జ్యోతి )**
ప్రజాసంఘాల నాయకులు కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే గారికి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, వారు మాట్లాడుతూ నూతన



సంవత్సరంలో జిల్లాలో నెలకొన్నటువంటి సమస్యలు అంచలంచెలుగా పరిష్కరించి వెనకబడిన జిల్లాను ప్రగతిపథంలో నడపాలని కోరారు. సమాజ అభివృద్ధికి అవసరమైన విద్య అభివృద్ధి చెయ్యాలని ఆరోగ్యవంతమైన దృక్పథాన్ని అలవరచుకుని సమసమాజ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కలెక్టర్ గారు కోరారని ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, సి.ఐ.టీ.యు జిల్లా అధ్యక్షుడు జాదవ్ రాజేందర్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గెడం టికానంద్, టీ.ఏ.జి.ఎస్. జిల్లా అధ్యక్షురాలు కొరెంగ మాలశ్రీ,డి.వై.ఎఫ్.ఐ జిల్లా యంగ్ ఉమెన్ కన్వీనర్ శ్రావణి, జిల్లా సహాయ కార్యదర్శి దుర్గం రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి గణపతి శివ మార్కండేయ దుర్గాదేవి ఆలయం

– ఆలయ మండప నిర్మాణానికి విరాళాలు ఇస్తున్న భక్తులు

**నస్పూర్ జనవరి 1 (ప్రజాజ్యోతి):**
నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సిరికే ఆవరణంలో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి శివ మార్కండేయ దుర్గామాత ఆలయము ముందు నిర్మిస్తున్న ఆలయ మండప నిర్మాణానికి ఆడేపు శారద శంకరయ్య దంపతులు మంగళవారం 50116/- రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది, బుధవారం క్యాతం సుజాత బిక్షపతి దంపతులు 10116/- రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది, ముల్కల వరలక్ష్మి మొగిలా చారి దంపతులు 10116/-రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ కమిటీ



అధ్యక్షులు సిరిపురం రామన్న, ప్రధాన కార్యదర్శి కొండ శ్రీనివాస్, ట్రెజరర్ కుందారపు రమేష్, ఉపాధ్యక్షులు కట్కూరి రవీందర్, కుందారపు రాములు, కార్యవర్గ సభ్యులు కుడికాల రమేష్, ముఖ్య సలహాదారి గుండు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్ టౌన్, జనవరి 1( ప్రజా జ్యోతి):**
సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు గారు సర్‌సిల్క్‌కాలనిలోని తన కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ 2025 డైరీలను మరియు క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికీ నాణ్యమైన విద్యను అందించడంలో తమ వంతు బాధ్యతను నిర్వహించాలని , నిరంతరం విద్యాభివృద్ధి మరియు సమాజాభివృద్ధికి పాటుపడాలని ఆయన ఉపాధ్యాయులను కోరారు.
ఈ సందర్భంగా కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి వైద్య శాంతికుమారి మాట్లాడుతూ అధ్యయనం, ఆధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో ప్రతి టిఎస్‌యుటిఎఫ్ ఉపాధ్యాయుడు విద్యాభివృద్ధికి మరియు సమాజాభివృద్ధికి కృషీచేస్తున్నారని తెలిపారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల, 317 జిఓ బాధిత ఉపాధ్యాయుల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, రాబోయే బడ్జెట్లో విద్యారంగానికి 15 శాతం నిధులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎల్ ప్రీతి, జిల్లా కార్యదర్శి యం రాజకమలాకర్‌రెడ్డి, కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు జుట్టు మహిపాల్, మండల బాధ్యులు రంజిత్‌రాజ్, సురేష్‌కుమార్, నాయకులు సమతకుమారి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## జనహిత అన్నపూర్ణ 305 వ సారి అన్నదాన కార్యక్రమం.

పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**బెల్లంపల్లి,జనవరి 01(ప్రజాజ్యోతి)**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 305 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా



పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 305 వ సారి దాత కాసిరెడ్డి పల్లె వాస్తవ్యులు శ్రీమతి శ్రీ బోడకుంట తేజస్వి-రాజేశం దంపతుల కుమారుడు అద్వైత్ వర్మ 6 వ పుట్టినరోజు సందర్భంగా యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల రమాదేవి, గౌరవ సలహాదారులు కందుల రాజన్న, సభ్యులు దోలి సుకుమార్, సాయి ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎస్.ఏ ఉపాధ్యాయుల సమ్మెను విరమింప చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

ఉద్యోగులకు పూల మొక్క అందించి సమ్మెకు మద్దతు

బిజెపి నేత కొయ్యల ఏమాజి డిమాండ్

**బెల్లంపల్లి, జనవరి 01(ప్రజాజ్యోతి)**
సమగ్ర శిక్షా అభియాన్ కేజిబివి పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారి సమస్యలు వెంటనే పరిష్కరించి, వారి సమ్మెను విరమింప చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బుధవారం రోజున వారు చేస్తున్న సమ్మె





శిబిరాన్ని సందర్శించి వారి పోరాటానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ ఉద్యోగుల సమ్మె 23 రోజులు దాటుతున్నా రాష్ట్ర ప్రభుత్వం మొండిగా వ్యవహరి%శీ%చటం దారుణమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె కాంట్రాక్టు ఉద్యోగులు, ఉపాధ్యాయులను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేశారని విమర్శించారు. కొన్ని శాఖల కాంట్రాక్టు ఉద్యోగుల ను రెగ్యులర్ చేసి వీరిని మాత్రం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం ఉపాధ్యాయులను మోసం చేస్తే వారిని ఇంట్లో కూర్చో బెట్టారని, రేవంత్ రెడ్డికి అదే గతి పట్టుందని హెచ్చరించారు. వారి సమస్యల్ని వెంటనే పరిష్కరించి, సమ్మెను విరమింప చేయాలని ఆయన డిమాండ్ చేశారు.పూల మొక్కబిఇచ్చి మద్దతుబి గత 23 రోజులుగా సమ్మె చేస్తున్న ఉద్యోగులకు నూతన సంవత్సరం సందర్భంగా పూల మొక్క అందజేసి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో సమస్యలు పరిష్కారం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తుల మధుసూదన్ రావు, బిజెపి నాయకులు లింగ%శీ%పల్లి



విజయ్ కుమార్, ఉద్యోగుల సంఘం నాయకులు రాజన్న, సుమన చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్ట్ భూమిని కాపాడడానికి అందరూ సహకరించాలి

**వాంకిడి, జనవరి 01( ప్రజా జ్యోతి )**
కొమురం భీం ఆసిఫా జిల్లా వాంకిడి మండలంలోని పులే అంబేద్కర్ బుద్ధ భూమి సామాజిక ట్రస్ట్ కు ప్రభుత్వం కేటాయించిన భూమిని



కాపాడడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని పూలే అంబేద్కర్ బుద్ధభూమి ట్రస్ట్ అధ్యక్షులు విజయ ఉప్రే,భారతీయ బౌద్ధమసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మాహుల్కర్ ,సమాజ్ క్రాంతి ఆగాడి జిల్లా అధ్యక్షులు దుర్గం తిరుపతి లు అన్నారు బుధవారం శౌర్య డివోషనల్ పురస్కరించుకొని బెండార గ్రామంలోని బోడగుట్ట వద్ద ట్రస్ట్ కు ప్రభుత్వం కేటాయించిన భూమిని పలు సంఘాలతో కలిసి వారు పరిశీలించారు. అనంతరం ఇట్టి స్థలంలో మంచి శీల జెండాలను పరిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్ కు భూమిని కొంతమంది ఆక్రమణకు పాల్పడినట్టు పేర్కొన్నారు సామాజిక ట్రస్ట్ కొరకు కేటాయించిన భూమిని తీసుకోవడంలో అధికారుల సహకారం తీసుకుంటామని ఎట్టి పరిస్థితిలో ట్రస్ట్ భూమిని అన్యక్రాంతం కాకుండా రక్షిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి విలాస్



కోబ్రాగడే, కోశాధికారి, సమాజ అధ్యక్షులు మహాత్మా రాజేంద్ర ప్రసాద్, ట్రస్ట్ సభ్యులు చునార్కార్ సరోజ, కొబ్రగడే గాంగుబాయి, హిర్షన్ గేడా%శీ%, దుర్గం పుష్ప ,దుర్గం రుక్మిణి,జాడే సావిత్రి బాయి,రమాబాయి మహిళా మండలి సిద్ధార్థ యువజన సంఘం నాగ సేల్ యువజన సంఘం యువజన సంఘం సమాజ్ కాంతి అఘాడి సంక్షేమ సంఘం సమత భారత్ ఐక్యవేదిక సంఘాలకు చెందిన నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు

## ఆలయాల వరుస చోరీలను నిరశిస్తూ భైంసా పట్టణ బంద్ ప్రశాంతం

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 1 (ప్రజా జ్యోతి)**
హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భైంసా ప ట్టణం ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ని ముధోల్ తాలూకా వ్యాప్తం గా పలు ఆలయాల్లో వరుస చోరీ ఘటనలను నిరసిస్తూ హిందూ దేవాలయ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బుధవారం భైంసా పట్టణం బంద్ కు పిలుపు నిచ్చింది. ఈ సంద ర్భంగా స్వచ్ఛందంగా దుకాణ సముదాయాలను, వ్యాపార సముదాయాలను, బంద్ పా టించిన భైంసా వ్యాపార హిం దూ బంధువు లకు, ప్రతి ఒక్కరికి పేరు పేరునా పాదాభివంద నాలు తెలిపారు. దుండగులు దొంగతనం నెపంతో, దొంగత నంతో పాటు దేవాలయాన్ని ధ్వంసం చేశారు. ఇదే విధంగా గతంలో కూడా భైంసా పట్టణం లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆల యం, నరసింహ స్వామి ఆల యం, పంచముఖి ఆలయం, దాంతో పాటు వానల పాడు, పార్డి(బి) గ్రామాల్లో అలాగే ఇ తర గ్రామాల్లో కూడా ఇటువం టి సంఘటనలు జరుగుతు న్నాయి. ఈ వరుస చోరీలఘ టన వెనుక నిందితులని కఠినంగా శిక్షించక పోవడంతో ఇ టువంటి సంఘటనలు పున రావృతం అవుతున్నాయి. కా బట్టి పోలీస్ వ్యవస్థ ఇటువంటి సంఘటన పట్ల



కఠినంగా వ్యవ హరించి నిందితులను పట్టుకొ ని కఠినంగా శిక్షించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో సాయి సూర్య వంశీ, కేశెట్టి అశోక్, ద త్తు పటేల్, అష్టం నరేష్, మనో హర్, ప్రమోద్ , పండరి, రాము లు, నారాయణ, బొజన్న, హిం దూ బంధువులు పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజనుల సమస్యల పరిష్కారంలో రాయి సెంటర్ వ్యవస్థనే కీలకమైనది

ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

**ఆదిలాబాద్ బ్యూరో జనవరి 1, (ప్రజా జ్యోతి)**
గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లే ఆదివాసీలకు న్యాయస్థానాలని, ప్రతి సమస్యకు పరిష్కారం అక్కడే లభిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని కేబి కాంప్లెక్స్ పీఎంఆర్సి భవనంలో జరిగిన గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ 38వ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆదివాసుల సమస్యల పరిష్కారం కోసమే ఆనాడు ఆదివాసీ పెద్దలు గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్ వ్యవస్థను నిర్మాణం చేసుకొని,సమస్యల పరిష్కారం కోసం రాయిసెంటర్ సార్మేడిలు పాటు పడుతున్నారన్నారు. ఆదివాసీల సమస్యల పరిష్కారంలో రాయి సెంటర్ల పాత్ర చాలా కీలకమని తెలిపారు. ఆదివాసి సమాజంలో ఇంత పెద్ద సమస్య వచ్చినా రాయి సెంటర్ వ్యవస్థలోనే పరిష్కరించబడుతుందని తెలిపారు. ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను నేటికీ కాపాడుతుంది గోండ్వాన పంచాయతీ రాయిసెంటర్లేనని పేర్కొన్నారు.
అన్ని ఆదివాసీ సంఘాలు రాయిసెంటర్ల అధీనంలోనే నడవాలని సూచించారు. రాయి సెంటర్ వ్యవస్థ స్వయం ప్రతిపత్తి కలిగి ఉంటుందని,ప్రతి ఒక్కరూ రాయిసెంటర్ వ్యవస్థ చూపిన మార్గాన్నే అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సార్మేడీలు,గ్రామ పటేల్లు,దేవారిలు, వివిధ ఆదివాసీ, ఉద్యోగ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన సంవత్సర వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే

**బెల్లంపల్లి, జనవరి 01(ప్రజాజ్యోతి):**
బెల్లంపల్లి పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివాసంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలను బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు



అరుణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు అనంతరం బీఆర్ఎస్ నాయకులు శ్రేణులు నియోజకవర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు .

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**జన్నారం జనవరి 1 (ప్రజా జ్యోతి న్యూస్)**
జన్నారం : ఎమ్మెల్యే వెడ్మాబొజ్జు పటేల్ను కాంగ్రెస్ జన్నారం మండల



నాయకులు కలిశారు. నూతన సంవత్సరం నేపథ్యంలో బుధవారం వారు ఉట్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఎమ్మెల్యే కు దుప్పట్లను బహుకరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, సీనియర్ నాయకులు దుర్గం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థినులతో కలిసి అల్పాహారం స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ అర్బన్ జనవరి 01 (ప్రజా జ్యోతి )**
బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కేజీబీవీ విద్యార్థినులతో కలిసి ఉదయం పూట అల్పాహారాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో ముచ్చటిస్తూ, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. నూతన





సంవత్సరంలో నూతన ఉత్సాహంతో ముందుకెళ్లాలని సూచించారు. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**నిర్మల్ అర్బన్ జనవరి 01( ప్రజా జ్యోతి )**
నిర్మల్ జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ కార్యాలయంలో 2025 నూతన సంవత్సరం పురస్కరించుకొని, కేక్ కటింగ్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.




ఇందులో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్, కేక్ కట్ చేయగా.. పార్టీ కార్యకర్తలు అబ్దుల్ సాదిక్, జహీర్, వినోద్, తదితరులు ఉన్నారు.

## కిన్వట్ మాజీ ఎమ్మెల్యే ప్రదీప్ నాయక్ గుండెపోటుతో మృతి

పార్థివ దేహానికి నివాళుల ర్పించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి

మహారాష్ట్ర కిన్వట్ మాజీ ఎ మ్మెల్యే ప్రదీప్ నాయక్ బుధ వారం ఉదయం గుండెపోటు తో మృతి చెందారు. ఈ విష యం తెలుసుకున్న తెలంగాణ



కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి కిన్వాట్ తాలూకా దహేలి తండాలోని వారి నివాసానికి వెళ్లి ప్రదీప్ నాయక్ పార్థివ దే హానికి పూలమాలవేసిహానివా ళులర్పించి,వారి కుటుంభస భ్యులను పరామర్శించి తనప్ర ఘాడ సానుభూతి తెలిపారు. ప్రదీప్ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఎ మ్మెల్యేగా కిన్వట్ నియో జకవ ర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టి ప్రజానాయకుడిగా పేరు పొందారని, ఆయనతో ఉన్న అనుబంధాన్నిశ్రీకాంత్ రెడ్డి గు ర్తు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు దామోదర్ రెడ్డి, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్, వనిత క్లబ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**నాగర్ కర్నూల్, జనవరి 01(ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ వాసవి క్లబ్,వనిత క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బుధవారం కన్యకా పరమేశ్వరి దేవాలయంలో 2025 సంవత్సరానికి %ఎ10రూ% జిల్లా





గవర్నర్ మిడిదొడ్డి రాధాకృష్ణ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ హకీం రాజేష్,మరియు వాసవి క్లబ్ నూతన అధ్యక్షురాలు అర్థం లలిత, సాయి కృష్ణ,చాటర్ ప్రెసిడెంట్ బాసర రమేష్ బాబు, క్యాబినెట్ సెక్రటరీ కోదండరాములు, రీజియన్ చైర్మన్ చిగుళ్లపల్లి రమణ,వాసవి క్లబ్ పూర్వపు అధ్యక్షులు వనిత మరియు వాసవి సభ్యుల సమక్షంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు.అనంతరం లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం హౌసింగ్ బోర్డ్ గోవింద క్షేత్రానికి వెళ్లి ఆలయ కమిటీకి టీవీని వితరణ చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్సీ,ఎమ్మెల్యే

**నాగర్ కర్నూల్, జనవరి 01(ప్రజా జ్యోతి:**

నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్



రెడ్డి లు బుధవారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సరం సందర్భంగా దేవాలయాలకు పోటెత్తిన భక్తులు

**జడ్చర్ల : జనవరి 01 (ప్రజా జ్యోతి)**

2025 నూతన సంవత్సరం సందర్భంగా జడ్చర్ల నియోజకవర్గం లోని ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆలయాలు కిటకిటలాడాయి జడ్చర్ల మండలంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం గంగాపురం లోని చెన్నకేశవ స్వామి ఆల్వాంపల్లి వద్ద గల మీనాంబరం పరుష





వేధీశ్వర స్వామి గొల్లపల్లి సమీపంలోని లలితాంబిక దేవాలయం మిడ్జిల్ మండల కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం ఉరుకొండ మండలం లోని ఊరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయం లయానికి భక్తులు వారు తీరారు దీంతోపాటు రాజాపూర్ బాలానగర్ నవాబుపేట మండలంలోని ప్రధాన ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి ఉరుకొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద స్వామి వారి దర్శనానికి భక్తులు గంటల తరబడి క్యూలైన్లో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది ఆయా దేవాలయాల్లో భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో భక్తులకు సరిపడా వసతులను మంచినీటి సౌకర్యాన్ని ఆలయ కమిటీలు ఏర్పాటు చేశారు.

## టాస్క్ సీఈఓను కలిసిన కల్వకుర్తి లయన్స్ క్లబ్ సభ్యులు

**కల్వకుర్తి జనవరి1( ప్రజా జ్యోతి ):**

తెలంగాణ రాష్ట్ర టాస్క్ సీఈఓ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి ఉపాధ్యక్షుడు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ను బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కు శాలువాతో సన్మానం చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉపాధికి ప్రధానంగా కల్వకుర్తి ప్రాంత యువతలోని నైపుణ్యాలను వెలికి తీసి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలని కోరినట్లు లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి అధ్యక్షుడు కల్మిచర్ల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కల్వకుర్తి కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.



# అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగిన యన్మన్ గండ్ల అయ్యప్ప కొండ

### కన్నుల పండువగా మహా పడిపూజ

**జడ్చర్ల జనవరి 01 (ప్రజా జ్యోతి)**

నియోజకవర్గంలో నావాబుపేట మండలంలో అయ్యప్ప స్వామి భక్తులు చేసిన శరణు ఘోషతో అయ్యప్ప కొండ అయ్యప్ప కొండ చుట్టూ గల కాంతులతో శబరిమలై సన్నిధిని తలపించేలా ప్రత్యేక అలంకరణ చేశారు. అష్టాదశ కలశాలతో .. అయ్యప్ప చేశారు. అనంతరం అన్న ప్రసాదం వితరణ చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ గత కొన్ని





అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన భక్తులు బుధవారం మండల పరిధిలోని యన్మన్ గండ్ల అయ్యప్ప కొండ పైన గల అయ్యప్ప స్వామి మహాపడి పూజను కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రాంత మంతా మారుమ్రోగింది. చంద్రమౌళి వెంకటేశ్వర శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. మిరుమిట్లు గొలిపే పువ్వుల అలంకరణతో విద్యుత్ స్వామికి పంచామృతాభిషేకం, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. స్వామి 18 మెట్లను పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి అయ్యప్ప, గణపతి, కుమార స్వామి విగ్రహాలను ప్రతిష్టించి ఘనంగా పూజలు సంవత్సరాలుగా భకులు అయ్యప్ప మాల వేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తున్నదని అన్నారు. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావన నేత్రపర్వంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.

# కస్తూర్బా విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ

**నాగర్ కర్నూల్ జనవరి 1( ప్రజా జ్యోతి ప్రతినిధి) :**

నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండల కేంద్రంలో బుధవారం రోజు కస్తూరిబా విద్యార్థులకు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు,మాజీ బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని గుర్తు చేశారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జోగు





ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి సూచన మేరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కస్తూరిబా హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ దాదాపు రెండు వందల ఇరవై ఆరు మంది విద్యార్థులకు ఉచితంగా దుప్పట్లు అందజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయం లో ఉన్నప్పుడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు ప్రదీప్ కుమార్,మాజీ ఎంపీపీ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వేణుగోపాల్ గౌడ్,మాజీ వైస్ ఎంపిపి శ్రీనివాస్ యాదవ్,జైపాల్ రెడ్డి,రాందేవ్ రెడ్డి,గొర్ల వెంకట్ స్వామి,హుస్సేని నాయక్,సలాఉద్దీన్ ఖాన్,సయ్యద్ సైఫ్,కాళ్ల ప్రశాంత్,హుస్సెనయ్య,కొత్త వెంకటేష్,అబ్బసలివెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 7న ఉచిత కంటి చికిత్స శిబిరం

**నాగర్ కర్నూలు జనవరి 01ప్రజా జ్యోతి:**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, అంధత్వ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 7 (మంగళవారం)జిల్లా కేంద్రం లోని పాత కలెక్టరేట్ భవనం లో ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు, సాధారణ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి క్యాటరాక్ట్ పోరగల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లను మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని ఎనుగొండ లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించనున్నట్లు తెలిపారు.పరీక్షలు చేసుకొని వారు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్లను వెంట తెచ్చుకోవాలని తెలిపారు.పూర్తి వివరాలకు 9440876556-7386940480లో సంప్రదించాలని వారి కోరారు.



# మక్తల్ లో వైభవంగా శ్రీ అయ్యప్ప మహా పూజ వేడుకలు

### శోభాయమానంగా కలశ ఊరేగింపు....వేలాదిగా తరలివచ్చిన భక్తజనం
### తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం
### శరణు ఘోషతో మార్మోగిన మక్తల్
### మహా పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ,మాజీ ఎమ్మెల్యే ప్రముఖులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 01 (ప్రజా జ్యోతి):**

శబరిమల వాసుడు శ్రీ మణికంఠుడు శ్రీ శ్రీ శ్రీ గుండా కలశ ఊరేగింపు శోభాయమానంగా సాగింది. అశోక్ గౌడ్,అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో కలశ ఊరేగింపులో పి.వెంకటేశ్వర్లు గురుస్వామి రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ ,మాజీ ఎంపిపి గడ్డంపల్లి హన్మంతు, మాజీ జడ్పీటీసీ జి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కోళ్ళ వెంకటేష్, కావలి తాయప్ప ,భాజపా నాయకులు బాల్చేడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.నర్సింహ గౌడ్ రూ.5:18లక్షల రూపాయలకు వేలంపాడి దక్కించుకున్నారు. వేలంపాటలో కనకం దక్కించుకున్న పి.నర్సింహ గౌడ్ ను అశోక్ గౌడ్







అయ్యప్ప స్వామి 42 వ మహాపూజ వేడుకలు బుధవారం మక్తల్ లో అత్యంత వైభవంగా జరిగాయి. అయ్యప్పస్వామి మహా పూజ వేడుకలకు మక్తల్ పరిసర గ్రామాల తో పాటు వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి స్వామివారి మహాపూజ వేడుకల్లో పాల్గొని తరించారు .42వ మహా పూజ సందర్భంగా అశోక్ గౌడ్ గురు స్వామి,తాళంపల్లి అనిల్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు తెల్లవారుజామున 5 గంటలకు వేద మంత్రోచ్ఛారణల మధ్య పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో గణపతి హోమం 5:30 గంటలకు గోపూజ 6:30 గంటలకు కలశ స్థాపన చేపట్టారు. అనంతరం 9:30 పట్టణంలోని ఆజాద్ నగర్ లో వెలసిన శ్రీ ఉమా మహేశ్వరాలయం వద్ద కలశ పూజ కార్యక్రమం నిర్వహించారు

.స్వామివారికి అభిషేకం విశేష పూజలు అనంతరం శ్రీ ఉమా మహేశ్వరాలయం నుండి పట్టణ పురవీధుల కలశము,రామకృష్ణ గురుస్వామి పుష్కళము ,శంకర్ గురుస్వామి పూర్ణం కళాశాలను ఎత్తుకుని ఊరేగింపులో అగ్రభాగాన నడవగా అయ్యప్ప స్వాములు అడుగుల భజన భక్తి గేయాలతో నాట్యమాడుతూ సాగారు .ప్రత్యేకంగా అలంకరించిన రథంపై స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించి ఊరేగించారు . ఆజాద్ నగర్, గాంధీ చౌక్, శివాజీ నగర్, అయోధ్య నగర్, యాదవ్ నగర్, మెయిన్ రోడ్డు అయ్యప్ప స్వామి దేవాలయం వరకు కలశ ఊరేగింపు శోభయాత్ర శోభాయమానంగా సాగింది. అనంతరం ఆలయం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన వేదికపై వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య 42వ మహాపూజ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి .ఈ మహా పూజ వేడుకలకు వేలాదిమంది భక్తులతో పాటు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,మాజీ ఎంపిపి,భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ మల్లికార్జున్ ,సి.చంద్రశేఖర్, తెదేపా నాయకులు మధుసూదన్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు రాజుల ఆశిరెడ్డి, చిన్న హన్మంతు పలువురు ప్రముఖులు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. మహా పూజ సందర్భంగా అయ్యప్ప భక్త బృందం పాడిన భక్తి గీతాలు భకులను ఉర్రూతలూగించాయి. మహాపూజ సందర్భంగా పట్టణమంతా అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగిపోయింది .మహా పూజ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

### అయ్యప్పస్వామి కనకం వేలం...

అయ్యప్ప స్వామి మహా పూజ సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను మహా పూజ వద్ద అయ్యప్పస్వామి కనకం పేరిట వేలం నిర్వహించారు. అయ్యప్ప స్వామికి భక్తులు సమర్పించిన కానుకలు అయ్యప్ప పూజా విధానం లో కనకం అని పిలుస్తారు. కనకం వేలంపాటలో పట్టణానికి చెందిన మాజీ

గురు స్వామి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు తాళంపల్లి అనిల్ కుమార్ ,శ్రీధర్ గౌడ్ ,లక్ష్మణ్ గౌడ్ , అమరచింత శివరాం ,అనిల్ గౌడ్, డి.జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహా పూజ సందర్భంగా అయ్యప్ప గురు స్వాములు అశోక్ గౌడ్ తాళ్లపల్లి అనిల్ కుమార్ అనిల్ గౌడ్ శ్రీధర్ గౌడ్ గురుస్వాములు ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపిపి కొండయ్య, బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ నర్సింహ గౌడ్, అయ్యప్పస్వామి దీక్షలు ప్రారంభమైనప్పటి నుండి(గత కొన్నేళ్లుగా) అన్నదాతగా వ్యవహరిస్తున్న బాల్చేడ్ మల్లికార్జున్ తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఘనంగా 207వ బీమా కోరేగావ్ విజయ్ దివాస్

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 01 (ప్రజా జ్యోతి):**

అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో 500 మంది దళిత మహార్ వీరుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన 207వ బీమా కోరేగావ్ విజయ్ దివాస్లికార్యక్రమాన్ని



ఘనంగా నిర్వహించడం జరిగింది. తక్కువ కులానికి చెందిన మహర్లను అంటరానివారిగా చూస్తూ,వారిపై వెట్టిచాకిరిని అమలు చేసిన మనువాద పీష్వాలకు మరియు బ్రిటిష్వర్లకు మధ్య జరిగిన యుద్ధంలో పీష్వాలకు వ్యతిరేకంగా బ్రిటిష్ రెజిమెంట్ లో పనిచేసిన 500 మంది మహర్ వీరులు 28 వేల మంది పీష్వా సైన్యాన్ని మట్టి కరిపించి భీమ కోరేగవ్ యుద్ధాన్ని విజయవంతం చేశారని తద్వారా తమ పట్ల అవమానాన్ని అణిచివేతను అమలు చేసిన పీష్వాలకు ఆత్మవిశ్వాసాన్ని గుండె ధైర్యాన్ని చాటి చెప్పిన మహాయోధులు మహర్లని కొనియాడడం జరిగింది. అదేవిధంగా మొదటి బహుజన చక్రవర్తి చత్రపతి శివాజీ మహారాజ్ సైతం తన అంతరక్షకులుగా మహర్ సైనికులను అత్యంత విశ్వసనీయులుగా బావించడని తెలపడం జరిగింది. ఈ క్రమంలో బీసీ గణనను చేపట్టకుండా బహుజనులైన బీసీలను మోసం చేస్తున్న మనువాద కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా మహావీరులను పూర్తిగా తీసుకొని పోరాడాలన్నారు. ఈనాటికీ కేంద్రంలోని మనువాద భావజాల నాయకులు దేశంలోని సమస్యల గురించి మాట్లాడుతున్న మానవ హక్కుల కార్యకర్తలను, అంబేద్కరిస్ట్ లను సహించలేకపోతున్నారని దానిలో భాగంగానే అక్రమ కేసులను బనాయిస్తూన్నారు. ఈ క్రమంలో దళిత బహుజనలు ఏకమై ఆత్మగౌరవ పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మొన్నటికి మొన్న హైదరాబాద్లో బుక్ ఫేర్ ఫెస్టివల్ లో అభ్యుదయ వాది అయిన వీక్షణం పత్రిక ఎడిటర్ ఎన్ వేణుగోపాల్ గారిపై జరిగిన దాడి గాని, తుక్కుగూడ హైస్కూల్లో దళిత ప్రధాన ఉపాధ్యాయుడిపై భక్తి ముసుగులో అయ్యప్ప స్వాములు చేసిన దాడి మనువాద నీచ సంస్కృతికి నిదర్శనం అని ఇలాంటివాటికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ ప్రధాన కార్యదర్శి బండారి కృష్ణ, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు,టీవీవీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు,మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్యచంద్ర, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు, సలహాదారులు పోలప్ప,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు జీర్గల్ నగేష్ మాదిగ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి నారాయణ, కేవీపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగన్న,బేడ బుడగ జంగాల రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డం కృష్ణయ్య, అంబేద్కర్ యువజన సంఘం ముడుమల్ అధ్యక్షుడు తిమ్మప్ప, మహాదేవప్ప,స్వేరో రవికుమార్, కేవీపిఎస్ జిల్లా నాయకులు విజయ్ కుమార్, పళ్ళ రాజేష్, బేడ బుడగ జంగాల నాయకులు రాసురి భీమేష్,అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ క్రియాశీలక సభ్యులు తల్వార్ నరేష్, శ్రీహరి బ్యాగరీ,తేజ వర్ధన్,రమేష్, అక్షయ్ కుమార్ తేజ, రవికుమార్,అనిల్, మారుతి, రాకేష్, దోన్గల దత్తు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు

*ప్రారంభించిన మిల్స్ కాలనీ సిఐ జూపల్లి వెంకటరత్నం



**వరంగల్ సిటీ, జనవరి 1(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 41వ డివిజన్ పరిధి శంభునిపేట దూపకుంట రోడ్ లోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను బుధవారం మిల్స్ కాలనీ సిఐ జూపల్లి వెంకటరత్నం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయని అన్నారు. సామాజిక బాధ్యతగా హనుమాన్ సేవ సమితి ఆధ్వర్యంలో ఆలయంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. హనుమాన్ సేవా సమితి చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. స్థానిక కార్పొరేటర్ పోశాల పద్మ మాట్లాడుతూ ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడకుండా హనుమాన్ సేవా సమితి తమ సొంత నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ఆలయంలో చేసే పలు సామాజిక సాంస్కృతిక కార్యక్రమాలు చాలా ఘనంగా నిర్వహిస్తారని, హనుమాన్ సేవా సమితి ప్రత్యేక ప్రజాధారణ పొందిన సామాజిక సేవా సంస్థగా గుర్తింపు పొందుతుందని అన్నారు. త్వరలోనే ఆలయ ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాల్ పూర్తి నిర్వహణానికి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శమ్మంపేట తిరుపతి, సంఘం అధ్యక్షులు దేవులపల్లి దయాకర్, పెద్దలు దేవులపల్లి సత్యనారాయణ, బలరాం, వీరేశం, హనుమాన్ సేవ సమితి సభ్యులు దేవులపల్లి పల్లి శ్రీనాథ్, కంది కొండ మోహన్, కండగట్ల శ్రీరామ్, రాజు, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప సేవ పరపతి సంఘం జమా ఖర్చుల వివరాలు వెల్లడి



**వరంగల్ సిటీ, జనవరి 1(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 42వ డివిజన్ రంగశాయిపేటలోని అయ్యప్ప సేవా పరపతి సంఘం జమా ఖర్చుల వివరాలు అధ్యక్షుడు కొల్లూరి యోగానంద్ స్థానిక జనతా పరపతి సంఘం ఆవరణలో బుధవారం వెల్లడించారు. గత నెల 16న అత్యంత వైభవంగా నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజకు అన్నదానము, నగదు, వస్తురూపేన దాతల ద్వారా వచ్చిన నిధుల గురించి యోగానంద్ వివరించారు. మొత్తం రూపాయలు దాతల ద్వారా 1,05,636 రూపాయలు వచ్చాయని, ఖర్చులు 1,26, 356 రూపాయలు అయినట్లు తెలిపారు. ఇంకా 20,720 రూపాయలు సంఘం నుండి అదనంగా ఖర్చు చేసినట్లు యోగానంద్ పేర్కొన్నారు. పారదర్శకంగా జమా ఖర్చుల వివరాలు వెల్లడించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాపరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరి యోగానంద్, కోశాధికారి అనుమాండ్ల రమేష్, కార్యదర్శి బజ్జూరి వీరేశం, కార్యవర్గ సభ్యులు కత్తి ఎల్లా గౌడ్, పోశాల మల్లికార్జున్, సోమ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌కు సన్మానం



**వరంగల్ సిటీ, జనవరి 1(ప్రజాజ్యోతి):** నగరంలోని రంగశాయిపేట, శంభునిపేట కాలనీల అధ్యక్షుడు కర్నె రవీందర్ ఆధ్వర్యంలో శంభునిపేట హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు గా పనిచేసి పదవీ విరమణ పొందిన సోల శ్రీనివాస్ ను బుధవారం ఘనంగా సన్మానం సన్మానించారు. గణేష్ నగర్ కు చెందిన శ్రీనివాస్ ప్రస్తుతం కాట్రపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందారు. ఈ సందర్భంగా కర్నె రవీందర్ మాట్లాడుతూ శంభునిపేట హై స్కూల్లో 15సం.ల పాటు విద్యా సేవలు అందించి స్కూల్ ని ఆదర్శంగా తీర్చిదిద్దాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వినాయక కాలనీ అధ్యక్షుడు సుభాష్ రావు, టీచర్స్ కాలనీ అధ్యక్షుడు వేల్పుల కొమరయ్య, సాయి నగర్ కాలనీ వాసులు డా.బొమ్మగాని కుమారస్వామి, కన్నె సాంబయ్య, బొల్లబోయిన మల్లికార్జున్, మడూరి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ .ఆర్ .ఆర్. ఫౌండేషన్ వీరాభిమాని శ్రీధర్ జన్మదిన వేడుకలలో పాల్గొన్న ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్.

**రాయపర్తి, జనవరి ,01 ప్రజా జ్యోతి.** రాయపర్తి మండలం జెతురం తండా విద్య నగర్ తండాలో ఎస్ .ఆర్ .ఆర్ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి విరాభిమాని, బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు నేతవత్ శ్రీధర్ జన్మదినం సందర్బంగా బుధవారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినఎస్ .ఆర్ .ఆర్ .ఫౌండేషన్ ప్రతినిధి, ఎస్టీ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ నాయకులు, ఫౌండేషన్ ప్రతినిధులు ఆశ్రఫ్ పాషా, సంకినేని ఎల్లస్వామి, మాజీ ఉప సర్పంచ్ జాటోత్ అనిల్, దేదావత్ ఉపేందర్, కోలా సంపత్, ఎండీ యూసఫ్, గట్టు ప్రవీణ్, నేతవత్ రాజేష్, ప్రవీణ్, నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.



# లక్కమారి కాపులు రాజకీయంగా ఎదగాలి..

* తెలంగాణ రాష్ట్రంలో ఉన్న లక్కమారి కాపు కులస్థులకు వంజరపల్లి గ్రామం ఆదర్శంగా నిలవాలి
* లక్కమారి కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్



**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని వంజరపల్లి గ్రామ లక్కమారికాపు పొదుపు సంఘం 25 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా అధ్యక్షుడు పెంతల రాజు అధ్వర్యంలో రజతోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా లక్కమారి కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోనె శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ..కుల సంఘం 25 సంవత్సరాలుగా ఐక్యతతో ఉంటూ ఎలాంటి భేషజాలకు పోకుండా అందరూ కలిసి లక్కమారి కాపు సంఘంలోని సభ్యులు ఒకరికి ఒకరి సహాయ పడుతూ పొదుపు సంఘాన్ని నడపడం చాలా గొప్ప విషయం అని అన్నారు.రాష్ట్రంలో వేలాది గ్రామాల్లో ఉన్న లక్కమారి కాపు కులస్థులకు వంజరపల్లి గ్రామం ఆదర్శంగా నిలుస్తుందన్నారు.నూతన సంవత్సరం సంధర్భంగా కుటుంబ సభ్యులతో ఈ వేడుకలు జరుపుకోవడం వలన అందరూ తమ తమ బంధువులను కలుసుకున్న అనుభూతిని పొందుతారని అన్నారు.అలాగే రాజకీయంగా కూడా లక్కమారి కాపులు గ్రామాల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికంగా పోటీ చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో లక్కమారికాపు రాష్ట్ర నాయకులు మంద రాజమల్లు, అనుముల నర్సిరెడ్డి,గూడ సుదర్శన్ రెడ్డి,కూస రవీందర్, గోనె రవీందర్,జిల్లా నాయకులు ఎడాకుల మల్లారెడ్డి,కూస రవి,గోనె మల్లారెడ్డి,రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి,మాజీ సర్పంచ్ పెంతల స్రవంతి అనిల్,మాజీ ఉప సర్పంచ్ పెండ్లి చిన్న రాజిరెడ్డి,గ్రామ కమిటీ పాలకవర్గ సభ్యులు,గణకుడు,కుల భాంధవులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు



**రాయపర్తి, జనవరి 1,ప్రజాజ్యోతి.** సంతాపం తెలిపి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యుర్యాలైన మామిడాల యశస్విని రెడ్డి నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ-రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం ఒక ఆర్థిక వేత్తగా ఒక అధ్యాపకుడిగా రిజర్వ్ బ్యాంక్ గవర్నర్గా, రాజ్యసభ సభ్యుడిగా ప్రతిపక్ష నాయకుడిగా ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారు మన్మోహన్ సింగ్. మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావులు మన్మోహన్ సింగ్.విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి తీసుకువచ్చారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు పూడ్చలేనిది.మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటిస్తూ ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ సంతపాన్ని తెలియజేస్తున్న రాయపర్తి మండలం నాయకులు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్యా నాయక్ రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. పాలకుర్తి సోమేశ్వర దేవస్థానం చైర్మన్ శ్రీకృష్ణమాచార్యులవర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిరికొండ కృష్ణా రెడ్డి. మండల సీనియర్ నాయకులు ముఖ్య నాయకులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్

- ఇలాంటి పొరపాట్లకు తావు లేకుండా సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద



**వరంగల్, జనవరి 1(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం సంగెం మండలం పల్లారు గూడ గ్రామంలో,చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా అని అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని,సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆలోచన చేసిండ్లు..ఆచరణలో పెట్టిండ్లు...



- పల్లె ప్రకృతి వనంలో ఔషధమొక్కల పెంపకం...

**మహాముత్తారం, జనవరి 1, ప్రజాజ్యోతి** ఒక ఆలోచన వస్తే దాన్ని ఆచరణలో పెట్టడం అందరితో సాధ్యం కాదు..కేవలం ఆలోచన చెప్తారే కానీ దాన్ని ఆచరించమంటే వెనుకడుగు వేసేవారు ఉంటారు. అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారంలో ప్రకృతి ప్రేమికులు తమ ఆలోచనను ఆచరణలో పెట్టి చూపించారు. గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసింది. అయితే వాటి సంరక్షణ చూసేవారు లేక పోవడంతో ప్రకృతి వనంలో మొక్కలు ఎండిపోయాయి. ఈ క్రమంలో ప్రకృతి ప్రేమికులు గొప్పగా ఆలోచన చేసి ముందు భవిష్యత్ తరాల కోసం ఏకంగా ఔషధ మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలో ప్రకృతి ప్రేమికులు పల్లె ప్రకృతి వనంలో ఔషధ మొక్కల పెంపకం కార్యక్రమం ప్రారంభించారు. 2021లో ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వానికి కేటాయించిన స్థలంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటుచేసి పలు రకాల మొక్కలు నాటారు. అయితే మూడేళ్లుగా మొక్కల సంరక్షణపై సరైన చర్యలు చేపట్టక పోవడంతో మొక్కలు ఎండిపోయాయి. మహాముత్తారం మండలానికి చెందిన ప్రకృతి ప్రేమికుల మిత్ర బృందం గొప్పగా ఆలోచన చేసి పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ప్రకృతి ప్రేమికులకు కొంత మంది దాతలు చేయూతనందించడం ప్రారంభించారు. అలాగే గ్రామస్తులు సైతం సహకారం అందించడంతో ఏకంగా ఔషద మొక్కలను నాటేందుకు శ్రీకారం చుట్టారు. ఈ మేరకు అందరికి ఆరోగ్యాన్నిచ్చే అన్ని రకాల ఔషధ మొక్కల్ని తీసుకొచ్చి పల్లె ప్రకృతి వనంలో నాటారు. మొక్కలు నాటాలి సంరక్షణ బాధ్యతలు చేపట్టాలనే ప్రచారానికే పరిమితం అవుతున్న క్రమంలో ప్రకృతి ప్రేమికుల ఆలోచన అందరిని ఆలోచింప జేస్తుంది. కాగా గ్రామానికి చెందిన బానోతు రాజునాయక్, అజ్మీరా డాకు నాయక్, పెరుమాండ్ల సురేష్, చంద్రగిరి రవి, రంగు శ్రీనివాస్, ఆలోత్ ప్రతాప్ లు మొక్కల సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. ప్రస్తుతం రావి, వేప, ఉసిరి, మారేడు, నేరేడు, జమ్మి, మర్రి, పనస, ఎలక, అల్లనేరేడు, పాల, మోదుగ, మామిడి తో పాటు పూల మొక్కలను నాటారు.

# లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమం విజయవంతం చేయాలి

మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు కొయ్యాడు మల్లేష్ మాదిగ




**రఘునాథపల్లి, జనవరి 1( ప్రజాజ్యోతి)** రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఏ ఎస్ ఆర్ గార్డెన్ లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం మహజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్ మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొని మాట్లాడుతూ మాదిగ జాతి మాదిగ ఉపకులాలకు వర్గీకరణ పలాలు అందే దశ ఉద్యమం కీలక దశకు చేరుకుంది సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునిచ్చిన ఈ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ ఆమలుకు జాప్యం చేస్తుంది. ఇలాంటి పరిస్థితులలో మాదిగలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని అందులో భాగంగానే మహజననేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు ఫిబ్రవరి 7వ తారీకు నా హైదరాబాద్ నడిబొడ్డున లక్ష డప్పుల మరియు వేల గొంతుకల కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబడుతుంది ఈ కార్యక్రమానికి ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ ఇంటి నుండి డప్పుల తోటి హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేయడానికి రావలసిందిగా పిలుపునిచ్చారు. 7 తారీఖు లోపే వర్గీకరణ నామాలు జరిగితే విజయోత్సవ సంబరాలు జరుపుతామని లేని పక్షంలో చావు డప్పు మోగిస్తామని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఇట్టి కార్యక్రమం లో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు కొడితే కుమార్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ, మదన సోషలిస్ట్ పార్టీ జనగామ జిల్లా నాయకులు దర్శనాల రవి మాదిగ,మచ్చ అబ్బాయ్య మాదిగ, మాదిగ విద్యార్థి విభా గం జిల్లా అధ్యక్షులు గంధమాల ఉదయ్ కిరణ్ మాదిగ, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల నాయకులు తాళ్లపల్లి ఎల్లయ్య మాదిగ, శాగ భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మం డల అధికార ప్రతినిధి అరూరి దయాకర్ మాదిగ, మచ్చ లక్ష్మణ్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మిస్తున్న టిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణలో బోర్

* వేయించిన జిల్లా బి.ఆర్.ఎస్ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి.



**రాయపర్తి జనవరి 1 ప్రజాజ్యోతి.** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణలోబోర్ వేయించడం జరిగింది. ఈ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించగా ఫుల్ బోర్ పడిన సందర్బంగా సంతోషం వ్యక్తం చేసిన బి.ఆర్.ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఈ కార్యక్రమం లో బి.అర్.ఏస్. మండల పార్టీ నాయకులు భాషబోయిన సుధాకర్, ఆశ్రఫ్ పాషా, గురునాథము తదితరులు పాల్గొన్నారు.

# రేగొండ తాసిల్దార్ కార్యాలయంలో సర్టిఫికెట్ల జాప్యం

* కుల,నివాసం,ఆదాయం సర్టిఫికెట్లు గత వారం నుండి మంజూరు కాని సర్టిఫికెట్లు
* ప్రభుత్వ హాలిడేస్ అని సర్వర్ ప్రాబ్లం విద్యార్థులకు తప్పని తిప్పలు పట్టించుకోని సంబంధిత అధికారులు




**రేగొండ జనవరి 01 ప్రజాజ్యోతి న్యూస్ :** రేగొండ మండలంలోని గత వారం నుండి కులం, నివాసం, ఆదాయం , మరియు ఇతర సర్టిఫికెట్లు మంజూరు కావడం లేదు ఈ మధ్యనే గురుకులాల ప్రవేశానికి సంబంధించిన నోటిఫికేషన్ రావడం జరిగింది నోటిఫికేషన్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు తప్పనిసరిగా ఆదాయ నివాసాలు, కులం,సర్టిఫికెట్లు తప్పనిసరిగా అవసరం ఉన్నందున విద్యార్థులకు అందడం లేదు మీసేవ సెంటర్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు సరైన సమయంలో అందడం లేదు సమీప తాసిల్దార్ కార్యాలయంలో చెక్ లిస్టులు సమర్పించిన రోజులు గడుస్తున్న సర్టిఫికెట్లు మంజూరు కావడం లేదని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. సర్వర్ ప్రాబ్లం ఉందని మేము ఏమి చేయాలని నిర్లక్ష్య సమాధానము సంబంధిత అధికారులు చెబుతున్నారని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని మండలంలోని విద్యార్థులు కోరుతున్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

* కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్.



**టేకుమట్ల జనవరి 01 ప్రజాజ్యోతిన్యూస్:** యువతచదువుతో పాటు, క్రీడల్లోరాణించాలని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్ యూత్ ఆధ్వర్యంలోసంక్రాంతి సెలవుల్లో నిర్వహించనున్న క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ,సంక్రాతి సెలవు దినాల్లో యువత చెడువ్యసనాలకు అలవాటు పడకుండా,క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు.క్రీడా పోటీల వల్ల ఇతర ప్రాంతాల యువకులతో పరిచయాలు ఏర్పడి స్నేహపూర్వకంగా వ్యవహరించడంతోపాటు,మానసికంగా శారీరకంగా ఎంతో దృఢంగాఉంటారన్నారు. ఈకార్యక్రమంలో క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తోట గట్టయ్య,పోతనవేణి ఐలయ్య,ఉద్దమారి మహేష్,కోయల చిరంజీవి,వంగ నరేష్, నూనేటి రమేష్,నానవేణి రాజు,బొల్లపల్లి శ్రీకాంత్,తోట మహేందర్,సాగర్,కూచనరవీందర్,పెంట రంజిత్,రాజు,పండుగ అనిల్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలి

* వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద
* సర్వేలో లబ్దిదారుల వివరాలు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేసి సర్వే ను వేగవంతం చేయాలి

**సంగెం,(ప్రజాజ్యోతి):** మండలంలోని పల్లార్గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వరంగల్ జిల్లా పాలనాధికారి డాక్టర్ సత్య శారద తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేస్తున్న విధానాన్ని ఆమె పరిశీలించారు.ఇందిరమ్మ యాప్ లో ఏవిధంగా లబ్దిదారుల వివరాలు నమోదు చేస్తున్నారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ సత్య శారదా మాట్లాడుతూ..సర్వేలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్దిదారుల వివరాలు ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని,సర్వే ను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రాం రెడ్డి,తహసిల్దార్ రాజ్ కుమార్, ఎంపీడీవో రవీందర్,గ్రామ కార్యదర్శి అజయ్,సెర్ప్ సిసి బొజ్జ సురేశ్,అధికారులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమారస్వామి,గ్రామపంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ లో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు..

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:**
నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం నల్గొండ పట్టణంలోని సంజయ్ గాంధీ నగర్ లో ఉన్న ప్రెస్ క్లబ్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు



పులిమామిడి మహేందర్ రెడ్డి, గాదే రమేష్, ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారు గుండగోని జయశంకర్ గౌడ్ ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జర్నలిస్టులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల చిరకాల స్వప్నమైన ఇళ్ల స్థలాలు విషయంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం అందే విధంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. నల్గొండ పట్టణంలోని ఐకాన్ హాస్పటల్ సౌజన్యంతో ప్రతి జర్నలిస్టు కుటుంబానికి హెల్త్ కార్డు త్వరలోనే అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కోశాధికారి దండంపెల్లి రవికుమార్, ఉపాధ్యక్షులు అనిరెడ్డి వెంకట్ రెడ్డి, సర్వాది జానయ్య, ప్రెస్ క్లబ్ సభ్యులు రవిశంకర్, యాదగిరి, కత్తుల హరి, వెంకట మధు, సతీష్, రాంప్రసాద్, ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ విజయ్ తదితరులు ఫాల్గున్నారు.

# గోవిందపురం లో కలుషితమైన నీరు తాగి రోగాల బారిన పడుతున్న ప్రజలు

**సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్..**
**చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు**

**అడ్డగూడూర్ జనవరి 1 (ప్రజాజ్యోతి)**
అడ్డగుడూర్ మండలం సిపిఎం కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ గోవిందపురం గ్రామంలో ప్రజలు అవసరాల నిమిత్తం ఉపయోగించే మంచి నీరు పూర్తిగా కలుషితమవుతమై ఆ నీరు దాగి ప్రజలు రోగాల బారిన పడుతున్న ఇబ్బందులకు గురైతున్న పట్టించుకోకుండా చూసి చూడనట్లుగా అధికారులు నిమ్మకు నీరేతినట్టిగా వ్యవహరించడం సరియైన పద్ధతి కాదని అన్నారు అసలు గోవిందపురం గ్రామంలో సమస్య వచ్చింది



అంటే ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితిలో ప్రజలు ఉన్నారని అన్నారు .గ్రామానికి స్పెషల్ ఆఫీసర్ వ్యవస్థ తీసుకొచ్చిన కానీ ఆఫీసర్స్ గ్రామానికి వచ్చినట్టు పరిస్థితి ఎక్కడ కనపడుతా లేదని అన్నారు.గత రెండు రోజులుగా మంచి నీళ్లు రాకపోతే ఎవరు కూడా స్పందించని పరిస్థితిలో లేరని అన్నారు అసలు ఈ గ్రామం ఎవరి ఆధీనంలో నడుస్తుంది అనేటువంటి ఆలోచనలు ప్రజల్లో పునరావృతం అయితున్నాయి తక్షణమే గ్రామ సమస్యలను బహిరంగ చర్చకు పెట్టి సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుపోతామని బుర్రు అనిల్ కుమార్ అన్నారు.

# కోదాడ మండల కార్పెంటర్ యూనియన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు

**కోదాడ టౌన్ ,జనవరి 1( ప్రజా జ్యోతి):**
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని బ్రహ్మంగారి గుడి వెనక బజారులో ఉన్న కోదాడ మండల కార్పెంటర్ యూనియన్ ఆఫీసులో అధ్యక్షులు రేవూరి





సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు నిర్మించారు ముఖ్యఅతిథిగా ఏఐటీసీ జిల్లా నాయకులు మేకల శీను పాల్గొని కేక్ కటింగ్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు వారు మాట్లాడుతూ ప్రతి ఒక కార్పెంటర్ ఐక్యమత్యం కలిసి ఉండాలని ఈ నూతన సంవత్సరంలో మీ చేయబోయే కార్యక్రమంలో విజయవంతం కావాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ అంజయ్య చారి వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా పల్లి శ్రీధర్ చారి ప్రధాన కార్యదర్శి నెల్లూరు భ్రమరాచారి కోశాధికారి నంచల ఉపేంద్ర చారి ఉపాధ్యక్షులు షేక్ అల్లా బిక్షం మరియు ఉపేంద్ర చారి కోమరగిరి సతీష్ చారి పర్వత రామాచారి గజ్జల ఎలమంద చారి బాణాల శ్రీనివాస చారి అనంతరపు గంట చారి మరియు ఈ కార్యక్రమంలో కార్పెంటర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఖదీమ్ జామియా ఇస్లామియా అరేబియా పాఠశాల క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కేటీఆర్

**భువనగిరి,జనవరి 1(ప్రజాజ్యోతి)**
భువనగిరి పట్టణం లోని జలీల్ పూర లో గత నూట ఒక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఖదీమ్ జామియా ఇస్లామియ అరేబియా ఉర్దూ మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం పాఠశాల కు సంబందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి కే టీ ఆ ర్ , ఈ సందర్బంగా భువనగిరి నియోజకవర్గం మైనారిటీ మరియు



ఇతర వర్గాల ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన కేటీఆర్ ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగిందని అన్నారు. క్యాలెండర్ ఆవిష్కరణ లో పాఠశాల కమెటీ అధ్యక్షులు ఇక్బాల్ చౌదరీ,యాదాద్రి భువనగిరి జిల్లా మైనారిటీ నాయకులు ఎండీ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక తెలంగాణ స్వాప్నికుడు మారోజు వీరన్న

## సిపియు ఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న

**తుంగతుర్తి, జనవరి 1, (ప్రజా జ్యోతి):**
భౌగోళిక తెలంగాణ కాదు ప్రజాస్వామిక తెలంగాణ కావాలని దళితబహుజనులను బలమైన సామాజిక, రాజకీయ, నిర్ణయాత్మక రాజ్యాధికార శక్తిగా మార్చడానికి తన శక్తినంతా ధారబోసిన వ్యక్తి కామ్రేడ్ మారోజు వీరన్న అని సిపియుఎస్ఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న అన్నారు. కామ్రేడ్ మారోజు వీరన్న 63 వ జయంతి సందర్భంగా బుధవారం కరివిరాల కొత్తగూడెం గ్రామంలో పార్టీ జిల్లా కార్యదర్శి మట్టపల్లి లింగయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ధైద వెంకన్న హాజరై వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ వెంకన్న మాట్లాడుతూ...తెలంగాణ మహాసభ ద్వారా దళితులను,బీసీలను, ఆదివాసీలను, మహిళలను, మైనార్టీలను ఐక్య పోరాటాల్లోకి తీసుకరావాలని సిద్ధాంతీకరించి హక్కుల సంఘాలను ఏర్పాటు చేసి మరీ పోరాటఉద్యమాలలో, మండల్ ఉద్యమాలలో కీలక



సంఘ సేవకు ఊపిరిపోశారన్నారు. ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం, దళిత ఉద్యమం, రిజర్వేషన్ పాత్ర పోషించారని వ్యతిరేకించిన మండల్ పేర్కొన్నారు. రిజర్వేషన్లను శక్తులకు వ్యతిరేకంగా అణగారిన కులాలను సమీకరించేందుకు విద్యార్థి ఉద్యమ నేతగా తన వంతు కృషి చేసిన మహనీయుడు కామ్రేడ్ వీరన్న అన్నారు. సూర్యాపేట పట్టణంలో వేలాది మందితో తెలంగాణ రాష్ట్ర సదస్సు నిర్వహించి, ప్రత్యేక రాష్ట్ర సాధన మలిదశ ఉద్యమానికి విత్తానాలు చల్లారని అన్నారు.
మారోజు వీరన్న నమ్మిన మట్టి మనుషులు కాలు కలిపి జెండా పట్టిన ప్రతిరోజు.. మారోజు జయంతేనని అన్నారు. మారోజు వీరన్న జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా వీరన్న అభిమానులు విద్యార్థులు మేధావులు కవులు కళాకారులు ఘనంగా జరుపుకోవాలని కోరుకుంటూ.. మా వాడలో మా రాజ్యం లక్ష్యసాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మట్టపల్లి యాదయ్య, కార్యకర్తలు, వీరన్న సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తాం

## డాక్టర్ కోడి శ్రీనివాస్, అరుణ దంపతులు..

**చండూరు జనవరి 1( ప్రజా జ్యోతి)**
చండూరులో రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 22 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర



సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాస్ దంపతులు 2024వ సంవత్సరం జనవరి నెల ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం బుధవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు పదమూడవ నెల నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, అరుణ దంపతులు నిరుపేదల సమక్షంలో కేకును కట్ చేసి వారికి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా జీవితం ఉన్నంతవరకు గాంధీజీ ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు ఉచిత నిత్యావసర సరుకుల పంపిణీ తో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ, సమాజంలో ఆదర్శవంతంగా జీవిస్తామని, నిత్యావసర సరుకులు అందుకుంటున్న పేదలు మీరిచ్చే సరుకులు నెల రోజులు సరిపోతున్నాయని, ఆ సరుకులతో వంటలు చేసుకుని తింటూ, ఆరోగ్యంగా జీవిస్తున్నామని ఆనందభాష్పాలతో తెలియజేస్తున్నారని, నిరుపేదల కండ్లల్లో ఆనందాన్ని చూడడమే గాంధీజీ ఫౌండేషన్ లక్ష్యమని అన్నారు. గాంధీజీ ఫౌండేషన్ పేదల పక్షపాతి అని, ప్రాణం ఉన్నంతవరకు నిరుపేదలకు సేవ చేస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ స్కూల్ ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, వెంకటేశ్వర్లు, రమేష్, బోడ యాదయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్,గోపి తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్ జన్మదిన వేడుకలు

**నార్కట్ పల్లి జనవరి 1( ప్రజా జ్యోతి)**
నార్కట్ మండలం ఎనుగులదొరి గ్రామానికి చెందిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ పులిజాల రవికుమార్ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ మండల పార్టీ



అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె నరేందర్ రెడ్డి, నంద్యాల మధుసూదన్ రెడ్డి, ఎల్లెందుల కిట్టు, మేడి శ్రీనివాస్, అయితే గొని స్వామి, మాధగోని గోపాల్, యువజన కాంగ్రెస్ నాయకులు దండు బన్నీ, శ్రీకాంత్, గణేష్, లక్ష్మణ్, ఎన్ ఎస్ యు ఐ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**హుజూర్ నగర్, జనవరి 01 (ప్రజా జ్యోతి):**
పట్టణ దివ్యాంగుల సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ను, రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా బుధవారం వారి నివాసంలో ఆవిష్కరించారు. దివ్యాంగుల గౌరవ సలహాదారులు ఆకుల రాము, మంత్రి ఉత్తమ్ ను ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద పంపిణీకి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన శారీరక దివ్యాంగులందరికీ కింది భాగంలో ఇల్లు ఇవ్వాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మన్యం వీరాంజనేయులు, కార్యదర్శి ఎస్.కె ఖాదర్, గౌరవ అధ్యక్షులు పొనుగుపాటి లక్ష్మణరావు, కాలం శ్రీనివాస్, సభ్యులు రూపా రాణి, అసోదు శ్రీనివాస్, ములకలపల్లి శ్రీను, చేజర్ల వెంకటేశ్వర్లు, వల్లెపు రామకృష్ణ, చింతిరాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## 2025 నూతన సంవత్సరం వేడుకల్లో పాల్గొన్న కాలనీ వాసులు

**చిట్యాల జనవరి 01 ప్రజా జ్యోతి:**
నూతన సంవత్సరం సందర్భంగా చిట్యాల లోని కెనరా బ్యాంక్ వెనుక



ప్రియా నగర్ లో మంగళవారం అర్ధరాత్రి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు మహిళలు చిన్నారులు ఆటపాటలు నృత్యాలు అలరించాయి. 2024 కి వీడ్కోలు పలుకుతూ నూతన సంవత్సరం 2025 స్వాగతం పలుకుతూ అర్ధరాత్రి వేడుకలు నిర్వహించారు. కాలనీలోని వారు కేకును కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న వారు ఒకరికొకరు నూతన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇంటిముందు రంగవల్లులను అందంగా వేశారు. కార్యక్రమంలో రేగొండ చక్రమ్మ, పంగ ఇంద్రకళ, ఎన్. పద్మ, ముద్దగోని లలిత, చంద్రగిరి సుగుణ, కమల, అనూష, లావణ్య, నవ్య, స్వాతి, ప్రత్యూష, చిన్నారులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సమాజ ప్రభావిత కర్తలు న్యాయవాదులు

-రాష్ట్రం కొరకు న్యాయవాదుల పోరాటం చరిత్రాత్మకమైనదని
-న్యాయస్థానాల భవన సముదాయాల నిర్మాణం కొరకు 2.35 కుంటల
-నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులు కేటాయింపు
-రేషన్ కార్డుదారులందరికీ నెలకు ఆరు కేజీల సన్నబియ్యం
-రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్ నగర్ జనవరి 01 (ప్రజా జ్యోతి)**
సమాజాన్ని ప్రభావితం చేసే సత్తా న్యాయవాదులకు మాత్రమే ఉన్నదని చరిత్రలో మరువలేని ఘట్టమన్నారు. ఇకనుండి రేషన్ బియ్యం పక్కదారి పట్టే అవకాశం లేదనీ, ప్రతి ఒక్కరూ రేషన్ బియ్యాన్ని వాడుకోనున్నట్లు



స్వతంత్ర భారతావని కొరకు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు న్యాయవాదులు చేసిన పోరాటం చరిత్రాత్మకమైనదని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువా, పూలమాలలు, బోకేలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా న్యాయస్థానాల భవన సముదాయాల నిర్మాణం కొరకు ఇప్పటికే రెండు ఎకరాల 35 కుంటల ప్రభుత్వ భూమిని రామస్వామి గట్టు వద్ద న్యాయవాదుల అభ్యర్థన మేరకు కేటాయించామనీ, వారి అధ్యక్షులు సాముల రాంరెడ్డి అభ్యర్థన మేరకు త్వరలో మరొక ఎకరం స్థలాన్ని కూడా కేటాయించబోతున్నామని ఆయన తెలిపారు. హుజూర్ నగర్ నియోజకవర్గ అభివృద్ధి కొరకు పెద్ద మొత్తంలో నిధులను ఇప్పటికే కేటాయించామని ఆ నిధులతో రోడ్లు, సాగునీరు, తాగునీరు, విద్యాసంస్థల తదితర అభివృద్ధి కొరకు వినియోగిస్తున్నామన్నారు. త్వరలో రేషన్ కార్డుదారులందరికి ఒక్కొక్కరికి నెలకు ఆరు కేజీల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఇది రాజకీయ ఆయన వివరించారు. నీటి వనరులు ఎక్కడైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే ఆ నీటిని వినియోగించి బీడు భూములను సాగుభూములుగా మార్చడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన హామీ ఇచ్చారు. తన అభ్యున్నతి కొరకు, గెలుపు కొరకు తన వెన్నంటి ఉన్న న్యాయవాదులు, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ వారికి కృతజ్ఞుడిగా ఉంటానన్నారు. ధాన్యం సన్న రకాలకు ఇప్పటికే 500 రూపాయలు బోనస్ ను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందనీ, ఒక్క గింజ కూడా వృధా కాకుండా ధాన్యం మొత్తం కొనుగోలు చేశామని తెలిపారు. హుజూర్ నగర్ తో పాటుగా రాష్ట్ర హైకోర్టు నూతన భవన సముదాయాలను నిర్మించ తలపెట్టామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్య, ఏ జి.పి.లు శ్రీనివాసుల రేణుకాదేవి, బానోతు సురేష్ కుమార్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ బొబ్బ కోటిరెడ్డి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, నారపరాజు శ్రీనివాసరావు, నట్టే సత్యనారాయణ, ఎం.ఎస్. రాఘవరావు, ప్రదీప్తి, దీపిక, మీసాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య

**కోదాడ టౌన్ ,జనవరి 1( ప్రజా జ్యోతి):**
పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకి అంతర్జాతీయ స్థాయిలో విద్యను అందించటం ప్రజా



ప్రభుత్వం లక్ష్యం అని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం కోదాడ లోని ముస్లిం మైనార్టీ బాలికల పాఠశాలను కోదాడ శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి, రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో వాస్తవ పరిస్థితులు తెలుసుకునేందుకు ఇక్కడికి రావటం జరిగిందని సమాజం లో విద్య ద్వారానే గుర్తింపు వస్తుంది కాబట్టి మా ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక శ్రద్ధ పెట్టినాము అని ప్రతి నియోజకవర్గం లో 200-300 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ స్థాయి లో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని, స్కిల్ యూనివర్సిటీ తో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్ర అక్షరాస్యత 100 శాతానికి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.మా ప్రభుత్వం లో సాంఘీక న్యాయం చేకూర్చేందుకు అన్ని వర్గాలకు లబ్ది చేకూర్చుతున్నామని తెలిపారు.
ఈ నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందని, గత రాత్రి హుజూర్ నగర్ ఎస్ సి సంక్షేమ బాలుర పాఠశాల విద్యార్థులతో భోజనం చేసానని, ఉదయం హుజూర్ నగర్ సబ్ జైలు ఖైదీలను కలిసి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నానన్ని అలాగే మధ్యాహ్నం మైనారిటీ బాలికల పాఠశాలకి వచ్చి విద్యార్థులతో ముఖాముఖీ అవుతు భోజనం చేయటం చాలా ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. రాష్టంలోని ఎస్ సి, ఎస్టీ,బిసి, మైనార్టీ లకి చెందిన 6 లక్షల మంది విద్యార్థుల సంక్షేమం కొరకు వారిలో విద్య ప్రమాణాలు, పోషకాలు పెంచేందుకు ప్రభుత్వం పై 600 కోట్ల భారం పడిన 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని తెలిపారు.రేపటి దేశ భవిష్యత్ నేటి విద్యార్థులపైననే ఆధారపడి ఉంటుంది కాబట్టి వారికి నాణ్యమైన విద్య అందించి తెలంగాణ విద్యార్థులకి ప్రపంచంలో గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి లబ్ది చేకూర్చేలా త్వరలో అందరికి సన్న బియ్యం అందించేందుకు కృషి చేస్తున్నామని, పాఠశాలలకి పౌర సరఫరాల శాఖ ద్వారా సప్లై చేసిన బియ్యం నాణ్యత బాగుందని తెలిపారు.గుడిబండ కి చెందిన పదవ తరగతి విద్యార్థిని ఆయేష సిద్దిక మాట్లాడుతూ ఈ పాఠశాలలో నేను ఐదవ తరగతి లో చేరినానని అప్పుడు ఉన్న చదువు,ఆహారం లో నాణ్యత కంటే ఇప్పుడు చాలా బాగుందని, ఉపాధ్యాయులు మా మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివిస్తున్నారని తెలిపారు.
అలాగె పదవ తరగతి కి చెందిన విద్యార్థిని మైతిన్ మాట్లాడుతూ డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన భోజనం అందించటంతో మాకు ఆరోగ్యం బాగుండి మంచిగా చదువుకుంటున్నాం అని మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు మంత్రి కి ధన్యవాదములు తెలిపారు.రాత్రి పాఠశాల లోకి దోమలు రాకుండా మెస్ డోర్లు, ఐ ఐ టి, నీట్ లాంటి పరీక్షలకి సిద్ధం అయ్యేందుకు పుస్తకాలు, మినరల్ వాటర్ కొరకు ఆర్వో ప్లాంట్, డిజిటల్ క్లాస్ లకి ప్రొజెక్టర్ కావాలని విద్యార్థులు, ఉపాధ్యాయులు మంత్రి దృష్టి తీసుకొని రాగా మెస్ డోర్లకి 2 లక్షలు, ఆర్వో ప్లాంట్ కి 2 లక్షలు, ఐ ఐ టి నీట్ పరీక్షలకి బుక్స్,ప్రొజెక్టర్ మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.తదుపరి కోదాడ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి మాట్లాడుతూ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పాఠశాలలో విద్యార్థులు



ఐదవ తరగతి నుండి ఇంటర్ వరకు అందరు ఇంగ్లీష్ లో మాట్లాడటం చాలా సంతోషం అని అలాగే టీచర్స్ కూడా రాత్రి 9 వరకు ఉండి ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవటం చాలా అభినందనీయం అని ఇంటర్, పదవ తరగతి లలో నూరు ఉత్తీర్ణత సాధించాలని అన్నారు.తదుపరి రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి నూతన సంవత్సరం విద్యార్థులతో జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.ఈ పాఠశాలని ఇంటర్ నుండి డిగ్రీ వరకు అప్ గ్రేడ్ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ సూర్యనారాయణ, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్ రెడ్డి,తహసీల్దార్ వాజీద్, ఎం ఈ ఓ సలీం షరీప్, ప్రిన్సిపల్ మాధురి శర్మ, ఆర్ ఐ రాజేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్ళీ సమగ్ర శిక్ష...?

-- శిక్ష ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా..!
-- లక్ష్మీ ప్రసన్న

**రామారెడ్డి జనవరి 01(ప్రజా జ్యోతి)** గత నెల రోజులుగా తెలంగాణలో సమగ్ర శిక్ష అభియాన్ పథకంలో కాంట్రాక్ట్ ఉద్యోగులుగా పని చేస్తున్న సుమారు 19350 మంది తరుపున సమ్మెను కొనసాగిస్తున్నారు. ఇది మొదటిసారి కాదు.

**ప్రభుత్వాలు మారుతున్నా...!**

తమ తలరాత మారదు అన్నచందంగా అభద్రతలోనే ఉంటున్నారు. వీరందరూ రాష్ట్ర విద్యా శాఖలోనే పని చేస్తున్నారు. కానీ విద్యా శాఖలో విలీనం కాలేదు. విద్యాశాఖ అంటేనే - అపరిష్కృత సమస్యలు ఎక్కువగా ఉంటాయి. సనుస్యల పరిష్కారంలో సాంకేతికమైన, న్యాయపర మైన చిక్కులుండ వచ్చేమో? గాని చిత్తశుద్ధి ముఖ్యం. సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయక పోవడం వల్లనే ప్రతి ఏటా వీరిని టర్మినేట్ చేస్తూ,రీ ఎంగేజ్ చేయడం వారి అభద్రతా భావానికి సంకేతం.

**సమగ్ర శిక్ష పథకంలో నిధులు..!**

వారి జీత భత్యాలు కేంద్రం 60 శాతం మంజూరు చేస్తోంది కాని రాష్ట్ర ప్రభువ్వం తన వాటా 40 శాతం విస్మరించడం వల్ల పదిహేడేళ్ళు నుంచి ఆ సమస్యకు పరిష్కారం లేదు. సగటు జీవనం, అధిక ధరలు పెరుగుతుండటంతో నెలకు ఇరవై వేల జీతంతో వారి కుటుంబం ఎలా గడుస్తుందో ఒక సారి ఆలోచించాలి! అదే రెగ్యులర్ ఉద్యోగులకు ఐదేండ్లకు పి.ఆర్.సి. ఇస్తున్నారు కాని వీరికి కనీసం ఫిక్స్ పే (ఎం.టి.ఎస్.) ఇవ్వడం లేదు. సమాన పనికి సమాన వేతనం సూత్రం విస్మరించినా సగటు జీవన ప్రమాణమును పరిగణనలోకి తీసుకోవాలి. రెండు దశాబ్దాలు గడుస్తున్నందున వారిని క్రమబద్ధీకరించాలి. లేదంటే వారు చాలి చాలని వేతన జీవులుగా, సమగ్ర శిక్షకులుగా మారతారు.



**ఇంకా రాష్ట్రంలోని 479..!**

కస్తూరిభా గాంధీ విద్యాలయాల్లో సుమారు పది వేల మంది బోధన, బోధనేతర సిబ్బంది పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో ముఖ్యంగా ఏ ఎన్ ఎమ్, వాచ్ ఉమెన్స్, వర్కర్స్ 24 గంటలు పనిచేస్తున్నప్పటికీ వీరికి సైతం పది వేలకు మించి జీతం రావట్లేదు. మహిళా ఉద్యోగినులకు క్యాజువల్ లీవ్స్ గాని, ప్రసూతి సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్ కూడా అసమగ్రంగానే ఉన్నాయి. ప్రతి ఉద్యోగికి ఇన్సూరెన్సు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వారికీ కల్పించాలి. పంజాబ్, మణిపూర్, త్రిపుర, హిమాచల్ ప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో సమగ్ర శిక్ష ఉద్యోగులను అక్కడి ప్రభుత్వాలు క్రమ బద్దీకరించాయి. చిరకాలంగా తెలంగాణ ఉద్యోగులు ఎదురుచూస్తున్న తమ ఆశలను కొత్త ఏడాదిలోనైనా ప్రభుత్వం నెరవేరుస్తుందని కోరుతున్నారు.

## రెంజల్ మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**రెంజల్ జనవరి 01(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని బుధవారం రోజున నూతన సంవత్సరం సందర్భంగా మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మెడికల్ యూనియన్ అధ్యక్షులు నల్ల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి బీర్కూర్ సుధాకర్, మరియు మోర సాయిలు, రెంజల్ మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి షేక్ ఏజాస్ హైమద్, ఉపాధ్యక్షులు అనంత ప్రవీణ్ గౌడ్, మరియు మండల యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్



**నాగిరెడ్డిపేట్,జనవరి01(ప్రజాజ్యోతి):** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు నాగిరెడ్డిపేట్ మాజీ సర్పంచ్ విఠల్ రెడ్డి,యువ నాయకుడు కిషన్ రెడ్డి హైదరాబాద్ లోని తన నివాసంలో పుష్ప గుచ్చం ఇచ్చి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.నాగిరెడ్డిపేట్ మండలంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా 2025 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని ప్రతి ఇంట నూతన సంవత్సరంలో సుఖ శాంతులు వెల్లివిరియాలని సంపద సంవృద్ధి కలవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారని వారు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ సంవత్సర కాలంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా కృషి చేయాలన్నారు.

## మద్యం మత్తులో చెరువులో దూకి యువకుడు మృతి



**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)** మద్యం మత్తులో చెరువులో దూకి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం,మండల కేంద్రానికి చెందిన పొట్టి గారి శివప్రసాద్(28) 31 డిసెంబర్ ను స్నేహితులతో కలిసి దావత్ నిర్వహించుకుని, అధికంగా మద్యం సేవించి, మద్యం మత్తులో ఒంటి పై మంచి నూనె పోసుకొని, స్నానం చేయడానికి గ్రామ పరిధిలోని పటేల్ చెరువులో వెళ్లి , చెరువు మధ్యలోకి వెళ్లి రాకపోవడంతో, తమ్ముడు జగదీశ్వర్ చెరువులోకి వెళ్లి అన్నను తీసుకువచ్చి, అపస్మారక స్థితిలో ఉన్న శివప్రసాద్ ను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే శివప్రసాద్ మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఇరు గ్రామాలలో ఈసన్నపల్లి, రామారెడ్డి, లో కొలువై ఉన్న దక్షిణ కాశీగా పిలువబడుతూ భక్తులకు కొలిచిన వారికి కొంగు బంగారం గా మహా పుణ్యక్షేత్రం శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని అధిక సంఖ్యలో భక్తులు స్వామివారికి సేవకు పాత్రులు అవడం వలన ఆలయ సిబ్బంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్వామి వారిని అలంకరించి ప్రత్యేక పూజలను జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పిఏసిఏస్ నూతన క్యాలండర్ ఆవిష్కరణ



చైర్మన్ మర్రి సదాశివరెడ్డి

**రామారెడ్డి జనవరి 1 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి రామారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యొక్క క్యాలెండర్ ను ఎల్లారెడ్డి నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ రావు చేతుల మీదుగా అడ్లూరు ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి, సి డి సి చైర్మన్ మహమ్మద్ ఇర్షాదుద్దిన్, సొసైటీ వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, డైరెక్టర్ లక్ష్మి గౌడ్, బత్తుల రాములు, బక్కన్న గారి భాస్కర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బికనూర్ టోల్గేట్ వద్ద ఆర్టీవో ఆధ్వర్యంలో అవగాహన...



**కామారెడ్డి బ్యూరో, జనవరి 1 (ప్రజాజ్యోతి):** రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు అధికారులు అవగాహన కల్పించారు. బుధవారం భిక్కనూరు టోల్ ప్లాజా వద్ద జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ, సీట్ బెల్ట్ ధరించడంపై పలు సూచనలు చేశారు. వాహనదారులకు పూలు అందజేస్తూ ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




బొక్కల, చైతన్య రెడ్డి, ఏఎస్పీ గా బుధవారం కామారెడ్డి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. కామారెడ్డి బ్యూరో, జనవరి1(ప్రజాజ్యోతి)

## డిసెంబరు 31న, 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, 66 వాహనాలు సీజ్

ఎస్పి సింధు శర్మ



**కామారెడ్డి బ్యూరో, జనవరి 1 (ప్రజాజ్యోతి);** డిసెంబర్ 31న జిల్లా వ్యాప్తంగా 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి 66 వాహనాలు సీజ్ చేసినట్లు ఎస్పీ సింధు శర్మ తెలిపారు. నూతన సంవత్సర సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసులు డిసెంబర్ 31 సందర్భంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా కామారెడ్డి వ్యాప్తంగా 110 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు 66 వెహికల్స్ సీజ్ చేసామన్నారు. కామారెడ్డి సబ్ డివిజన్లో 60, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశామని అన్నారు. ఎల్లారెడ్డి సబ్ డివిజన్లో 28 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, బాన్సువాడ సబ్ డివిజన్లో 22 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదుచేసి,కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 66 వెహికిల్స్ సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎవరు మద్యం త్రాగి వాహనాలు నడపరాదని, రహదారి భద్రతా నియమ నిబంధనలను పాటించి, ఈ సంవత్సరం రోడ్డు ప్రమాదాలు, మరణాలు తగ్గే విధంగా పోలీసు శాఖ తీసుకునే చర్యలలో ప్రజలు సహాయ సహకారాలు అందించాలని జిల్లా ప్రజలను కోరారు.

## రాములోరి దర్శనంకు పాదయాత్రకు బయలుదేరిన భక్తులు

**నాగిరెడ్డిపేట్, జనవరి 01(ప్రజాజ్యోతి)** ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీరామ భక్తులు కాలినడకన భద్రాచలం వరకు పాదయాత్ర చేస్తున్న మండల కేంద్రంలో దర్శనం ఇచ్చారు. సంగారెడ్డి జిల్లా దెగుల్ వాడి గ్రామానికి చెందిన శ్రీరామ భక్తులు శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో 12 మందిలో భక్త బృందం డిసెంబర్ 31న పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు నాగిరెడ్డిపేట మండలంలో పాదయాత్ర చేసుకుంటూ వెళ్తుండగా ప్రజా జ్యోతి పత్రిక వారిని పలకరించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 31న గ్రామం నుంచి పాదయాత్రతో బయలుదేరి ఈనెల 10వ తేదీన వరకు 450 కీమీ దూరంలో ఉన్న భద్రాచలం చేరుకొని వైకుంఠ ఏకాదశికి జరిగే శ్రీరామ ఉత్సవాల్లో పాల్గొంటామని శ్రీ సీతారామచంద్రుడి దర్శనం చేసుకుంటామని ఇంకా తమ్ముడు సంవత్సరాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ పాదయాత్ర చేయడం వలన రాముడు భాగ్యం వలన గ్రామం కామ సుభిక్షంగా ఉన్నామని వారు తెలిపారు.



# సవాళ్లతో కూడిన సరికొత్త సంవత్సరం 2025 !

ఆర్.రామ్మూర్తి ముదిరాజ్

**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)** డిసెంబర్ చివరివారం వచ్చిందంటే చాలు నగరాలు,పట్టణాలలో హోటల్స్,రెస్టారెంట్లు,పబ్బులు వేడుకలకోసం సర్వం సిద్ధంచేసుకునే పనిలో నిమగ్నమైపోతుంటాయి.యువత అంతా ప్రణాళికలు రచించుకునే పనిలో మునిగిపోతారు.ప్రస్తుత సమాజంలో బాదేసిన,సంతోషంవేసిన పార్టీలు చేసుకోవడం సర్వసాధారణమైపోయింది.ఎప్పుడోఒకసారి పండుగలకు,పబ్బాలకు జరుపుకునేటటు వంటి వేడుకలు కాస్త నిత్యజీవితంలో భాగమై ఏదో ఒక సాకుతో ప్రతిరోజు జరుపుకునే స్థితిలోకి వెళ్ళాము.అందులో భాగంగానే వేడుకలను జరుపుకునే కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి భారీపెట్టుబడులు పెడుతూ వ్యాపారం చేయడం ఒక్కేత్తైతే,దేశంలో,రాష్ట్రంలో మద్యం అమ్మకాలలో ప్రభుత్వం తెలుపుతున్న లెక్కలు సైతం ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

ఇక్కడ ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే మనదేశ సంస్కృతి,ఆచారాలకు విరుద్ధంగా పాశ్చాత్యీకరణ ఏమేరలో వ్యాప్తిచెందుతుందో అర్థంకాక మానదు.

ఏదిఏమైనప్పటికీ ప్రస్తుత పరిణామాల దృష్ట్యా రాష్ట్రంలో భిన్నమైన వాతావరణం నెలకొంది.

తెలంగాణ ఒక ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించి,ఒక దశాబ్దకాల పాలనతర్వాత ఈ నూతన సంవత్సరానికి రెండుమూడు మాసాలముందు జరిగిన పరిణామాలు ఎన్నో సవాళ్లతో ముడిపడి ఎట్టకేలకు చివరికి నూతన ప్రభుత్వం ఏర్పడి,కొత్త సంవత్సరానికి స్వాగతం పలికిందని చెప్పవచ్చు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి,సంక్షేమం పేరుతో ఎన్నో పథకాలను రూపొందించి క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజల మన్ననలు పొందిన ప్పటికీ,క్రమంగా విద్య,ఉపాధి,ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా చివరికి వారు వివిధ స్థాయిలలో ఎన్నికలకుముందు ఓటర్లను ఆకర్షించడానికి మాత్రమే పథకాలనురూపొందిస్తున్నట్లుగా తేటతెల్లం కావడం,

చట్ట సభలలో ప్రతిపక్షం లేకుండా చేయడానికి ప్రయత్నించడం,ప్రశ్నించే గొంతులను ఉక్కుపాదంతో అణిచివేయడం, నిరసన తెలపడానికి ఉన్నటువంటి ధర్నా చౌక్ నుమూసివేయడం, కవులు,కళాకారుల గొంతుల నుమూగబోయించడం, నిరుద్యోగితకు సరైన ఉద్యోగకల్పన చేయకుండా, వేసినటువంటి అరకొర కొలువుల ప్రశ్నాపత్రాలు లీకేజీ వ్యవహారం బయటకి వచ్చి పరీక్షలన్నీ వాయిదాపడుతూ రావడం,తెలంగాణ బడ్జెట్ ను ప్రణాళికాయుతంగా కాకుండా తన ఇష్టానుసారంగా ఖర్చుపెట్టడం లాంటి విషయాలు గత ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకతను పెంచుకోవడానికి నాంది పలికాయని చెప్పవచ్చు. వీటన్నింటినీ ఆసరాగా తీసుకున్న తెలంగాణ బిజెపి పార్టీ గత సంవత్సరం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుతూ, గత ప్రభుత్వానికి సరైన ప్రతిపక్షం మేమేనంటూ రుజువుచేస్తూ బండి సంజయ్ నాయకత్వంలో ప్రజల్లోకి దూసుకెళ్లిన బిజెపిపార్టీ వారి అంతర్గత వ్యవహారాల వల్ల ఒక్కసారిగా చెతికిల పడిపోయిందని చెప్పవచ్చు.



ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందు కేవలం మూడుమాసాలలోనే గత ప్రభుత్వ వ్యతిరేకు లందరిని కూడగట్టుకోవడంలో విజయవంతం అయిందని చెప్పవచ్చు. రాహుల్ గాంధీ చేసిన భారత జోడో యాత్ర, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చేసినటువంటి పాదయాత్రలు విజయానికి కొంత దోహదపడగా, నిరుద్యోగులు,కవులు కళాకారులు, రచయితలు, ప్రజాసం ఘాలు,పలు రాజకీయపార్టీల మద్దతు తీసుకొని ప్రభుత్వం పై వ్యతిరేకతను క్షేత్రస్థాయిలో తీసుకుపోవడం ఒక్కేత్తైతే,

**కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు**

1.మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి నెల మహిళలకు 2500 రూపాయలు ఆర్థికసహాయం అందించడం,500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం.

2.రైతు భరోసా పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా ఎకరానికి 15000 రూపాయలు పెట్టుబడి సహాయ అందించడం, వ్యవసాయ కూలీలకు ప్రతిఏటా 12000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం.

3.ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇల్లులేనివారికి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఆర్థికసహాయం చేయడం,అమర వీరులు మరియు ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇవ్వడం.

4.గృహజ్యోతి పథకం ద్వారా ప్రతి పేదకుటుంబానికి ప్రతినెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్తును అందించడం.

5.చేయూత పథకం ద్వారా వృద్ధాప్య,గీత కార్మికులు, డయాలసిస్ బాధితులు,బీడీ కార్మికుల జీవన భృతి,ఒంటరి మహిళ జీవనభృతి,వితంతు, చేనేత కార్మికులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులు,ఫైలేరియా బాధితులు, బీడీ టేకేదారు జీవనభృతి కింద నెలకు 4000 రూపాయలు మరియు దివ్యాంగులకు 6000 రూపాయల పింఛన్ ఇవ్వడం.

6.యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు లాంటి పథకాలు మరియు మరెన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అధికారాన్ని అందించాయని చెప్పవచ్చు. అధికారం చేపట్టాక జరిగిన అసెంబ్లీ సమావేశాలలో గత ప్రభుత్వం వివిధ శాఖలలో ఖర్చుపెట్టిన బడ్జెట్ ను శ్వేత పత్రాలద్వారా విడుదలచేసి యావత్తు రాష్ట్రప్రజలందరి ముందు పెట్టడం జరిగింది. ఇదిలా ఉంటే లోటు బడ్జెట్ తో కొన సాగుతున్న తరుణంలో 100 రోజులలోపే ఈ ఆరు గ్యారెంటీలను అమలు పరుస్తామని చెప్పడం ఎన్నోసవాళ్లతో కూడుకొని ఉన్నదని చెప్పడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు.

ఎన్నో ఆశలతో ఎదురు చూస్తున్నా యావత్తు ప్రజానీకం తమ కలలను సాకారం చేసుకునేందుకు ప్రస్తుత ప్రభుత్వంపై ఆధారపడి ఉన్నారు. ప్రత్యేకంగా నిరుద్యోగిత యువత గత దశాబ్దానికి పైబడి వివిధ పోటీపరీక్షలకు సన్నద్ధమవుతూ,ఎంతో మానసిక,శారీరక,ఆర్థిక వేదనకు గురవుతూ ఈ నూతన సంవత్సరంలో తమ అదృష్టాన్ని, పరీక్షించుకోబోతున్నారు. రాష్ట్రంలో భిన్నవర్గాల ప్రజలు వివిధరంగాలలో వారు తమ భవిష్యత్తును ఊహించుకుంటూ వేచి చూస్తున్నారనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు. ఏది ఏమైనా ప్రభుత్వం రాజకీయాలు చేయకుండా ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలను నీరుగాడ్చకుండా, ప్రజాభివృద్ధిని కాంక్షిస్తూ, పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను రూపొందిస్తూ, ప్రణాళికయుతంగా, నిష్పక్షపాతంగా అమలుపరుస్తూ, నిజమైన ప్రజాపాలన చేయడానికే ప్రజాప్రభుత్వం ఏర్పడిందనే భావనను ప్రజల్లో కల్పిస్తూ,ప్రజలందరి ఆశలు, ఆశయాలసాధనకు దోహదపడుతూ పాలన కొనసాగించాల్సిన అవసరం ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎంతైనా ఉన్నది.గతసంవత్సరంలోని విజయాలను,పరాజయాలను విశ్లేషించుకుని తగినవిధంగా మార్పులు,చేర్పులు చేసుకుంటూ నూతన సంవత్సరంలోకి నూతనంగా సరికొత్త లక్ష్యాలను ఏర్పరుచుకుని,వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలించి,వాటి అమలుకు ప్రణాళిక రూపొందించుకొని విజయంవైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనాఉంది.ఏదిఏమైనప్పటికీ 2024 సంవత్సరం యావత్ ప్రజానీకానికి జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చి,మంచిమేలు జరగాలని,అనుకున్న లక్ష్యాలు నెరవేరాలని,ప్రతిఒక్కరికి సుఖసంతోషాలు ఇవ్వాలని కోరుకుందాం.మీ కోసం నా చిరు కానుక..!

నూ -రు
త -రాలు
న -వ్వుతూ సిరి
సం - పదలతో
వ - ర్థిల్లుతూ,విజయో
త్స -వాలతో వి
ర - జిల్లుతూ
శు - భాలతో ఎలాంటి
భా - దలు లేకుండా
కాం -క్షలతో ఏ క
క్ష - లు రాకుండా జీవితా
లు - గడపాలని కోరుకుంటూ.

# ఈవోల భర్తీ ఇంకెప్పుడు..?

*** అంతా ఇన్చార్జిలే కిందిస్థాయి ఉద్యోగులదే హవా ప్రమోషన్ల కోసం పడిగాపులు**

**జహీరాబాద్,జనవరి 01( ప్రజా జ్యోతి న్యూస్)** ఝురాసంగం విశిష్టమైన భారతీయ సంస్కృతికి, అపురూపమైన శిల్పకలకు, అబ్బురపరిచే వారసత్వ సంపదకు నిలయాలు దేవాలయాలు. అలాంటి ఆలయాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటి వరకు ఆలయాలకు ఈవోలను నియమించకపోవడంతో భక్తులకు సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దేవాదాయ ధర్మా దాయ శాఖ ఉద్యోగులు ఇప్పటికే పలువురు మంత్రులు, అధికారులను కలిసి ప్రమోషన్లు, ఉద్యోగుల భర్తీ కోసం వినతిపత్రాలు సమర్పించారు. ఇక మెదక్ జిల్లాలో 872, సంగారెడ్డి జిల్లాలో 1222, సిద్దిపేటలో 926: ఆలయాలు ధర్మాదాయ శాఖలో రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. మెదక్, సిద్దిపేట జిల్లాల్లో 3వ గ్రేడ్ కార్యని ర్వాహ ణ అధికారి ఒక్కొక్కరు మాత్రమే ఉండగా.. సంగారెడ్డి జిల్లాలో అసలే లేరు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 31 మంది జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు లక్షలకు పైగా ఆదాయం వచ్చే దేవాలయాలు 36 ఉన్నాయి. ఇలాంటి ఆలయాలకు ఈవోలు లేకపోవడంతో పర్య వేక్షణ కొరవడింది. దీంతో ఆలయ ఆస్తులకు ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు.

**అంతా ఇన్చార్జిలే..**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఏ గ్రేడ్ దేవాలయాలు నాలుగు ఉన్నాయి. ఝురాసంగం కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం, బొంత పల్లి వీరభద్రేశ్వర స్వామి దేవాలయం, రుద్రారం గణేష్ గడ్డ దేవాలయం, బీరంగూడ మల్లికార్జున స్వామి దేవాలయాలు ఉండగా బొంతపల్లి దేవస్థానానికి మాత్రమే పూర్తిస్థాయి బాధ్యతలు గల కార్యనిర్వహణ అధికార్ ఉండగా మిగతా దేవాలయాలకు ఇన్చార్జి ఈవోలు కొనసాగుతున్నారు. ఇందులో 6బి గ్రేడ్ దేవాల యాలు రెండు ఉన్నాయి. ఐడం పేట రాచన్న స్వామి దేవాలయం, బోరంచ నల్ల పోచమ్మ దేవాలయం. సి గ్రేడ్ లో 10 దేవాలయాలు ఉండగా మిగతా వన్నీ డి గ్రేడ్ లో ఉన్నాయి. వీటన్నిటి పర్యవేక్షణ ఇద్దరు ఈవోలు మాత్రమే పర్యవేక్షిస్తున్నారు.

**ప్రమోషన్ల కోసం మంత్రులకు వినతులు**

దేవాదాయ ధర్మాదాయ శాఖలో గత పది సంవత్సరాల నుంచి కిందిస్థాయి ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడం లేదని పలువురు అర్చకులు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, దేవాదాయ ధర్మా దాయ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్, ఉమ్మడి మెదక్ జిల్లా కమిషనర్ ను కలిసి పలు దఫాల వినతి పత్రాలు సమర్పించారు. ఇప్పటి కైనా సంబంధిత ఆ కారులు ప్రభుత్వం స్పందించి కిందిస్థాయి ఉద్యోగులకు పదోన్నతులు కల్పించి ఆలయాల అభివృద్ధికి కృషి చేయాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉద్యోగులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొన్ని నెలల క్రితం మెదక్, సిద్దిపేట జిల్లాలకు ప్రమోషన్లు కల్పించి నప్పటికీ సంగారెడ్డి జిల్లా లో ఒక్క ప్రమోషన్ కూడా ఇవ్వలేదు.



**కేతకిలో ఉద్యోగుల కొరత**

అష్ట తీర్థాల సంగమం, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝురాసంగం కేతకి సంగమేశ్వర స్వామి వారి ఉద్యోగుల కొరత తీవ్రంగా వేధిస్తుంది. ఈ దేవాలయం రీజినల్ అయింట్ కమిషనర్ పరిధిలో ఉంది. గత కొన్ని సంవత్సరాలుగా ఇన్చార్జి ఈవోలతో నెట్టుకొస్తున్నారు. గత కొన్నాళ్లుగా రెండు జూనియర్ అసిస్టెంట్, ఒకటి సీనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఖాళీగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి దేవాలయాల్లో ఏర్పడ్డ ఈవోల శాశ్వత ఈవోల భర్తీ, సిబ్బంది కొరత, తీర్చాలని భక్తులు కోరుతున్నారు. అదేవిధంగా దేవాలయాల సంబంధించిన చర, స్థిర ఆస్తులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

**ఈవోల భర్తీ మా పరిధిలో లేదు.**

ఉమ్మడి మెదక్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ దేవాలయాలకు సంబంధించి ఈనోల భర్తీ జిల్లా కమిషనర్ల పరిధిలో లేదని అది రాష్ట్ర ప్రభుత్వం, దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ పరిధిలో ఉంటుంది. కింది స్థాయి ఉద్యోగులకు ప్రభుత్వం సదో న్నతులు కల్పించిన వెంటనే ఖాళీగా ఉన్న ఆలయా లకు కార్యనిర్వహణ అధికారులను నియమించుకోవచ్చు.

## మాజీ మంత్రి శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

*** తెలియజేసిన నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు**



**జహీరాబాద్,జనవరి 01( ప్రజా జ్యోతి న్యూస్)** బుధవారం పట్టణంలోని శాసనసభ్యుల క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావుని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు మరియు ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ పిఎసిఎస్ చైర్మన్ మచ్చేందర్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పెంటారెడ్డి మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు విజయ్ రాథోడ్ మాజీ ఎంపీటీసీ రాములు హోతి బి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ నాయకులు భీమ్ రావ్ రాథోడ్ దత్తు రెడ్డి, పిజి శంకర్, కిష్టారెడ్డి మోహన్ రాథోడ్ ,జియా పటేల్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రాథోడ్ ,నాగేష్ రాథోడ్ షకీల్, మొహమ్మద్ హైమద్, ముఖీమ్, ఫఖ్యు తదితరులు పాల్గొన్నారు.

## భక్తజన సంద్రమైన ఝురాసంగం సంగమేశ్వర ఆలయం



**జహీరాబాద్,జనవరి 01( ప్రజా జ్యోతి న్యూస్)** నియోజకవర్గ సంగారెడ్డి జిల్లా ఝురాసంగం మండల కేంద్రములో భక్తుల కొంగు బంగారమై కొలువైయున్న శ్రీ కేతకీ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయం బుధవారం భక్తజన సంద్రమైంది. ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా వేకువజాము నుండే అశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని, స్వామి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో కాకుండా ఇతర రాష్ట్రాలు కర్ణాటక మహారాష్ట్ర నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని మొక్కలు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా లింగ రూపంలో కొలువైన సంగమేశ్వర స్వామికి పంచామృతాలు, పలురకాల పరిమళ భరిత ద్రవ్యాలలతో అభిషేకాలను నిర్వహించారు.

## ఘనంగా టీచర్ సత్యనారాయణ జన్మదిన వేడుకలు

***టీచర్ సత్యనారాయణ అభినందనీయుడు**

***మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**




**గజ్వేల్ జనవరి 01(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ స్నేహ ఆధ్వర్యంలో అల్పాహార పంపిణీ కార్యక్రమం బుధవారం 4 సంవత్సరం 184వ రోజుకు చేరుకుంది, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో టీఎస్ యు టీ ఎఫ్ రాష్ట్ర నాయకుడు లయన్ టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అల్పాహారంతో పాటు అరటి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని టీచర్ సత్యనారాయణ జన్మదినం సందర్భంగా లయన్ క్లబ్ ఆధ్వర్యంలో వారి జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమని సత్యనారాయణ సమాజ సేవలో ముందు వరుసలో ఉంటూ విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉత్తమ విద్యను అందజేస్తూ మంచి గుర్తింపు పొందారని అన్నారు, అనంతరం టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన కోసం చేస్తున్న సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రతి ఒక్కరూ సేవ నిరతి కలిగి ఉండాలని అన్నారు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు , ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్,నేతి శ్రీనివాస్, పరమేశ్వర చారి, ఎన్సీ సంతోష్,అజయ్, అమర నాగేందర్, ఆదిమూలం నారాయణ, నర్సింలు గౌడ్, టీచర్ నర్సింలు,వళ్లంకొండ శ్రీనివాస్,పీ నర్సింలు,రాము తదితరులు పాల్గొన్నారు.

## చెబర్తి లో ఘనంగా మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదిన వేడుకలు

**మర్కూక్ జనవరి 01(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చెబర్తి గ్రామంలో బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక గ్రామపంచాయతీ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్క్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్యా గౌడ్ ఉపాధ్యక్షుడు యాదగిరి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనకయ్యా గౌడ్ మాట్లాడుతూ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా మండల వ్యాప్తంగా అభిమానుల ఆధ్వర్యంలో నర్సారెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది అని అందులో భాగంగా చెబర్తి గ్రామంలో మర్కుక్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ర్యాకం యాదగిరి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో నర్సారెడ్డి జన్మదిన వేడుకలు ఘ నంగా నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుర్రాల నర్సింలు, తోట సత్తయ్య, అనిల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని

## ★ వెంటనే అరెస్ట్ చేయాలి శిక్షించాలి



**జహీరాబాద్,జనవరి 01( ప్రజా జ్యోతి న్యూస్)** మండలం అల్గోల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి అను వ్యక్తి వారం రోజుల కిందట కాంగ్రెస్ పార్టీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు సోనియా గాంధీ పై జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేసినాడు. ఇట్టి విషయము మాకు సోషల్ మీడియా వాట్సాప్ లో అది వైరల్ అవుతూ బుధవారం మేము చూడడం జరిగింది. నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పొట్టి వాడు అని మరియు ప్రతినెల 1000 కోట్ల రూపాయలు జాతీయ కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రం నుంచి పంపు తున్నాడని, నిరాధారమైనటు వంటి వ్యాఖ్యలు చేసి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని రేవంత్ కాంగ్రెస్ అని, సోనియా కాంగ్రెస్ అని, వ్యాఖ్యలు చేసి జహీరాబాద్ కాంగ్రెస్ నాయకులు వేస్ట్ గాండ్లు అని అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు, మరియు హైడ్రా పేరుతో అందరినీ భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు లాగుతున్నాడు అని ఇచ్చిన వాళ్లకు వదిలేసి ఇవ్వని వాళ్ళకు ఇండ్లు కులగోడు తున్నాడని ముఖ్యమంత్రి పై వ్యాఖ్యలు చేయడం బాధ కలిగింది మా మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు బాధ పడుతూ ఇట్టి దర ఖాస్తు ఇవ్వడం జరిగింది. పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి వేయని రోడ్లకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వచ్చిన తర్వాత ఆల్గోల్ రోడ్డుకు 30 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు సాంక్షన్ చేయించిన కాంగ్రెస్ పార్టీ ప్యాచ్ వర్క్ చేస్తు ఆ సందర్భంగా ఫోటోలు దిగుతుంటే కాంగ్రెస్ పార్టీ వాళ్ల వేస్ట్ గాడు ఫోటోలు దిగిపోతున్నారని శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మా మనోభావాలు దెబ్బ తినే విధంగా మాట్లాడినందుకు రాష్ట్ర ప్రభుత్వాని అప్రతిష్ట పాలు చేసే విధంగా మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అప్రతిష్టు పాలు చేసేందుకు ఇమేజ్ డామేజ్ చేసే విధంగా మాట్లాడినందుకు. ఇంకా ఎవ్వరు కూడా ఆధారం లేకుండా నిరాధారంగా మాట్లాడ కుండా ఉండేందుకు శ్రీనివాసరెడ్డి పై విచారణ జరిపి కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పి.నర్సింహారెడ్డి, మాజీ వైస్. యం.పి.పి. రాములు, మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు జమిలాలోద్దిన్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్బర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గోపాల్, మాజీ యం.పి.పి గుండారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సునీల్,బి.మల్లికార్జున్, సుభాష్ రెడ్డి, మాజీ యం.పి.టి.సి నాగిశెట్టి,మాజీ సర్పంచ్ లు జగన్మోహన్ ,రాజు, ఇమామ్ పటేల్, బర్కత్, దిలీప్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## రాంపూర్ క్షేత్రంలో వైభవంగా స్పటిక లింగ అభిషేకం

***కొల్చారం నుండి తరలి వెళ్లిన భక్తులు**

**కొల్చారం, జనవరి 1(:ప్రజాజ్యోతి)** ఆంగ్ల సంవత్సరాది జనవరి ఒకటి బుధవారం నాడు సిద్దిపేట జిల్లా రాంపూర్ క్షేత్రంలోని తొగిట మదనానంద స్వామి ఆశ్రమంలో రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి నేతృత్వంలో నిర్వహిస్తున్న స్పటిక లింగ అభిషేకానికి మండల కేంద్రమైన కొల్చారం నుండి ప్రైవేట్ బస్సు లో జూలకంటి సంగమేశ్వర్ (కండక్టర్) ఆధ్వర్యంలో భక్తులు భారీగా తరలి వెళ్ళి పాల్గొన్నారు.మదనానంద స్వామి ఆశ్రమంలో నిర్వహించే 1100 లీటర్ల పెరుగు అభిషేకంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామినీ దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్పటిక లింగ పెరుగు అభిషేకానికి తరలి వెళ్లినవారు జూలకంటి నాగేందర్, పాండురంగ చారి, బొజ్జ వీరేశం, బొజ్జ వెంకటరమణ, రాజిరెడ్డి, అరగొండ అశోక్, తమ్మలి సంతోష్,కమ్మరి కృష్ణ మూర్తి, రామాగౌడ్, బుదయ్య, చింతల రామాంజం, నేరల్ల మల్లయ్య, కోటయ్య,మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.

## మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**ప్రజా జ్యోతి, అక్బర్ పేట భూంపల్లి** అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, భూంపల్లి భీమ్ రావు మాట్లాడుతూ చెరుకు ముత్యం రెడ్డి రైతు కాబట్టి రైతులు పడే కష్టాలను చూసి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు తొలగించి, సబ్సిడీలు అందించి, నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతులకు అధిక దిగుబడి లాభాలు వచ్చే విధంగా చేశారని అన్నారు దుబ్బాక నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల ఫిషర్మెన్ అధ్యక్షులు అన్న బోయిన, చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ గుండా శంకర్, పూజారి నారాయణ, మాజీ ఎంపీటీసీ పాతూరి శ్రీనివాస్ గౌడ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు పల్లె అనిల్, గ్రామ శాఖ అధ్యక్షులు కూతురి చందు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ఉత్తం నరేష్, కడవెరుగు నాగరాజు, మారి దుబ్బరాజు, జీడిపల్లి రమేష్, పోతారం నవీన్, తిప్పనబోయిన స్వామి, తిప్పన బోయిన యాదయ్య, నిజాముద్దీన్, తిప్పనబోయిన పున్నవ్వ, తిప్పనబోయిన విజయ, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాలి

• డాక్టర్ హేమ్రాజ్ సింగ్



**దుబ్బాక, ప్రజా జ్యోతి** దుబ్బాక ప్రజలకు ఆసుపత్రి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని డాక్టర్ హేమ్రాజ్ సింగ్ సూచించారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నేటి యువత డ్రగ్స్ కు బానిసలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ యువత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. చెడు వ్యసనాలకు బానిసలు కావడం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్నం అవుతాయన్నారు. సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునే విధంగా యువత నడుచుకోవాలి అన్నారు.

## స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

*** కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి**

*** ఘనంగా నర్సారెడ్డి జన్మదిన వేడుకలు**

జగదేవపూర్:01జనవరి(ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో జగదేవపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నర్సారెడ్డి పేరుపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గాంధీ చౌరస్తా లో కేక్ కట్ చేసి నర్సారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పథకాలను అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి కుచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా నర్సారెడ్డి జన్మదిన వేడుకలు



**మర్కూక్ జనవరి 01(ప్రజాజ్యోతి )** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద నాగిరెడ్డి అన్నారు. బుధవారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ ఆధ్వర్యంలో అనంతరం ఇప్పలగూడెం గ్రామంలో కేక్ కట్ చేసి నర్సారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఈ నూతన సంవత్సరంలో మరిన్ని పథకాలను అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి కుచ్చిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీమ్ కోరేగావ్ మహార్ వీరుల విప్లవ చరిత్ర

*** అంటరాని అమర వీరుల యుద్ధ స్ఫూర్తి దినం**

*** డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి**

**రాయపోల్ జనవరి 1 ప్రజా జ్యోతి** భీమ్ కొరెగావ్ మహర్ వీరుల యుద్ధ స్ఫూర్తిదినాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రజ్ఞాపూర్ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ఆధ్వర్యంలో మహర్ విరులకు విప్లవ జోహార్ లు తెలిపారు.ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ కుల తత్వానికి వ్యతిరేకంగా 500 మంది మహర్ సైనికులు 1818 జనవరి 1 న పీష్వా సైన్యంతో పోరాడి విజయం సాదించిన రోజును బాబా సాహెబ్ శౌర్యదినంగా ప్రకటించిన రోజన్నారు.మన భారతదేశం పై దాడి చేసిన ఆంగ్లేయుడ్ని ఉద్దామ్ సింగ్ ప్రాణాలు తీసి పాతరెస్తే అదే సమయంలో మన దేశం లోని అగ్ర వర్ణ పీష్వాలు మన దేశ మూలవాసులైన అంటరాని ప్రజలపై దాడిచేస్తే దాడి చేసిన వార్ని భీమాకోరేగామ్ లో అదే విధంగా పాతరేసిన మహర్ ల చరిత్ర మరువలేనిదన్నారు. బహుశా మహర్ ల యుద్ధ స్ఫూర్తిని తెలుసుకొని కాళోజీ కవి ప్రాంతేతరులు దోపిడీ చేస్తే ప్రాంతం బయటకు తరిమి కొట్టుప్రాంతం వాడే మనల్ని దోపిడీ చేస్తే..ప్రాంతం లోనే పాతిపెట్టు అన్నాడన్నాడు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు చంద్రం,సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ పెంటయ్య సేవలు మరువలేనివి

### –కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పెంటయ్య వర్ధంతి వేడుకలు

**తాండూర్ జనవరి 1(ప్రజా జ్యోతి :–** వికారాబాద్ జిల్లా పాత తాండూరులో మాజీ కౌన్సిలర్ పెంటయ్య 15వ వర్ధంతి వేడుకలు అయన కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా





నిర్వహించారు. పాత తాండూర్ అంబేద్కర్ పార్కు వద్ద గల పెంటయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మునిసిపల్ కౌన్సిలర్ గా పెంటయ్య చేసిన సేవలను స్మరించుకున్నారు. కౌన్సిలర్ గా ఉండి పేద ప్రజలకు ఎంతో సన్నిహితంగా ఉండేవారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, శోభారాణి, మాజీ కౌన్సిలర్ పి బస్వరాజ్, బీసీ సంఘం నాయకుడు రాజ్ కుమార్, పెంటయ్య కుటుంబ సభ్యులు ఎం సుభాష్, ఎం సుధాకర్, ఎం అశోక్, ఎం నర్సింలు, కుమార్తెలు జి.అనురాధ, జి భాగ్యమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన టీఆర్ఆర్

**పరిగి, జనవరి 01 (ప్రజాజ్యోతి):**
ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి



ఆనుముల రేవంత్ రెడ్డి ని వారి జూబ్లీహిల్స్ లోని నివాసంలో డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గడిచిన 2024వ సంవత్సరం ప్రజాపాలనలో తెలంగాణ అభివృద్ధి పథంలో నడిచిందని ఈ నూతన సంవత్సరం లో తెలంగాణ ప్రజానీకానికి మరింత అభివృద్ధి, సంక్షేమము అందించి దేశంలోనే అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఉంచడం లక్ష్యం అని తెలిపారు.

## ఘనంగా సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు

**బషీరాబాద్ జనవరి 01 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ, నవాంధ్ర సొసైటీ వైస్ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ కుమారుడు సాయి ప్రసాద్ జన్మదిన వేడుకలు బుధవారం రోజు వారి నివాసం నందు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో కుమారున్ని సాయి ప్రసాద్ ను మాజీ ఎంపీపీ ,సొసైటీ వైస్ చైర్మన్ కరుణ అజయ్ ప్రసాద్ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ,ఇలాంటి జన్మదినాలు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు, శాలువా



పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు నూతన శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నరేష్, నరేష్ రాథోడ్, అనూఫ్, రాములు, సతీష్, రామ్, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల సంఘం జిల్లా ఇన్చార్జిగా శ్రీనివాస్ గౌడ్

### –జూనియర్ అధ్యాపకుల హక్కుల కోసం పోరాడుతాం



**తాండూర్ జనవరి 1 ప్రజా జ్యోతి:–** వికారాబాద్ జిల్లా జూనియర్ కళాశాలల అధ్యాపకుల సంఘం జిల్లా ఇన్చార్జిగా తాండూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం రోజు జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఇన్చార్జిగా ఎన్నుకున్న అధ్యాపకుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షులు కామిని సుదర్శన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేస్తున్న స్కాలర్షిప్ లు , తదితర ప్రోత్సాహాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అదేవిదంగా ప్రభుత్వ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ లెక్చరర్ల సమస్యలపై నిరంతరం సంఘం తరపున పోరాటం చేస్తామని పేర్కొన్నారు. బీసీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని చెప్పారు . శ్రీనివాస్ గౌడ్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## సీఎంను కలిసిన తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూర్ జనవరి 1 ప్రజా జ్యోతి :–** 2025 నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. బుధవారం రోజు హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సీఎం తో పాటు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి కొత్త సంవత్సరంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై చర్చించినట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డి సోదరులు తిరుపతి రెడ్డిలను కూడా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



# కొడంగల్ బస్టాండులో తాగునీటికి కటకట

### గుక్కెడు తాగునీటి కోసం జేబు తడవాల్సిందే
### బస్టాండులో కనీస వసతులు కరువు
### ఆవేదన చెందుతున్న ప్రయాణికులు

**కొడంగల్ జనవరి 01 ప్రజా జ్యోతి న్యూస్ :**
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండులో త్రాగునీరు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుక్కెడు నీళ్లు తాగాలన్న జేబు తడవాల్సిందేనని ప్రయాణికులు వాపోతున్నారు . ఇప్పుడే ఇలా ఉంటే వేసవికాలంలో మరెలా ఉంటుందోనని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ బీజాపూర్ హైవే మరియు చించొల్లి భూత్పూర్ హైవే రెండు హైవేలు కొడంగల్ బస్టాండ్ సమీపం లో ఉండడంతో చాలా మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్టాండ్ నుండి రాకపోకలు సాగిస్తుంటారు ప్రయాణికులు మాట్లాడుతూ పేరుకే సీఎం నియోజకవర్గ కేంద్రం వసతులు మాత్రం ఏమీ లేవు అని ప్రయాణికులు మాట్లాడడం కోసమేరుపు. కొడంగల్ నుండి 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వెళ్లాలంటే కోడంగల్ నుండి చివరి బస్సు రాత్రి 7:30 వరకు మాత్రమే 7:30 దాటితే హైదరాబాదు వెళ్లడానికి బస్సులు లేకపోవడం గమనార్హం, హైదరాబాదు నుండి కోడంగల్ రావాలన్న చివరి బస్సు రాత్రి 7:30 వరకు కావడం తో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి ఆర్టీసీ అధికారులు ప్రయాణికుల సౌకర్యం కోసం రాత్రి వేళల్లో కూడా బస్సులు నడపాలని దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణికులు రాత్రి వేళల్లో బస్సులు లేకపోవడంతో బస్టాండ్ లో పడుకోవాల్సిన దుస్థితి నెలకొందని , ఒకవేళ బస్టాండులో పడుకోవాలంటే కనీస వసతులు



కూడా లేకపోవడంతో ప్రజలు, ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ పై అధికారులు కోడంగల్ బస్టాండులో త్రాగు నీటితో పాటు కనీస సౌకర్యాలు కల్పించాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. కోడంగల్ మీదుగా తిరుపతి , విజయవాడలకు బస్సు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు ఆర్టీసీ అధికారులను కోరారు.

## మాజీ మంత్రి హరీశ్ రావుకు న్యూ ఇయర్ విషెస్ తెలిపిన శశిపాల్

### – బిఆర్ఎస్వీ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ మంత్రి

**చేవెళ్ల జనవరి 01(ప్రజా జ్యోతి):**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుకు చేవెళ్ల రూపొందించిన బిఆర్ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త



మండలం దుద్దాగు గ్రామానికి చెందిన బిఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి కోనపురం శశిపాల్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం బిఆర్ఎస్వీ నేతలతో కలిసి హైదరాబాద్లోని హరీశ్ రావు నివాసానికి వెళ్లి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొకే ఇచ్చి న్యూ ఇయర్ విషెస్ తెలిపారు. అనంతరం శశిపాల్ ఆధ్వర్యంలో సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు. గత ఏడాదిలో జరిగిన మంచి, చెడులను బేరీజు వేసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నవాబుపేట మండల వైస్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, సీనియర్ నేత విష్ణు, బీఆర్ఎస్వీ నేతలు నందు, కార్తిక్, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్లో ప్రమాదాలు లేని నూతన సంవత్సర వేడుకలు

### కొత్త సంవత్సరం రాత్రి సైబరాబాద్లో మద్యం తాగి వాహనాలు నడపడంపై ప్రత్యేక డ్రైవ్

**శేరిలింగంపల్లి,జనవరి 01 (ప్రజాజ్యోతి):**
సైబరాబాద్ రోడ్డు ప్రమాదాలు ఇతర అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిసెంబర్ 31 రాత్రి జనవరి 1 ఉదయం వరకు సైబరాబాద్ పోలీసుల 49 బృందాలు సైబరాబాద్ వ్యాప్తంగా డ్రంక్ డ్రైవింగ్ టెస్ట్లు నిర్వహించి 839 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడి వారిపై కేసులు నమోదు చేశారు. .ఈ వ్యక్తులు చట్టపరమైన చర్యలను ఎదుర్కొన్నారు, వారిపై కేసులు నమోదు చేయబడ్డాయి.పాల్గొన్న వాహనాల విచ్ఛిన్నం క్రింది విధంగా ఉంది:685 ద్విచక్ర వాహనాలు18 మూడు చక్రాల వాహనాలు131 నాలుగు చక్రాల వాహనాలు 5 భారీ వాహనాలు అలాగే, ఎం.వి చట్టం,1988లోని సెక్షన్ 19 ప్రకారం సస్పెన్షన్ కోసం వారి %ణా%లు స్వాధీనం చేసుకుని సంబంధిత ఆర్టిఏ లకు పంపబడతాయి.366 మందికి 100 ఎంజి/100 ఎంఎల్ కంటే ఎక్కువ ఆల్కహాల్ రీడింగ్ ఉంది. 24, 300 ఎంజి/100 ఎం ఎల్ కంటే ఎక్కువ మరియు 04 మంది 500 ఎంజి/100 ఎమ్ ఎల్ కంటే ఎక్కువ రీడింగ్ కలిగి ఉన్నారు.ఆర్సి పురం, మాదాపూర్, కూకట్పల్లి, మియాపూర్, నార్సింగి, అల్వాల్, జీడిమెట్ల, మేడ్చల్లలో అత్యధిక కేసులు నమోదయ్యాయి.సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసుల విస్తృతమైన ప్రణాళిక %ు% అమలుతో, సైబరాబాద్లో ఎక్కడా పెద్ద రోడ్డు ప్రమాదాలు జరగలేదు.రోడ్లపై భద్రత కల్పించడంలో పోలీసులకు సహకరించిన పౌరులకు సైబరాబాద్ పోలీసులు కృతజ్ఞతలు తెలిపారు.కొత్త సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని, డ్రంక్ డ్రైవింగ్ పట్ల



మా జీరో టోలరెన్స్ విధానంలో భాగంగా రహదారి భద్రతను నిర్ధారించడం కోసం సైబరాబాద్ పరిమితుల్లో ఏడాది పొడవునా డ్రంక్ డ్రైవింగ్పై ప్రత్యేక దృష్టి కొనసాగుతుంది.సైబరాబాద్ పోలీసులు కొత్త సంవత్సరానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు, పౌరులు వివేకంతో ఉండాలని మరియు అందరి భద్రత కోసం రోడ్లపై ప్రమాదకరమైన కార్యకలాపాలకు పాల్పడవద్దని అభ్యర్థించారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన తాడి బోయిన రామస్వామి

**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి):**
మన సంస్కృతి,సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట



సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది.ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు చందానగర్ డివిజన్ పరిధిలో గల దీప్తిశ్రీ నగర్ కాలనీ నందు మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ...పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి.నేటి యువతరం మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు.ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి.గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపు పిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటి లోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీర భంగిమలలో పనిచేయవలసి ఉటుంది.ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు.కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు.పోటీలలో విజేతల ఎంపికలో తాటిచర్ల వరలక్ష్మి,అనూషా జడ్జీలుగా వ్యవహరించారు. ఈ పోటీలలో 30మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు అనసూయాదేవి, శ్రీమతి కృష్ణ కుమారి, డి.వరలక్ష్మి సి.శారద, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యురాలు వాణి సాంబశివరావు, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు నూతన ఉత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలి

**కూకట్ పల్లి, జనవరి 01 (ప్రజా జ్యోతి) :**
ప్రజలు నూతన ఉత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి వారి ఆశలు ఆశయాలకు బాటలు వేసుకోవాలని శేరిలింగంపల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ అన్నారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పి ఎ సి రాష్ట్ర చైర్మన్ కి రామకృష్ణ వెల్ఫేర్



అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి వారి నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనంపల్లి



పురంధర్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరము లో మన కాలనీవాసులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, అష్ట ఐశ్వర్యాలు తో ఆరోగ్యంగా ఉండాలని భగవంతుని కోరుతూ, పేరుపేరునా వారి కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్ రామచంద్రరావు, జి ప్రసాద్, ఎస్ శ్రీధర్ రావు, సూర్యనారాయణ, ఏక్ నాథ్, జి రాఘవేందర్, ప్రసాద్, శ్రీనివాసరావు, కాలనీవాసులు పాల్గొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్పస్వాములు

**బషీరాబాద్ జనవరి 01 ప్రజా జ్యోతి**
బషీరాబాద్ మండలం దామర్ చెడ్ నుండి అయ్యప్ప స్వాములు శ్రీధర్



స్వామి,తమ్మప్ప స్వామి, శ్రీధర్ స్వామి, శీను స్వామి, బుధవారం రోజు శబరిమలై కు భక్తశ్రద్ధలతో గురు స్వామి సాయిల్ గౌడ్ సమక్షంలో ఇరుముడిలను కట్టుకొని శబరిమలకు బయలుదేరడం జరిగింది,ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నరేష్ శంకర్ స్వామీజీ లింగేశ్ స్వామి విష్ణు స్వామి సాయిబాబా మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన పిఎసి చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఆంగ్ల నూతన సంవత్సరం 2025 శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి



చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఆంగ్ల నూతన సంవత్సరం 2025 సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో శేరిలింగంపల్లి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు.

## కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కొమిరిశెట్టి సాయి బాబా

**శేరిలింగంపల్లి, జనవరి 01 (ప్రజాజ్యోతి):**
నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి,




బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు ని తెలంగాణ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా. కార్యక్రమంలో దార్గుపల్లి నరేష్, శామ్లెట్ శ్రీనివాస్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ జన్మదిన వేడుకలకు హాజరైన కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ జనవరి 1(ప్రజా జ్యోతి )**
129 – సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్య అతిథిగా



హాజరై పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, పలు డివిజన్ల అధ్యక్షులు పుప్పాల భాస్కర్, రుద్ర అశోక్, పోలె శ్రీకాంత్, పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ నుండి శబరిమలై కి బయలుదేరిన స్వాములు...

**కూకట్ పల్లి, జనవరి 01 (ప్రజా జ్యోతి) :**
శేరిలింగంపల్లి నియోజక వర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధి పాపిరెడ్డి నగర్ ఆలయ చైర్మన్ గడ్డం రాజేశ్వరి రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు, సివిల్ స్వాములు పెద్ద సంఖ్యలో శబరిమలైకి బుధవారం బయలుదేరారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ కాంటెస్టింగ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 41 రోజుల పాటు స్వాములకు ఎలాంటి లోటు లేకుండా బిక్ష కార్యక్రమం నిర్వహించడం చాలా గొప్ప విషయం అని వారిని కొనియాడారు. శబరిమలై బయలుదేరిన వారిలో చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డితో పాటు ఆలయ ప్రధాన కార్యదర్శ రామిరెడ్డి, శ్యామల నర్సిరెడ్డి, ఈరెడ్డి దేవేందర్ రెడ్డి, మురళీ,శరత్ రెడ్డి, నగేష్,కర్ల తిరుపతి రెడ్డి, బుగ్గయ్య, రాజనర్సింహా రెడ్డి, అప్పల నాయుడు, దామోదర్ రెడ్డి, ధర్మా రెడ్డి, దుర్గా రెడ్డి, శ్రీనివాస్, రఘుమా రెడ్డి, సాయి, శివయ్య, సత్యనారాయణ మరియు ఇతర స్వాములు సివిల్ స్వాములు ఉన్నారు.



## పలు ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ అడ్లూరి

**ధర్మపురి (జనవరి 01,25)ప్రజా జ్యోతి :** నూతన సంవత్సరం సందర్భంగా కొండ గట్టు ఆంజనేయ స్వామి వారిని ప్రభుత్వ విప్





ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.ఈ సందర్భగా ఆలయ అర్చకులు, అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలను వారికి అందజేసారు.గొల్లపెల్లి మండలం చిల్వకోడూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడి పూజలో పాల్గొన్నరు.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు.

## ధర్మపురి లో రోడ్డు ప్రమాదం వృద్ధ దంపతుల మృతి

**ధర్మపురి (జనవరి 01,25)ప్రజా జ్యోతి :** బుధవారం రోజున తెల్లవారుజామున సుమారు 02.25 గంటల ప్రాంతంలో యస్ ఆర్ ఆర్ గార్డెన్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో



మృత్యులు అయినా కూస చంద్రయ్య,కూస భాగ్యమ్మ రామయ్యపల్లి గ్రామస్తులు అనువారు నూతన సంవత్సర%శీ% సందర్భంగా రాత్రివేళ ధర్మపురి లోని చర్చి ప్రార్ధన ముగించుకొని తిరిగి వారి ఇంటికైనా రామాయపల్లికి వెళుచుండగా యస్ ఆర్ ఆర్ ఫంక్షనల్ వద్ద వారికి ఎదురుగా వస్తున్న కారు వాహనం అందులోని డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ కూస చంద్రయ్య మరియు భాగ్యమ్మ వెళుతున్న టీవీఎస్ యాక్స్ యల్ నీ ఢీకొన్నాడు. కారు టీవీఎస్ యాక్స్ యల్ బండిని ఢీకొనగా కూస చంద్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు.కూస భాగ్యమ్మను 108 అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రి జగిత్యాలకు తరలించగా ఈరోజు ఉదయం 6:30 నిమిషాలకు చికిత్స పొందుతూ మృతి చెందింది.డ్రైవర్ వివరాలు తెలుసుకోగా నూలుకొండ అన్నమాన్ మంచిర్యాల్ అని తెలిసింది.మృతుడి కోడలు అయినా కూసా సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినము దర్యాప్తు జరుగుచున్నది అని ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉదయ్ కుమార్ తెలిపారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు నూతన సంవస్త్ర శుభాకాంక్షలు తెలిపిన బాల సదన్ అనాధ పిల్లలు

**జగిత్యాల టౌన్, జనవరి 1, ప్రజా జ్యోతి:** ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బాల



సదన్ అనాధ బాలికలు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ డ్రాయింగ్ కిట్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డా.బొనగిరి నరేష్,లక్ష్మినారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



**జగిత్యాల , క్రైమ్ జనవరి 1, ప్రజా జ్యోతి:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( జనవరి 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని., శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు., కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## ఎమ్మెల్సీ పట్టభద్రులు జీవన్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజా జ్యోతి: జగిత్యాల, జనవరి 1**

రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్సీ పట్టభద్రులు జీవన్ రెడ్డి ఇందిరా భవన్ లో కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తినేని గంగారెడ్డి ,ఎంబారి రమేష్ , వెంకటేశ్వర్లు (అడ్వకేట్) దూలూరి సాయి, ఎంబారి వెంకట్ రెడ్డి, అత్తినేని రాజన్న ,పోతు శ్రీనివాస్ పాల్గొన్నారు.





## సింగిల్ విండో క్యాలెండర్ ఆవిష్కరణ

**చొప్పదండి, జనవరి 1 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన క్యాలెండర్ ను సంఘ అధ్యక్షులు మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో రైతులకు వర్షాలు సరిగా కురిసి పంటలు పండి లాభాలు గడించాలని ఆకాంక్షించారు.

అలాగే నాలుగో విడత రుణమాఫీలో భాగంగా సంఘ రైతులకు 74 మందికి59,92,005రూపాయలు రుణమాఫీ ప్రభుత్వం ద్వారా సంఘానికి వచ్చాయని తెలిపారు. దీనికి సంబంధించిన లిస్టు సంఘ కార్యాలయం చొప్పదండిలో అందుబాటులో ఉందని రైతులు సంఘంలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అలాగే మాఫీ అయినా రైతులు కొత్తగా పంట రుణాలు సంఘం నుండి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మహేష్, డైరెక్టర్లు గుర్రం ఆనంద రెడ్డి,నాంపల్లి మల్లయ్య, లంబు రాజిరెడ్డి,సత్తు నర్సయ్య,కోస్న తిరుపతి రెడ్డి,బండారి కొమురయ్య,మంగలారపు మల్లారెడ్డి, దుర్గం పద్మ, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.

## స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు

### అనాధ పిల్లల కళ్ళల్లో ఆనందం చూడడమమే మా లక్ష్యం
### సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్

**జమ్మికుంట, జనవరి 1, ప్రజాజ్యోతి:** జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో 2025 నూతన సంవత్సరం సందర్భంగా...సామాజిక కార్యకర్త, ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో,ఫెర్టిలైజర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్,అలాగే అగ్రికల్చర్ ఫర్టిలైజర్ సభ్యులతో తన మిత్రులతో కలిసి బుదవారం స్పందన పిల్లల అనాధాశ్రమంలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.అనంతరం పిల్లలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి, ఫ్రూట్స్ అందజేసి, ఈ సందర్భంగా అంబాల రజనీకాంత్ పిల్లలను ఉద్దేశించి పిల్లలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉంటూ మంచిగా చదువుకోవాలని వారికి సూచించారు. గత 15 సంవత్సరాలుగా అనాధ పిల్లల మధ్య నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన తెలిపారు. కల్మషం లేని పిల్లల మధ్య వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని వారు కూడా మాకు అందరూ ఉన్నారు అనే భావన కలిగి భవిష్యత్తులో మేము అనాధలం కాదు అన్న ధైర్యంతో ముందుకు సాగుతారని రజనీకాంత్ తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తపరిచారు ,ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోపాల్ రావు,జక్కే బాలరాజు,



వంతడుపుల ప్రశాంత్,ఆకారపు చిరంజీవి, మహంకాళి శివ, దొడ్డె రాజు, మ్యాడగని సురేష్, శ్రీకాంత్, అనిల్ , మిడిదొడ్డి సాయిరాం, రాకేష్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వం

### అభివృద్ధిని చూసి ఓర్వలేక బి ఆర్ ఎస్ అడ్డగోలు వ్యాఖ్యలు
### పదేళ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధం: రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని , జనవరి 1(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలోని ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని రామగుండం



ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కా సింగ్ అన్నారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రామగుండం నియోజకవర్గాన్ని సుమారు రూ.300 కోట్లతో అభివృద్ధి చేపడుతున్నామన్నారు.రాష్ట్రంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరగనివ్వమని స్పష్టం చేశారు.రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తున్నామన్నారు.ఇప్పటికే రూ.25 వేల కోట్లకు పైగా రుణమాఫీ చేశామని,ఓవైపు అభివృద్ధి చేస్తుంటే మరోవైపు బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సరైన విధానం కాదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ కూడా ఇచ్చామన్నారు.ఇన్ని అభివృద్ధి పనులు జరుగుతుంటే ప్రతిపక్ష నేతలు అడ్డగోలు వ్యాఖ్యలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పాటిస్తున్నారని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే 55 వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని,ప్రతి పనిని పారదర్శకంగా పనిచేస్తున్నామన్నారు.దావోస్ కు వెళ్ళి కోట్ల నిధులు తీసుకువచ్చామన్నారు.విద్యాశాఖ విషయంలో పిల్లలకు 40 శాతం మెస్,కాస్మోటిక్ చార్జీలను పెంచి కొత్త అధ్యయనానికి శ్రీకారం చుట్టామన్నారు.ఇచ్చిన హామీల కంటే ఎక్కువగా పనులు చేస్తున్నామన్నారు.కోల్ బెల్ట్ ప్రాంతాన్ని స్థానిక సంస్థల భాగస్వామ్యంతో మరింత అభివృద్ధి చేస్తున్నామన్నారు.పారిశ్రామిక అభివృద్ధి విషయంలో కొత్తగా విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు.స్థానికంగా ఉన్న మెడికల్ కాలేజీలో అదనపు కోర్సులు ఏర్పాటు చేస్తామన్నామని,త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామన్నారు.పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో కనీస సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.బండల వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామన్నారు.సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు సలహాలతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు.విలేకరుల ఈ సమావేశంలో నాయకులు కాల్వ లింగస్వామి,మహంకాళి స్వామి,ఎన్.రవికుమార్, కొలిపాక సుజాత,ముస్తఫా,పెద్దెల్లి తేజస్విని,జాలి రాజమణి,తిప్పారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ కి శుభాకాంక్షలు తెలిపిన తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి

**జమ్మికుంట, జనవరి1,ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ దివంగత నేత



తుమ్మేటి సమ్మిరెడ్డి తనయుడు తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి ని మంత్రి పొన్నం ప్రభాకర్ దివిస్తూ భవిష్యత్ లో ఉన్నత పదవులు పొంది నియోజకవర్గ ప్రజలకు సేవలందిస్తూ తండ్రికి తగ్గ తనయుడు గా ఎదగాలని ఆశీర్వదించారు..అనంతరం హుజురాబాద్ నియోజకవర్గంలోనీ రైతులకు నూతన సంవత్సర లో పంటలు మంచిగా పండాలని అందరి కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నూతన సంవత్సర శుభాకాంక్షలు ప్రవీణ్ రెడ్డి తెలిపారు.

## పోలీస్ కమిషనర్ ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని , జనవరి 1(ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,రామగుండం ఎమ్మెల్యే రాజ్



ఠాకూర్ మక్కాన్ సింగ్ రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ను కలిశారు.బుధవారం పార్టీ నాయకులతో సింగరేణి బంగ్లాస్ ఏరియాలోని పోలీస్ కమిషనర్ నివాసం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.పారిశ్రామిక ప్రాంతంలో శాంతి భద్రతలను ప్రస్తావించారు.కోల్ బెల్ట్ లో శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు తీసుకున్న చర్యల పై చర్చించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టామని కమిషనర్ వివరించారు. ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ ముస్తఫా,నాయకులు కాల్వ లింగ స్వామి,ఫక్రుద్దీన్,పాతపెల్లి రవికుమార్,యుగేందర్ ఉన్నారు.

## ఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు

**గోదావరిఖని , జనవరి 1(ప్రజాజ్యోతి):** గోదావరిఖని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు.బుధవారం ప్రెస్ క్లబ్ ఆడిటోరియమ్ లో జరిగిన కార్యక్రమానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షకార్యదర్శులు పూదరి కుమార్,పందిళ్ళ శ్యాంసుందర్,కోశాధికారి గడ్డం శ్యామ్ కుమార్ హాజరై సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో నూతనోత్సాహంతో సమిష్టిగా ముందుకు సాగుతూ మరింత ప్రగతిని సాధించాలని ఆకాంక్షించారు.అనంతరం సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాపకులు అల్లంకి లచ్చయ్య,వేల్పుల నారాయణ,జక్కం మారుతి,సీనియర్ జర్నలిస్టులు కోల లక్ష్మణ్,మాదాసు రామ్మూర్తి,చంద్రశేఖర్ రెడ్డి,దయానంద్ గాంధీ,తగరపు శంకర్,పాలకుర్తి విజయ్ కుమార్,ఇజ్జగిరి శ్యామ్,కెఎస్ వాసు,బైరం సతీష్,మామిడి సత్యనారాయణ,దబ్బెట శంకర్,కుమార్,మూల శంకర్,రాజ్ కుమార్,మాటేటి శ్రీనివాస్,నీల శ్రీనివాస్,అసినిపర్తి శ్రీనివాస్,రంగు తిరుపతి,సందుపట్ల తిరుపతి రెడ్డి,రాందేని సదానందం,కంది నాగరాజు పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న విప్ ఆది శ్రీనివాస్,పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల రూరల్,జనవరి 1, ప్రజా జ్యోతి:** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామిని విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన వారికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పర్యవేక్షకులు హరిహరనాథ్ శాలువాతో సత్కరించారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. వారు ప్రజలందరికి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు.

## కరీంనగర్ రూరల్ ఏసీపీగా శుభం ప్రకాష్

**కరీంనగర్ క్రైం,జనవరి 01,ప్రజాజ్యోతి,** కరీంనగర్ రూరల్ ఏసీపీగా శుభం ప్రకాష్ బుధవారం బాధ్యతలు



స్వీకరించారు,మహారాష్ట్ర, వార్ధ జిల్లా కి చెందిన శుభం ప్రకాష్ ఐ.ఐ.టి. ఖరగ్ పూర్ నుండి కంప్యూటర్ సైన్స్ విభాగంలో ఇంజనీరింగ్ పట్టా పొందారు. 2022 బ్యాచ్ తెలంగాణ క్యాడర్ ఐపీఎస్ గా ఎంపికయ్యారు. ప్రస్తుతం గ్రేహౌండ్స్ నందు అస్సాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహించిన ఆయన గడిచిన సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఐపీఎస్ లకు కేటాయించిన పోస్టింగుల్లో కరీంనగర్ రూరల్ ఏసీపీగా కేటాయించబడ్డారు,బాధ్యతల స్వీకరణ అనంతరం ఏ.ఎస్.పి. కరీంనగర్ రూరల్ డివిజన్ పరిధిలోని ఎస్ హెచ్ ఓ.లు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సమావేశమయ్యారు. పరిధిలో జరిగే నేరాలపై చర్చించారు.

## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సుడా చైర్మన్

**కరీంనగర్ టౌన్,జనవరి 01,ప్రజాజ్యోతి,**



బుధవారం 2025 నూతన సంవత్సరం పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని సిఎం ఇంటివద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు,ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని పలు అభివృద్ధి పనుల గురించి సీఎంతో చర్చించినట్లు తెలిపారు,ప్రజలకు కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటిలో ఆనందాలను నింపాలన్నారు.మంచి ఆరోగ్యం అందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలకు మరింత మెరుగైన ఉ జ్వల భవిష్యత్ కోసం ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## దుర్గాభవానీ అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

**కరీంనగర్ రూరల్,జనవరి 01,ప్రజాజ్యోతి,** నూతన సంవత్సర ఆరంభం సందర్భంగా బుధవారం కరీంనగర్ మండలం నగునూర్‌లోని శ్రీ దుర్గాభవానీ ఆలయం భక్తులతో





కిటకిటలాడింది. అమ్మవారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కారించుకుని ఆలయాన్ని పూలతో అలంకరించారు.ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక, విశేష పూజలు నిర్వహించారు.ఈ పూజ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్,ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి,నీరుమల్ల తిరపతి, సభ్యులు కైలస నవీన్‌లతో పాటు భక్తులు పాల్గోన్నారు.

## విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**కరీంనగర్ క్రైం,జనవరి 01,ప్రజాజ్యోతి,** నూతన సంవత్సరం వేడుకల వేళ కరీంనగర్ లో మంగళవారం రాత్రి పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు.కరీంనగర్





లో న్యూ ఇయర్ సంబరాలు అంబరాన్నంటాయి.2024 సంవత్సరానికి ప్రజలు వీడ్కోలు పలికి 2025 సంవత్సరానికి ఘన స్వాగతం పలికారు.యువతీ, యువకులు,మహిళలు,చిన్నారులు,పెద్దలు ప్రతీఒక్కరూ న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొని 2025 సంవత్సరానికి స్వాగతం పలికారు.న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా డ్యాన్స్ లు,కేక్ లు కట్ చేయడంతో పాటు టపాసులు పేల్చుతూ యువత సందడి చేశారు.కొందరు మద్యం మత్తులో మునిగిపోయారు.ఈ క్రమంలో మద్యం మత్తులో వాహనాలు నడిపిన వారికి పోలీసులు గట్టి షాకిచ్చారు.నగరంలో భారీ సంఖ్యలో మద్యం బాబులపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## మంత్రి పొంగులేటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు/ జనవరి 1,( ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి



శ్రీనివాస్ రెడ్డిని బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య హైదరాబాద్ లోని మంత్రి నివాసంలో కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయవాదులు సేవా దృక్పథంతో కలిగి ఉండాలి

**ఇల్లందు/ జనవరి 1,( ప్రజాజ్యోతి) :**
న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి ఉండాలని ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. బుధవారం పట్టణ సీనియర్ నోటరీ, న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో ముద్రించిన న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, డివిజన్ పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారుల సెల్ ఫోన్ నెంబర్లు గల టెలిఫోన్ డైరెక్టర్ ను



జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి పట్టణ ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా దంతాల ఆనంద్ ఇట్టి కార్యక్రమాలు చేపట్టడం చాలా సంతోషకరమని, ముమ్ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. న్యాయవాదులు, కోర్టు కానిస్టేబుల్స్, కోర్టు సిబ్బంది, కక్షి దారులకు ఉపయోగపడే సమాచారంతో టెలిఫోన్ డైరెక్టర్ ని రూపొందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి టి. ఇందిరా, న్యాయవాదులు ఎన్. మల్లికార్జున రావు, పెద్దూరి నర్సయ్య, కె. ఉమామహేశ్వరరావు, కలవల సుధాకర్, సుడిగాలి నరసయ్య, ఎం. సత్య ప్రకాష్, టి. మహేష్, బాలకృష్ణ, వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన మడత దంపతులు

**ఇల్లందు/జనవరి 1,( ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి వంగులేటి శ్రీనివాస్ రెడ్డిని



ఇల్లందు మున్సిపల్ మాజీ చైర్మన్, వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ – రమ దంపతులు బుధవారం హైదరాబాదులోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం మరింత ప్రజారంజాక పాలనను కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు

**జూలూరుపాడు/ జనవరి 1,(ప్రజా జ్యోతి ) :**
మండల పరిధిలోని బేతాలపాడు గ్రామపంచాయతీ పంతులు తండా నందు బుధవారం ప్రార్థనా ఆలయంలో గ్రామం కొరకు మండలము కొరకు జిల్లా కొరకు



తెలంగాణ రాష్ట్రము కొరకు మన భారతదేశం కొరకు ప్రత్యేకంగా ప్రార్థనలు నిర్వహించారు. ప్రతి ఒక్కరి కొరకు ప్రార్థన చేయడం జరిగిందనీ నూతన సంవత్సరం ప్రారంభమైనందున ప్రతి ఒక్కరు ఆనందంతో ఆరోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సహా పంపి భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రార్థనలో స్థానిక దైవదాసులు రామచంద్ర పాల్ నాయక్ మరియు కోపాస్టర్ బానోతు రాంపాల్ నాయక్ జూలూరుపాడు మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ నాయక్, భీమా నాయక్ రాందాస్ నాయక్ కృష్ణా నాయక్ బాల నాయక్ రాంబాబు నాయక్. ప్రియాంక నాయక్ తో సహా పాల్గొనడం జరిగింది మరియు స్థానిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్ బాధ్యతల స్వీకరణ

**భద్రాచలం/ జనవరి 1 (ప్రజాజ్యోతి ):**



భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్ బుధవారం నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన ఏఎస్పీ అంకిత్ కుమార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో విక్రాంత్ కుమార్ సింగ్ నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయన ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజ్ కు రిపోర్ట్ చేశారు.

## నెహ్రూ కప్ లో సూపర్ స్ట్రైకర్స్,కొత్తపేట లెవెన్ వైఎంసీసీ జట్ల విజయం

**భద్రాచలం టౌన్ /జనవరి 1(ప్రజాజ్యోతి ) :**
పట్టణం లోని జూనియర్ కళాశాల క్రీడామైదానంలో తాళ్లూరి భారతీదేవి స్మారక 29 వ నెహ్రూ క్రికెట్ కప్ లో బుధవారం ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, కార్యదర్శి గగోరి బాలకృష్ణ, ట్రెజరర్ పగిడి నరసింహారావు, కే.ఆంజనేయులు అందజేశారు. సాయంత్రం జరిగిన మూడవ మ్యాచ్లోఆర్ సి సి పాల్వంచ



పోటీలు ఆసక్తికరంగా జరిగాయి.ఉదయం జరిగిన మ్యాచ్లో సూపర్ స్ట్రైకర్స్ జట్టుపై కేఎన్ఆర్ జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సూపర్ స్ట్రైకర్స్ జట్టు 14 ఓవర్లలో7 వికెట్లు కోల్పోయి 90 సాధించారు. 91 పరుగుల విజయ లక్ష్యంతో ప్రారంభించిన కే ఎన్ ఆర్ జట్టు కేవలం నాలుగు వికెట్లు కోల్పోయి 91 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ఆర్యన్ 34 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని అందుకున్నాడు.

మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో చర్ల బ్లూ స్టార్స్ జట్టుపై కొత్తపేట జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన చర్ల బ్లూ స్టార్స్ జట్టు 73 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. కేవలం 5.2 ఓవర్లలో కొత్తపేట జట్టు రెండు వికెట్ల నష్టానికి 79 పరుగులు సాధించి విజయం సాధించారు. ఈ జట్టులోని దీపక్ మూడు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని దక్కించుకున్నాడు. ఈ అవార్డుని టి ఎన్ జి ఓ జట్టుపై వైఎంసిసి ఇల్లందు జట్టు విజయం సాధించింది. ఇల్లందు జట్టు 14 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 149 పరుగులు సాధించారు.

150 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పాల్వంచ జట్టు 9 వికెట్లకు 121 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నాలుగు వికెట్లు తీసిన వైఎంసిసి ఇల్లందు జట్టు బౌలర్ కౌశిక్ ఎంపిక అయ్యాడు. ఈ అవార్డును బ్రిలియంట్ స్కూల్( సారపాక) విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి నాగేశ్వరరావు (బీఎన్ఆర్) అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్మలూరి శ్రీనివాస్, సెక్రటరీ సలీం, కోశాధికారి కుంచాల సదానందం, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయాలి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతెటివీరభద్రం అధ్యక్షతన ప్రెస్ మీట్ జరిగింది ఈ ప్రెస్ మీట్ లో పాల్గొని మాట్లాడుతూ ఒకటి ఆగస్టు 2024న దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల మహానాడు ఖమ్మం జిల్లా లో అనేక ఉద్యమాలు అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది . సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలుపరచుటకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ ను డాక్టర్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ ని వేయడం జరిగింది. నేపథ్యంలో 12 డిసెంబర్ 2024 ఖమ్మం కలెక్టరేట్లో ఎస్సీ వర్గీకరణ పై అభిప్రాయ సేకరణ జరిగింది అట్టి కార్యక్రమంలో అనేకమంది పాల్గొని వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిలు తీసుకున్నటువంటి కార్యక్రమాలను అమలు చేయడం జరిగింది అందులో భాగంగానే రేపు చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టినందున ఖమ్మం జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొంటున్నామని తెలియజేస్తూ ఖమ్మం జిల్లా మాల సామాజిక వర్గం కుల బంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని



గుంతటి వీరభద్రం పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్స్ జిల్లా కోకన్వీనర్స్ సలహాదారులు రాష్ట్ర కో చైర్మన్స్ ఇట్టి ప్రెస్మీట్లో పాల్గొన్నారు.

## కోరేగావ్ 206 విజయవంతం

### మాల మహానాడు అధ్యక్షుడు కొట్టే సుధాకర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఖమ్మం జిల్లా ఖమ్మం నగరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడు ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ అధ్యక్షతన భీమా కోరేగావ్ 206 విజయవత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు,ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, సలహాదారులు లింగాల రవికుమార్ వరద నరసింహ రావు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ దామల్ల సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ 1818 మహారాష్ట్రలో మహార్ సైన్యం అయిన 500 మంది నాటి పీశ్వా సైన్యంపై యుద్ధం చేసి ఆ సైన్యాన్ని చిత్తుచిత్తుగా ఓడించి చత్రపతి శివాజీకి ఆనవాలుగా పంపిన చరిత్ర మహార్ సైన్యాలకు ఉందని అన్నారు ఖమ్మం జిల్లాలో భీమా కోరేగావ్, విజయోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జనవరి ఒకటవ తారీఖున ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. లింగాల రవికుమార్ మాట్లాడుతూ మహార్ సైన్యం అంటే యుద్ధ వీరులని మాలలు అంటేనే ఏ బాధ్యతలో అయిన ప్రాణాలను లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ఆత్మగౌరవంతో పనిచేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు అందులో భాగంగానే ఆనాడు పీస్వా సైన్యం చేసిన అక్రమ యుద్ధాలను మహార్లు ఎదుర్కొని సవాలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి శ్రీనివాస్ పాలపాటి మిన్ను కామా ప్రభాకర్ ప్రచార కార్యదర్శి జమ్మి



వీరబాబు దామల్ల వెంకటేశ్వర్లు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ తలారి రాధాకృష్ణ కర్నే రాములు గాదరి బాబు కరాటే వేణు ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న నల్లపు రమేష్ చింతపల్లి వెంకటేశ్వర్లు దార సంజీవరావు దామల్ల అశోక్ మున్నే భాయ్ లతోపాటు జిల్లా నాయకులు అందరూ పాల్గొని మహార్ సైన్యానికి ఘనంగా నివాళులర్పచారు.

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలి: ఎంఎల్ఏ మట్టా.

### మీ అందరి,అభిమానాలతో ఎంత అభివృద్ధి చేసాం...

### త్వరలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభం... పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు.

**సత్తుపల్లి జనవరి1 ప్రజా జ్యోతి:**
గత సంవత్సర కాలం మొత్తం,నియోజకవర్గంలోని ప్రజలు, మీడియా మిత్రులు, ప్రజా ప్రతినిధులు అందరి సహాయ సహకారాలతో అభివృద్ధిలో ముందుకు పోతున్నామని, ఈ



సంవత్సరం కూడా మీ అందరి ఆశీస్సులు కావాలి అని, నియోజకవర్గాన్ని ఇంకా అభివృద్ధి లో ముందు ఉంచాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత సంవత్సరం వరదల కారణంగా బాధితులకు అందరి సహాయ, సహకారాలతో వారికి ఎంతగానో ఉపయోగపడినాము అని, ఈ సంవత్సరం నియోజకవర్గ ప్రజలం దరికీ సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందుండాలని,మనసారా కోరినారు. మీడియా మిత్రులకు గతంలో మాట ఇచ్చిన ప్రకారం పోయిన సంవత్సరం జర్నలిస్టుల సంక్షేమ నిధికి 5 లక్షల రూపాయలు ఇచ్చామనీ, ఈ సంవత్సరం కూడా ఇంకో 5లక్షల ఇస్తామని, ప్రతి సంవత్సరానికి 5 లక్షలు చొప్పున వారి సంక్షేమ నిధికి 25 లక్షల రూపాయలు అందిస్తామన్నారు. నియోజకవర్గంలోని అందరి సహాయ సహకారాలతో కోట్లలో అభివృద్ధి పనులు చేశామని, ఈ సంవత్సరం 100పడకల ఆసుపత్రి ప్రారంభం, ఇండోర్,అవుట్ డోర్, నర్సింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల శంకుస్థాపన జరుగుతాయి అన్నారు. ఈ నూతన సంవత్సర వేళ అందరు సంతోషంగా ఉండాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు దోమా ఆనందబాబు,నీరజాచౌదరి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు, కమల్ పాషా,మట్టా చెన్నారావు, మానుకోట ప్రసాద్,రఫీ, గంద్ర విజయసారధి రెడ్డి, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, తోట సుజలారాణి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి కి శుభాకాంక్షలు తెలిపిన మువ్వా.

**సత్తుపల్లి జనవరి1 ప్రజా జ్యోతి.**
తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయబాబు హైదరాబాద్ తన కార్యాలయంలో కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉద్యోగులకు పదోన్నతుల ఉత్తర్వుల అందజేత

**ఇల్లందు/ జనవరి 1,( ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఎన్సిడబ్ల్యూఏ ఉద్యోగులకు బుధవారం ఏరియా జియం వీసం కృష్ణయ్య పదోన్నతుల ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ 2025 జనవరి 1 వరకు అర్హత కలిగిన వారికి




యస్ఎల్పి, టైం బౌండ్ ప్రమోషన్స్ చైన్మెన్, అసిస్టెంట్ చైన్ మెన్ ఇవ్వడం జరిగిందన్నారు. 41 మంది ఉద్యోగులకు ఉత్తర్వులను అందజేసినట్టు తెలిపారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో యస్ఎల్పి, టైం బౌండ్ ప్రమోషన్స్ అందజేస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా వీరికి రావాల్సిన ప్రయోజనాలను జనవరి నెల జీతం నుండి అందుతాయని, ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలని, తమ విధులలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని, అలాగే రక్షణను దృష్టిలో ఉంచుకొని పని చేసి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఏజియం (ఐఇడి) యం. గిరిధరరావు, ఏరియా రక్షణ అధికారి రామస్వామి, ఏరియా ఇంజనీర్ నరసింహరాజు, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, విభాగాల అధిపతులు, అధికారులు, జూనియర్ అసిస్టెంట్ సుమలత, గుర్తింపు సంఘ పిట్ కార్యదర్శి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘ పిట్ కార్యదర్శి జి.యాదగిరి, జియం కార్యాలయ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆర్సీఎం చర్చి లో నూతన సంవత్సర వేడుకలు

**టేకులపల్లి/ జనవరి 01, (ప్రజాజ్యోతి) :**
మండలంలోని సులానగర్ ఆర్సిఎం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెవరెండ్ ఫాదర్ తాళ్ళ సుధాకర్, ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేసి



క్రిస్టియన్ భక్తులకు పంచుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.సి.యం చర్చ్ సభ్యులు ఉండేటి ప్రసాద్, అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి బసవయ్య, కొప్పుల ఫ్రాన్సిస్, కర్లపూడి సామ్యేల్, చింతమల్ల రాములు, కర్లపూడి బాబురావు, చింతమల్ల రాజు, అంతోటి రాకేష్ , వీరస్వామి, దామల్ల శశి, మెట్టు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముడిని దర్శించున్న భక్తుల సంఖ్య 23, 74 లక్షలు

**భద్రాచలం/ జనవరి 1 (ప్రజాజ్యోతి) :**



దక్షిణ భారతదేశంలో భద్రాచలం పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని 2024 సంవత్సరంలో 23,74,216 మంది దర్శించుకున్నారని ఆలయ ఈవో రమాదేవి బుధవారం తెలిపారు . గత ఏడాది జనవరిలో 2,74,864, ఫిబ్రవరిలో 2,00, 122, మార్చిలో 2,16,450, ఏప్రిల్ 2,27,884, మేలో 2,48,214, జూన్ లో 2,03,210, జూలైలో 1,57,098, ఆగస్టులో 1,90,122, సెప్టెంబరులో 1,03,352, అక్టోబర్లో 1,45,333, నవంబర్ లో 2,22,023, డిసెంబర్ లో 2,49,543 మంది దర్శించుకోగా 2024 ఏడాది మొత్తం 23,74,216 మంది భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని భక్తులు దర్శించుకున్నట్లు ఆలయ ఈవో తెలిపారు.

## 118 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లందు ఏరియా



**ఇల్లందు/ జనవరి 1, (ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాకు డిసెంబర్ నెలకు నిర్దేశించిన 3.32 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను 3.91 లక్షల టన్నులతో 118 శాతం ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. బుధవారం జరిగిన సమావేశంలో జియం మాట్లాడుతూ డిసెంబర్ నెలలో 2.05 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం, 0.41 లక్షల టన్నులు రోడ్డు మార్గం, ఆర్సిహెచ్పి ద్వారా 1.24 లక్షల టన్నులను బట్వాడా చేయడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ నెలలో 54 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామన్నారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు నిర్దేశించిన 26.43 లక్షల టన్నులకు గాను 33.01 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 125 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్లు, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం అభినందించారు. ఈ సమావేశంలో యస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు, ఎజియం (ఐఇ) గిరిధర్ రావు, డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించండి

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**
రాష్ట్రవ్యాప్తంగా ఇంగ్లీష్ మీడియం బోధనతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు ప్రతిష్టాత్మకంగా నిర్వహింపబడుతున్న ఆయా గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాలకు ఉమ్మడి ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ ను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విడుదల చేసింది. దీనిలో భాగంగా ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మీసేవ లేదా ఇంటర్నెట్ కేంద్రాలలో ఆధార్ కార్డు,బోనఫైడ్ సర్టిఫికెట్, పాస్ ఫోటో,ఆదాయ ధ్రువీకరణ పత్రం, మొబైల్ నెంబర్ తో వంద రూపాయలు పరీక్ష ఫీజు రుసుముతో దరఖాస్తు సమర్పించాలని, దానికి తుది గడువు 01.02.2025 వరకు ఉందని అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి ప్రవేశ పరీక్ష 23. 02. 2025 ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యార్థులకు కేటాయించిన కేంద్రాలలో నిర్వహించబడుతుందని స్థానిక గిరిజన ప్రతిభా కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ మల్లెల బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గురుకులాల్లో మిగిలిపోయిన 6,7, 8,9 తరగతులకు బ్యాక్ లాగ్ సీట్లకు విద్యార్థులు ఆన్లైన్లో నమోదు చేసుకోవాల్సిందిగా ఇదే ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు దరఖాస్తు సమర్పణకు http://tgswreis.telangana.gov.in లేదా http://tgcet.cgg.gov.in సైట్ ని సందర్శించాల్సిందిగా కోరారు.



## సీఎంకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**చేవెళ్ల జనవరి 01(ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే




యాదయ్య బుధవారం జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# శౌర్యాన్ని ప్రదర్శించి జాతిని కాపాడారు: బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు అశోక్

వాంకిడి, జనవరి 01( ప్రజా జ్యోతి )
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం లోని 1818 జనవరి 1న భీమా కోరేగావ్ యుద్ధంలో శౌర్యాన్ని ప్రదర్శించిన 500 మంది మహార్లు తమ జాతిని కాపాడి తలెత్తి జీవించేటట్లు చేశారని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహూల్కర్ అన్నారు. బుధవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 207వ శౌర్య దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రసంగించారు. బాబురావు పిశ్వ రాజ్యంలో దుర్భర జీవితాన్ని అనుబావించి,అంటరాని తనంతో ఉ ంటున్న తమని మనుషులుగా చూస్తే మీ సైన్యంతో కలసి పోరాటం చేస్తామని ఇస్ట్ ఇండియా కంపెనీ నుండి మన రాజ్యాన్ని కాపాడి మీ చేతుల్లో పెడతామని చెప్పినా పట్టించు కోకుండా పూణే రాజ్యాన్ని 16 కిలో మీటర్ల దూరంలో ఉన్న భీమ్ నదిలో మహాలపై దౌర్జన్యం చేసిన రక్తం ఏరులుగా పార్చిన బాబురావు పిశ్వ రాజు సైన్యాన్ని ఎదిరించి వీరత్వాన్ని ప్రదర్శించిన కేవలం 500 మంది మహార్ సైన్యం 28000 మంది పిశ్వ సైన్యాన్ని ఓడించి జాతిని కాపాడిన దినంగా జనవరి 01నీ జరుపు కుంటారనీ పెర్గోన్నారు. అనంతరం సమాజ్ క్రాంతి ఆగాడి జిల్లా అధ్యక్షులు దుర్గం తిరుపతి ఫుల్ అంబేద్కర్ బుద్ధ భూమి ట్రస్ట్ అధ్యక్షులు విజయ్ ఉప్రే, భారతీయ బౌద్ధ మహ సభ మండల అధ్యక్షులు జయరాం ఉప్రే, సమత భారత్ ఐక్య వేదిక నాయకులు అన్నారావు జాడే, తదితరులు మాట్లాడారు

**వాంకిడి లో ఘనంగా 206వ భీమా కోరేగావ్ శౌర్య దివస్**

వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో బుధవారం 207వ శౌర్య దివస్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భీమా కోరేగావ్ యుద్ధ భూమిలో అమరులైన వీరులకు స్థూపాన్ని ఏర్పాటు చేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ సమాజ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్, పులే అంబేద్కర్ బుద్ధ భూమి ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు గేదాం హిరిషణ్,అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్, ఉపాధ్యక్షులు దుర్గం హంసరాజ్ , దుర్గం శ్యామ్ రావు, సిద్ధార్థ యువజన సంఘం అధ్యక్షులు మహేష్,సెంటర్ కమిటీ జిల్లా నాయకులు దుర్గం శ్యామ్ రావు, దుర్గం బాబు రావు,కిషన్, తక్ శాండే శంకర్,నాయకులు రోషన్ ఉప్రే, అరుణ్ మహుల్కర్ , డోంగ్రి రమేష్, నాగ సేన్, జైపాల్, దీపక్, శ్రీకాంత్, రమాబాయి మళ్ళా మండలి అధ్యక్షులు గంగుబాయి,చునార్కర్ సరోజ, దుర్గం,పుష్ప,



కిరణ్, రాజ్ కుమార్, దుర్గం ప్రశాంత్, వివేక్, నూతన్, దుర్గం,రుక్మిణి, సవిత్ర బాయి తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ కొరే గామ్ మహర్ వీరుల వారసత్వాన్ని కొనసాగిద్దాం

### బిడిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు

**రాయపోల్ జనవరి 1 ప్రజా జ్యోతి**
అంటరానితనానికి శాశ్వతంగా కొనసాగించి తమ బానిసత్వం కింద మగ్గాలని అణిచివేసిన పిష్వ బ్రాహ్మణుల పై తిరుగుబాటు చేసి ఓడించిన భీమా కోరేగామ్




మహర్ వీరుల వారసత్వాన్ని బహుజనులు కొనసాగించాలని దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పిలుపునిచ్చాడు, భీమా కోరేగామ్ విజయ దివాస్ సందర్భంగా బుధవారం నాడు గజ్వేల్ మండల్ బెజుగమ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా బ్యాగరి వేణు మాట్లాడుతూ 1818 జనవరి 1న 28 వేల పిశ్వల సైన్యాన్ని 500 మంది మహార్ వీరుల ఓడించి చరిత్రమైన విజయం సాధించారని అన్నాడు. ప్రతి జనవరి 1న డాక్టర్ అంబేద్కర్ గారు భీమా కోరేగామ్ వెళ్లి మహర్ వీరుల స్థూపానికి నివాళులు అర్పించే వారని వేణు గుర్తు చేశారు, మహర్ వీరుల విజయాన్ని స్ఫూర్తితో బహుజనులు ఉ ద్యమించాలని కోరారు, అలాగే దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో చేపట్టిన నవంబర్ 26 నుండి జనవరి 26 వరకు భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారోద్యమం మరోసారి చేసామన్నాడు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అండలు/సత్యనారాయణ, గ్రామ నాయకులు కళాధర్, చంద్రం, బాల్ నర్సింలు , బాల్ రాజు,రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రేఖా గౌడ్

**గజ్వేల్ జనవరి 01(ప్రజాజ్యోతి )**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో బుదవారం అయ్యప్ప స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌడ జన హక్కుల పోరాట సమితి



మోకు దెబ్బ రాష్ట్ర మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్ ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని ఈ నూతన సంవత్సరం అందరి జీవితాలలో వెలుగులు నింపాలని అందరూ కోరుకున్నది నెరవేరాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు.

## మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి నీ ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

రాయపోల్ జనవరి 1 ప్రజా జ్యోతి
రాయపోల్ మండల కేంద్రంలోని మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 80వ జయంతి నీ రాయపోల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ మంత్రి ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కేకు కట్ చేసి మాజీమంత్రి ముత్యం రెడ్డి జయంతి



వేడుకలు నిర్వహించి నివాళులు అర్పించిన రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఐలాపురం కనకయ్య మాజీ మంత్రి ముత్యం రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాయపోల్ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్ దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్యమాట్లాడుతూ చెరుకు ముత్యం రెడ్డి రైతు బిడ్డ కాబట్టి రైతులు పడే కష్టాలను చూసి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందించారని తెలిపారు. రైతులకు కరెంటు కష్టాలు తొలగించి, సబ్సిడీలు అందించి, నూతన వ్యవసాయ పద్ధతులను తీసుకువచ్చి రైతులకు అధిక దిగుబడి లాభాలు వచ్చే విధంగా చేశారని అన్నారు దుబ్బాక నియోజకవర్గం ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచారని తెలిపారు. నిరంతరం ప్రజల మధ్య ఉండి వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం సత్తు గారి కిష్టారెడ్డి భూపతిరావు శ్రీనివాస్ గోపాల్ పాల రామా గౌడ్ లక్ష్మారెడ్డి మల్లేశం బాకీ మల్లేశం యువజన నాయకులు దుర్గాప్రసాద్ యాదగిరి జానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుపై మరింత సబ్సిడీ



**మొదటిపేజీ తరువాయి..**

దీంతో రైతుల పంటలకు మరింత రక్షణ లభించడంతో పాటు నష్టాల పట్ల ఆందోళన తగ్గనుంది. అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయాలు తీసుకున్నారు.

2025లో తొలి క్యాబినెట్ భేటీని ప్రధాని నరేంద్ర మోదీ రైతులకు అంకితం చేశారన్న అశ్వినీ వైష్ణవ్.. రైతుల సంక్షేమం గురించి ఈ భేటీలో చర్చ జరిగిందన్నారు. రెండు పంటల బీమా పథకాలను కేంద్రం 2025-26 వరకు పొడిగించినట్లు తెలిపారు. వీటిని 15వ ఆర్థిక సంఘం కాలానికనుగుణంగా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ పథకాలకు 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరం వరకు రూ.66,550 కోట్లు కేటాయించగా.. దాన్ని 2021-22 నుంచి 2025-26 ఆర్థిక సంవత్సరాలకు గాను రూ.69,515.71 కోట్లకు పెంచారు. ఈ పంటల బీమా పథకాల అమలులో సాంకేతికతను వినియోగించేందుకు రూ.824.77 కోట్ల కార్పస్‌తో ప్రత్యేక నిధి ఏర్పాటుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. ఈ టెక్నాలజీ వినియోగంతో పంట నష్టం అంచనాలను త్వరగా తెలుసుకోవడంతో పాటు క్లెయిమ్ సెటిల్‌మెంట్, వివాదాలను తగ్గించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. క్యాబినెట్ నిర్ణయాలపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. 'రైతుల సంక్షేమానికి పూర్తిగా కట్టుబడి ఉన్న ప్రభుత్వం మాది. దేశానికి అన్నం పెట్టేందుకు శ్రమించే మన రైతులు గర్వకారణం. 2025 మొదటి క్యాబినెట్ భేటీని రైతుల శ్రేయస్సు కోసం అంకితం చేశాం. వారి విషయంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ఆనందంగా ఉంది' అని పేర్కొన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తొలి రోజు భేటీ అయిన.. ఈ తొలి కేబినెట్‌ను రైతులకు అంకితం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన కింద దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల మంది రైతులు లబ్ది పొందుతున్నారని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. డీఏపీ ఎరువులపై అదనపు భారాన్ని భరించాలని కేంద్రం నిర్ణయించిందని సోదాహరణగా ఆయన వివరించారు. 2014లో ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి గతేడాది వరకు.. అంటే 2024 చివరి వరకు.. ఎరువుల సబ్సీడీ కింద రూ. 11.9 లక్షల కోట్లను కేంద్రం ఖర్చు చేసింది. అదే విధంగా 2024లో ముచ్చటగా మూడోసారి కేంద్రంలో మోదీ ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో రైతుల కోసం రూ. 6 లక్షల కోట్ల విలువైన 23 కీలక నిర్ణయాలను కేంద్రం తీసుకుంది.

# కూల్చివేతలు సక్రమమే..

### హైడ్రా కమిషనర్ రంగనాథ్
### భగీరథమ్మ చెరువులో కూల్చివేతలపై వివరణ

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి): ఖాజాగూడ భగీరథమ్మ చెరువు ఎఫ్‌టీఎల్‌లో కూల్చివేతలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ సమర్థించారు. నిబంధనలు పాటిస్తూనే ఆక్రమణలు కూల్చివేశామని ప్రకటించారు. 'నీటి వనరుల్లోని నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేయవచ్చు. ఇటీవల జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు డివిజన్ బెంచ్ ఇదే అంశంపై తీర్పు ఇచ్చింది. చట్టాలను పాటిస్తూ, కోర్టులను గౌరవిస్తూనే ఆక్రమణలు తొలగిస్తున్నాం. మానవతా దృక్పథంతో 24 గంటల్లో ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చాం' అని రంగనాథ్ వివరించారు.



హైదరాబాద్ ఖాజాగూడలోని బ్రహ్మనికుంట ప్రాంతంలో ఆక్రమణల తొలగింపులో హైడ్రా వ్యవహరించిన తీరుపై హైకోర్టు మంగళవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నోటీసులు జారీ చేసి 24 గంటలు గడవకముందే కూల్చివేతలు చేపట్టడమేమిటని నిలదీసింది. దీనిపై గతంలో హైడ్రా కమిషనర్‌కు స్పష్టంగా చెప్పినా మళ్లీ అదే కొనసాగిస్తున్నారని, ఇలాగైతే మరోసారి కోర్టుకు పిలిపించాల్సి ఉ ంటుందని హెచ్చరించింది. ఖాజాగూడలో చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతమంటూ నిర్మాణాలను కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ మేకల అంజయ్య తదితరులు మంగళవారం అత్యవసరంగా భోజన విరామ సమయంలో విచారించాలంటూ (లంచ్ మోషన్) పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడ గ్రామంలోని సర్వే నం.18/ఇలో 12640 చదరపు గజాల స్థలంలో నిర్మాణాలు ఎఫ్‌టీఎల్‌లో ఉన్నాయంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారన్నారు. హైడ్రా తరఫు న్యాయవాది కటిక రవీందర్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. హైడ్రా అధికారులు అక్కడ విచారించిన తరువాతే చర్యలు చేపట్టారన్నారు. జీహెచ్‌ఎంసీ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. అనుమతుల్లేకుండా పిటిషనర్లు నిర్మాణాలు చేపట్టారన్నారు. వాదనలను విన్న న్యాయమూర్తి.. నోటీసులు ఇవ్వకుండా ఎలా కూల్చివేస్తారని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని న్యాయవాది చెప్పగా.. 24 గంటలే సమయం ఇస్తారా అంటూ న్యాయమూర్తి నిలదీశారు. కనీసం బాధితుల వివరణ తీసుకోకుండా కూల్చివేతలు ఎలా చేపడతారని అన్నారు. ఎఫ్‌టీఎల్‌ను నిర్ధారిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారా అని ప్రశ్నించారు. తాజాగా నోటీసులు జారీ చేసి పిటిషనర్ల వివరణ తీసుకున్నాక.. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల్లేకుండా పిటిషనర్లు ప్రహరీ సహా ఏవైనా నిర్మాణాలు చేపట్టినట్లయితే వాటిని జీహెచ్‌ఎంసీ కూల్చివేయవచ్చని పేర్కొంటూ పిటిషన్‌పై విచారణను మూసివేశారు. హైకోర్టు వ్యాఖ్యల నేపథ్యంలో హైడ్రా కమిషనర్ వివరణ ఇచ్చారు.

## జూబ్లీ బస్‌స్టేషన్ ఆకస్మిక తనిఖీ

### సౌకర్యాలపై ప్రయాణికులతో మంత్రి పొన్నం ఆరా

హైదరాబాద్,జనవరి1(ప్రజాజ్యోతి):
సికింద్రాబాద్ జూబ్లీ బస్ స్టేషన్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జేబీఎస్‌లో ప్రయాణికులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. బస్ స్టేషన్‌లో టాయిలెట్స్ పరిశీలించారు.. రోడ్డు భద్రతా మాసంలో భాగంగా డ్రైవర్ లతో మాట్లాడి రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాలని సూచించారు.. క్యాంటీన్ లో ఆర్టీసీ ఉ ద్యోగులతో మాట్లాడారు.. క్యాంటీన్ లో నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. ఏశిబ లో ఉన్న కార్గో సెంటర్ ను పరిశీలించారు.. రోజూ ఇక్కడి నుండి వెళ్ళే ప్రయాణికులు సంఖ్య కార్గో ,పార్శిల్ లు ఎన్ని తదితర వాటి గురించి అడిగి తెలుసుకున్నారు..శానిటేషన్ సిబ్బంది తో మాట్లాడారు. బస్ స్టేషన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండలని సూచించారు. బస్ స్టేషన్ లో ఉన్న షాపులను పరిశీలించారు . షాపులలో నాణ్యమైన ఆహార వస్తువులు ఉ ండాలని,కాలం చెల్లిన ఆహార వస్తువులు ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.. స్టాల్స్ లో అదనపు రేట్లకు వస్తువులు అమ్మరాదని ఒకవేళ అలాంటి పిర్యాదులు వస్తె చర్యలు తప్పవని హెచ్చరించారు.. డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించారు.. ఎ÷-లాట్ ఫాం లను పరిశీలించారు. ఎ÷-లాట్ ఫాం లపై డిస్ ప్లే బోర్డులు కనిపించే విధంగా ఉండాలని సూచించారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురషెట్టి ఇతర అధికారులు ఉన్నారు..

## మద్యం మత్తులో చెరువులో దూకి యువకుడు మృతి

**రామారెడ్డి జనవరి 01 (ప్రజా జ్యోతి)**
మద్యం మత్తులో చెరువులో దూకి యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం,మండల కేంద్రానికి చెందిన పొట్టి



గారి శివప్రసాద్(28) 31 డిసెంబర్ ను స్నేహితులతో కలిసి దావత్ నిర్వహించుకుని, అధికంగా మద్యం సేవించి, మద్యం మత్తులో ఒంటి పై మంచి నూనె పోసుకొని, స్నానం చేయడానికి గ్రామ పరిధిలోని పటేల్ చెరువులో వెళ్లి , చెరువు మధ్యలోకి వెళ్లి రాకపోవడంతో, తమ్ముడు జగదీశ్వర్ చెరువులోకి వెళ్లి అన్నను తీసుకువచ్చి, అపస్మారక స్థితిలో ఉన్న శివప్రసాద్ ను చికిత్స నిమిత్తం కామారెడ్డి ఆసుపత్రికి తరలించగా, అప్పటికే శివప్రసాద్ మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారని తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## అమెరికాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో విషాదం

**మొదటిపేజీ తరువాయి..**

10 మంది ప్రాణాలు కోల్పోయారు. 30 మంది గాయపడ్డారు. వేకువజామున 3.15 సమయంలో ఈ ప్రమాదం జరిగింది. న్యూ ఓర్లియన్స్?లోని బోర్బన్ స్ట్రీట్, ఇబర్ విల్లీ నైట్ లైఫ్ కల్చర్?కు ఫేమస్. న్యూ ఇయర్ కావడంతో ఈ



ఏరియాలో క్రౌడ్ మరింత పెరిగింది. హై స్పీడ్?తో దూసుకొచ్చిన మినీ ట్రక్ ఆ జనంపైకి దూసుకెళ్లడంతో ఆ ప్రాంతమంతా ఆర్తనాదాలతో శోకసంద్రంలో మునిగిపోయింది.అంతేకాదు.. ఈ ప్రమాదానికి కారణమైన ఆ ట్రక్ డ్రైవర్ కాల్పులు జరిపినట్టు కూడా తెలిసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఆ వాహనం కారు కాదని ట్రక్ అని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. పోలీసు కార్లు, అంబులెన్స్?లతో ఆ ప్రాంతం కనిపించింది. ఈ ఘటన జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో వందలాది మంది న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు అక్కడున్న వారు తెలిపారు. ఎమ్జ్గం÷న్సీ టీమ్స్ తక్షణమే స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేశాయి.

## మన్మోహన్ స్మారక స్థలం ఎంపికపై కసరత్తు

**మొదటిపేజీ తరువాయి..**



ఇప్పటికే పరిశీలించారు. ఈ రెండు స్థలాల్లో ఒక స్థలాన్ని ఎంచుకోవాలని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు అధికారులు సూచించినట్టు తెలుస్తోంది. కొత్త విధానం ప్రకారం, మెమోరియల్ కోసం స్థలాన్ని ట్రస్టుకు మాత్రమే కేటాయించాల్సి ఉంటుంది. ఆ కారణంగా ప్రాజెక్టు ప్రారంభించడానికి ముందు ట్రస్టు ఏర్పాటు కావాలి. ట్రస్టు ఏర్పాటయిన వెంటనే భూమి కేటాయింపు కోసం దరఖాస్తు చేసుకోవాలి. నిర్మాణం కోసం సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్‌తో ఎంఓయూపై సంతకం చేయాలి. ÷ూగా, మన్మోహన్ సింగ్ స్మారక చిహ్నం జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, సంజయ్ గాంధీ స్మారకాలు ఉన్న రాజ్‌ఘాట్‌కి సమీపంలో ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. మన్మోహన్ సింగ్ మరణానంతరం స్మారక చిహ్నం నిర్మాణంపై కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం కూడా నడిచింది. స్మారక చిహ్నం కేటాయించే చోటులోనే అంత్యక్రియలు జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేయగా, ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తోందని బీజేపీ తిప్పికొట్టింది.

## అణుస్థావరాల జాబితా పరస్పర మార్పు

**మొదటిపేజీ తరువాయి..**

భాగంగా ఈ జాబితాను అందజేసుకున్నాయి. ఇరుదేశాలు ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. 'దౌత్యమార్గాల ద్వారా భారత్, పాకిస్థాన్ తమ అణు స్థావరాల జాబితాను పంచుకున్నాయి. ఏకకాలంలో ఈ ప్రక్రియ పూర్తయ్యింది. కశ్మీర్ సమస్యతో పాటు సీమాంతర ఉగ్రవాదంపై కూడా రెండు దేశాల మధ్య జాబితా మార్పిడి జరిగింది. ఈ జాబితాను ఇలా ఇచ్చిపుచ్చుకోవడం ఇది వరుసగా 34వ సారి' ఓ ప్రకటనలో పేర్కొంది. కాగా.. అణు స్థావరాలపై దాడులకు వ్యతిరేకంగా కుదిరిన ఒప్పందం ప్రకారం ఇరు దేశాలు ఈ వివరాలను పరస్పరం అందజేసుకుంటున్నాయి. 1988 డిసెంబర్ 31న ఈ ఒప్పందంపై భారత్, పాక్ సంతకం చేశాయి. ఆర్టికల్-2 నిబంధన ప్రకారం ప్రతి సంవత్సరం అణు స్థావరాల సమాచారం అందజేసుకోవాలి. దీని ప్రకారం 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అదే రోజు అణు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయి.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967